అక్షర విజేత
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :48 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ శుక్రవారం- 10 -అక్టోంబర్- 2025

## భారత్‌కు వచ్చిన తాలిబన్ మంత్రి... అధికారులకు విచిత్రమైన తలనొప్పి!

వారం రోజుల పాటు భారత్ లో పర్యటించనున్న అమీర్ ఖాన్ ముత్తఖీ

అధికారులకు ఎదురైన జెండా సమస్య

తాలిబన్ల జెండాకు గుర్తింపు లేకపోవడమే అసలు సమస్య




ఢిల్లీ :ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్ల ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా ఆ దేశ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ భారత్‌లో పర్యటిస్తున్నారు. వారం రోజుల పాటు సాగనున్న ఈ పర్యటన, ఇరు దేశాల మధ్య సంబంధాల బలోపేతానికి కీలకమైనప్పటికీ, భారత అధికారులకు ఇది ఒక కొత్త రకమైన దౌత్యపరమైన సవాలును విసిరింది. సమావేశాల సందర్భంగా ఏ దేశపు జెండాను ప్రదర్శించాలనే అంశం ఇప్పుడు పెద్ద చిక్కుముడిగా మారింది. ఈ పర్యటనలో ఆయన భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో సమావేశమయ్యే అవకాశాలు ఉన్నాయి. మిగతా..2లో

## ఏపీలో 31 మంది అఖిల భారత సర్వీసు అధికారుల బదిలీ...

పలు కీలక శాఖల్లో భారీగా మార్పులు చేస్తూ ఉత్తర్వులు

వ్యవసాయ శాఖ డైరెక్టర్‌గా మనజీర్ జిలానీ నియామకం

కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా చక్రధర్ బాబుకు బాధ్యతలు

ఏపీపీఎస్సీ కార్యదర్శిగా రవి సుభాష్‌కు కొత్త పోస్టింగ్

పౌరసరఫరాల సంస్థ సీఎండీగా శివశంకర్ లోతేటి




అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాలనలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో పనిచేస్తున్న 31 మంది అఖిల భారత సర్వీసు (ఏఐఎస్) అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీలతో పలు కీలక శాఖలకు కొత్త అధిపతులు రానున్నారు. ఈ బదిలీల్లో భాగంగా పలువురు సీనియర్ అధికారులకు ముఖ్యమైన

## ఐరాస భద్రతామండలిలో భారత్ స్థానం పొందాలి: బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్

- ఐరాస భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వంపై యూకే మద్దతు
- భారత్‌కు దాని సరైన స్థానం దక్కాలని వ్యాఖ్యానించిన ప్రధాని కీర్ స్టార్మర్
- ప్రధాని మోదీతో భేటీ అనంతరం కీలక ప్రకటన చేసిన బ్రిటన్ ప్రధాని
- గత పదేళ్లలో అతిపెద్ద వాణిజ్య బృందంతో భారత్‌కు వచ్చినట్లు వెల్లడి
- యూకేలో బాలీవుడ్ చిత్రాల నిర్మాణానికి ఒప్పందం కుదిరినట్లు ప్రకటన
- గాజా శాంతి ఒప్పందంపై హర్షం వ్యక్తం చేసిన స్టార్మర్




ఢిల్లీ : ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి లో భారత్‌కు శాశ్వత సభ్యత్వం దక్కాలన్న వాదనకు బ్రిటన్ నుంచి బలమైన మద్దతు లభించింది. ప్రపంచ వేదికపై భారత్ తన 'సరైన స్థానాన్ని' పొందాలని యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ గురువారం స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఢిల్లీలోని రాజ్‌భవన్‌లో సమావేశమైన అనంతరం ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ సాధిస్తున్న అద్భుతమైన అభివృద్ధిని, అంతర్జాతీయ వ్యవహారాల్లో కీలక పాత్ర పోషించగల సామర్థ్యాన్ని స్టార్మర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "భద్రతా మండలిలో భారత్ తన హక్కుగా పొందాల్సిన స్థానాన్ని దక్కించుకోవడాన్ని మేము చూడాలనుకుంటున్నాం" అని ఆయన అన్నారు.

## స్థానిక ఎన్నికలు ఇజ్జత్ కా సవాల్.. గెలిస్తేనే పలుకుబడి




- స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలన్న బండి సంజయ్
- తనకు గ్రూపులు లేవని వెల్లడి
- రాష్ట్ర నాయకత్వమే అభ్యర్థులను వెల్లడిస్తుందన్న సంజయ్

హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సొంత పార్టీ నేతలకు

## ఆరు గ్యారెంటీల లాగే, కాంగ్రెస్ 42 శాతం బీసీ రిజర్వేషన్లు కూడా ఓ డ్రామా

- స్థానిక సంస్థల్లో 42% బీసీ రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే
- కాంగ్రెస్ పార్టీ నాటకాలు ఆడుతోందన్న హరీశ్ రావు
- ఆరు గ్యారెంటీల లాగే బీసీలను మోసం చేసే ప్రయత్నమని విమర్శ
- చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీ వేదికగా పోరాడాలని రేవంత్ కు సవాల్
- కేంద్రంపై ఒత్తిడి తెచ్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్
- ఢిల్లీ పోరాటంలో కలిసి వచ్చేందుకు బీఆర్ఎస్ సిద్ధమని ప్రకటన



హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవోపై హైకోర్టు స్టే విధించడం తెలిసిందే. ఈ పరిణామంపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. బీసీలకు రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ డ్రామా ఆడుతోందని, బీసీలను మరోసారి మోసం చేసేందుకు కుట్ర పన్నిందని ధ్వజమెత్తారు. కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కాంగ్రెస్ పార్టీ ఇలాంటి ఎత్తుగడలు వేస్తోందని, వారి కుట్రలు ఇప్పుడు పటాపంచలయ్యాయని అన్నారు. మిగతా..2లో

## వైద్య రంగంలో భారత్ విశ్వగురు కావాలి..




- దేశంలో మెడికల్ టూరిజం పెరిగిందని కిషన్ రెడ్డి అన్నారు.
- వ్యాక్సిన్లు, మందులు తయారీలో భారత్ టాప్‌లో ఉందని ధీమా వ్యక్తం చేశారు.
- వాటితో పాటు డయాబెటిస్ సమస్య కూడా దేశంలో పెరిగిందని చెప్పుకొచ్చారు.

ఢిల్లీ: భారత్ వైద్యరంగంలో వసతులు మరింత పెంచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

## బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే.. స్పందించిన కాంగ్రెస్ నేతలు

స్థానిక ఎన్నికలకు హైకోర్టు స్టే విధించడంపై మంత్రి వాకిటి శ్రీహరి స్పందించారు.

బీసీలకు 42 శాతంపై అన్ని పార్టీలు మద్దతు ఇచ్చిన కూడా స్టే విధించడం విచారకరమని పేర్కొన్నారు.

బీసీ రిజర్వేషన్ కొలిక్కి వచ్చిందనుకున్నాం.. కానీ కోర్టు తీర్పు ఊహించలేదని చెప్పారు.




హైదరాబాద్, అక్టోబర్ 09: రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9తో పాటు స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌పై హైకోర్టు స్టే విధించడంపై మిగతా..2లో

## ఒక అమ్మలా ఆలోచిస్తున్నా.. గ్రూప్-1పై వారం రోజుల పోరాటాలు



గ్రూప్-1 అవకతవకల విషయంలో వారం రోజుల పాటు పోరాటాలు చేస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. రేపు అశోక్‌నగర్‌లో వంటవార్పు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గురువారం జాగృతి ఆధ్వర్యంలో గ్రూప్ - 1 నియామకాలపై సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. మిగతా..2లో

## హైకోర్టు స్టే విధిస్తుందని అనుకోలేదు.. కాపీ అందిన తర్వాత భవిష్యత్ కార్యాచరణ

- లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం ప్రభుత్వం జారీ
- తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు కాపీ అందిన తర్వాత చట్టపరంగా, న్యాయపరంగా భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని స్పష్టం చేశారు.



హైదరాబాద్ : లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9 పై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. ఈ నేపథ్యంలోనే మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు కాపీ అందిన తర్వాత చట్టపరంగా, న్యాయపరంగా భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించడం జరిగిందన్నారు. ప్రభుత్వం కుల సర్వే నిర్వహించి, డెడికేటెడ్ కమిషన్ వేసి, సబ్ కమిటీ వేసి కేబినెట్ ఆమోదించి, శాసనసభలో చట్టం చేసి గవర్నర్‌కి పంపడం జరిగింది.. 2018 పంచాయతీ రాజ్ చట్ట సవరణ చేశామన్నారు.

### ఉదయం నోటిఫికేషన్.. సాయంత్రానికి స్టే.. ఆశావహులకు కొత్త టెన్షన్

స్థానిక సంస్థల ఎన్నికలు జరపకపోవడం వల్ల కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రావడం లేదన ఆరోపించారు. హైకోర్టు స్టే విధిస్తుందని అనుకోలేదన్నారు. మిగతా..2లో

## అభివృద్ధిని అడ్డుకునేందుకు కుట్ర ప్రజలను రెచ్చగొట్టేందుకే జగన్ పర్యటన




- జగన్ నర్సీపట్నం పర్యటనపై ఘాటు వ్యాఖ్యలు చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్
- మెడికల్ కాలేజీలపై జగన్‌కు ఎలాంటి చిత్తశుద్ధి లేదంటూ ఆగ్రహం

అమరావతి : అభివృద్ధిని అడ్డుకునేందుకు జగన్ అనేక కుట్రలు చేస్తున్నారని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలానే దీనిని ఆపేందుకు కోర్టులో పిటిషన్లు కూడా వేసిన సందర్భాలు చాలా ఉన్నాయని అన్నారు. మిగతా..2లో

## రైతుకు లాభం, వినియోగదారుడికి మేలు లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సీఎం ఆదేశం

- రాష్ట్రంలోని 218 మార్కెట్ యార్డుల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సూచన
- రసాయన ఎరువుల వాడకం తగ్గించి, సేంద్రీయ సాగును ప్రోత్సహించడంపై ప్రత్యేక దృష్టి
- రైతు బజార్ల ఆధునికీకరణ, మొబైల్ బజార్ల ఏర్పాటు అంశం పరిశీలించాలని ఆదేశం
- రబీ సీజన్‌కు ఎరువుల పంపిణీలో పక్కా ప్రణాళిక, అక్రమాలకు తావివ్వొద్దని హెచ్చరిక




అమరావతి : "రైతు పండించిన పంటకు సరైన ధర దక్కాలి, అదే సమయంలో ఆ పంటను కొనుగోలు చేసే వినియోగదారుడిపై అధిక భారం పడకూడదు. ఈ రెండింటినీ సమన్వయం చేయడమే మన ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు ఈ దిశగా కలిసి పనిచేసి, రైతులు, ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. నేడు సచివాలయంలో వ్యవసాయ, అనుబంధ రంగాలపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి అచ్చెన్నాయుడు, పలు కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు.

## అధికారంలో ఉన్నా, లేకున్నా స్టీల్ ప్లాంట్ కోసం పోరాడతాం: జగన్




- విశాఖ ఉక్కు కార్మికులతో మాజీ సీఎం జగన్ భేటీ
- ప్రైవేటీకరణను అడ్డుకుంటామని స్పష్టమైన హామీ
- తమ పోరాటానికి మద్దతివ్వాలని జగన్‌ను కోరిన కార్మిక సంఘాలు

మొదటి పేజీ తరువాయి

## ఐరాస భద్రతామండలిలో భారత్ స్థానం పొందాలి: బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్

భారత్ శాశ్వత సభ్యత్వానికి ఇప్పటికే అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, రష్యా వంటి దేశాలు మద్దతు తెలుపగా, ఇప్పుడు యూకే కూడా అదే బాటలో నిలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. తన భారత పర్యటన ఉద్దేశాన్ని వివరిస్తూ, గత దశాబ్ద కాలంలోనే అతిపెద్ద వాణిజ్య ప్రతినిధి బృందంతో తాను ఇక్కడికి వచ్చినట్లు స్టార్మర్ తెలిపారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య భాగస్వామ్యాన్ని రెట్టింపు చేయడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. సాంకేతికత, ఆవిష్కరణల రంగాల్లో భారత్, యూకేలు ప్రపంచ నాయకులుగా కలిసి నిలుస్తున్నాయని చెప్పారు. ఈ పర్యటనలో భాగంగా యూకేలో బాలీవుడ్ చిత్రాల నిర్మాణానికి సంబంధించి ఒక ఒప్పందం కుదిరిందని కూడా ఆయన ప్రకటించారు. ఇదే సమయంలో, గాజాలో శాంతి ఒప్పందం మొదటి దశకు చేరుకోవడం పట్ల స్టార్మర్ హర్షం వ్యక్తం చేశారు. ఇది ఎంతో ఉపశమనం కలిగించే క్షణమని, ఈ శాంతి ప్రణాళిక పూర్తిస్థాయిలో అమలు కావడానికి యూకే మద్దతుగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

## వైద్య రంగంలో భారత్ విశ్వగురు కావాలి..

డాక్టర్ విజయనంద్ రచించిన 'నేను క్యాన్సర్‌ను జయించాను' అనే పుస్తకాన్ని కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎంబీబీఎస్ పీజీ సీట్లు కేంద్ర ప్రభుత్వం పెంచిందని పేర్కొన్నారు. గతంలో 387 మెడికల్ కాలేజీలు ఉంటే, ఇప్పుడు 808 మెడికల్ కాలేజీలు ఉన్నాయని చెప్పారు. విదేశాలతో పోలిస్తే భారత్‌లో మెరుగైన వైద్యం అందుతుందని స్పష్టం చేశారు. అలాగే దేశంలో మెడికల్ టూరిజం పెరిగిందని కిషన్ రెడ్డి అన్నారు. వ్యాక్సిన్లు, మందులు తయారీలో భారత్ టాప్‌లో ఉందని ధీమా వ్యక్తం చేశారు. వాటితో పాటు డయాబెటిస్ సమస్య కూడా దేశంలో పెరిగిందని చెప్పుకొచ్చారు. దేశంలో అత్యధిక డయాబెటిస్ బాధితులు హైదరాబాద్‌లోనే ఉన్నారని పేర్కొన్నారు. వైద్య రంగంలో భారత్ విశ్వ గురువు కావాలని ఆయన సూచించారు. రోగులపట్ల నిజమైన దేవుళ్ళు డాక్టర్లే అని స్పష్టం చేశారు. క్యాన్సర్ వస్తే ప్రాణంపై ఆశలు ఉండవు అని వివరించారు. కానీ ఇప్పుడు క్యాన్సర్‌ను ఎంతోమంది జయిస్తున్నారని అన్నారు. దీంతో బాధితుల్లో క్యాన్సర్‌పై గెలుస్తామనే విశ్వాసం పెరిగిందని కిషన్ రెడ్డి తెలిపారు. మెడిసిన్ మాత్రమే కాదు, డాక్టర్లు ఇచ్చే విశ్వాసం కూడా రోగులను బ్రతికిస్తోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. భారతదేశంలో రోజురోజుకు క్యాన్సర్ పేషెంట్లు పెరుగుతున్నారని గుర్తు చేశారు. క్యాన్సర్ వచ్చాక దాన్ని జయించిన సక్సెస్ స్టోరీస్ చాలా ఉన్నాయని చెప్పారు. కిడ్నీ ఫెయిల్యూర్ అయ్యాక కోలుకున్న వాళ్ళు మాత్రం తక్కువగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుష్మా స్వరాజ్, అరుణ్ అరుణ్ జెట్లీలతో పాటు ఎంతోమంది కిడ్నీ ఫెయిల్యూర్‌తో చనిపోయారని గుర్తు చేశారు. కిడ్నీల విషయంలో మరింత పరిశోధనలు జరగాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచించారు.

## భారత్‌కు వచ్చిన తాలిబన్ మంత్రి... అధికారులకు విచిత్రమైన తలనొప్పి!

అయితే, దౌత్య సంప్రదాయం ప్రకారం, అధికారిక సమావేశాల సమయంలో ఇరు దేశాల జాతీయ పతాకాలను ప్రదర్శించాలి. ఇక్కడే అసలు సమస్య మొదలైంది. భారత్ ఇప్పటివరకూ తాలిబన్ ప్రభుత్వాన్ని అధికారికంగా గుర్తించలేదు. దీంతో వారి జెండాకు కూడా ఎలాంటి అధికారిక హోదా లేదు. ప్రస్తుతం ఢిల్లీలోని ఆఫ్ఘన్ రాయబార కార్యాలయంపై కూడా గత అష్రఫ్ ఘనీ ప్రభుత్వ హయాంలోని జెండానే కొనసాగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో, ముత్తాఖీతో జరిగే సమావేశంలో తాలిబన్ల జెండాను ప్రదర్శించడం సాధ్యం కాదు. అదే సమయంలో, భారత జాతీయ పతాకాన్ని మాత్రమే ఉంచితే అది దౌత్య నియమాలకు విరుద్ధం అవుతుంది. ఈ ఏడాది ఆరంభంలో దుబాయ్‌లో భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, ముత్తాఖీతో సమావేశమైనప్పుడు, అధికారులు తెలివిగా వ్యవహరించారు. ఆ సమావేశంలో ఇరు దేశాలకు చెందిన ఏ జెండాను ప్రదర్శించకుండా జాగ్రత్తపడ్డారు. కానీ ఇప్పుడు సమావేశాలు జరుగుతున్నది ఢిల్లీలో కావడంతో, ఈ 'జెండా చిక్కు' అధికారులకు తలనొప్పిగా మారింది. తాలిబన్ల పాలనను గుర్తించనప్పటికీ, ఆఫ్ఘనిస్థాన్‌తో వాణిజ్యం, మానవతా సహాయం వంటి అంశాలపై భారత్ నెమ్మదిగా సంబంధాలను మెరుగుపరుచుకుంటోంది. ఆఫ్ఘన్ గడ్డను ఉగ్రవాద కార్యకలాపాలకు కేంద్రంగా మార్చకూడదని భారత్ గట్టిగా చెబుతోంది. ఈ నేపథ్యంలో ముత్తాఖీ పర్యటన ఇరుపక్షాల మధ్య సంబంధాలలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## హైకోర్టు స్టే విధిస్తుందని అనుకోలేదు.. కాపీ అందిన తర్వాత భవిష్యత్ కార్యాచరణ

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నామని వెల్లడించారు. సామాజిక న్యాయానికి ఛాంపియన్ కాంగ్రెస్ అని, బీఆర్ఎస్, బీజేపీలు హైకోర్టులో ఎందుకు ఇంప్లీడ్ కాలేదో జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. మా నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయంతో ఎన్నికలకు వెళ్తామన్నారు.

## ఆరు గ్యారెంటీల లాగే, కాంగ్రెస్ 42 శాతం బీసీ రిజర్వేషన్లు కూడా ఓ డ్రామా

గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టినట్లే, ఇప్పుడు 42 శాతం బీసీ రిజర్వేషన్ల పేరుతో మరో డ్రామాకు తెరతీశారని హరీశ్ రావు ఆరోపించారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని, 22 నెలలుగా ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గల్లీలో డ్రామాలు సృష్టిస్తున్నారు తప్ప, అసలు పోరాటం చేయాల్సిన ఢిల్లీలో మౌనంగా ఉన్నారని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలంటే, దానికి చట్టబద్ధత కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, ఆ దిశగా రేవంత్ రెడ్డి ఎందుకు ఒత్తిడి తేవడం లేదని ఆయన ప్రశ్నించారు. కేవలం స్థానిక సంస్థల ఎన్నికలను ఆలస్యం చేసేందుకే ప్రభుత్వం తూతూమంత్రంగా జీవో ఇచ్చి చేతులు దులుపుకుందని హరీశ్ రావు ఆరోపించారు. "55 ఏళ్ల పాటు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, బీసీ రిజర్వేషన్ల కోసం ఏనాడూ చిత్తశుద్ధితో పనిచేయలేదు. ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలోకి రాగానే బీసీలపై కపట ప్రేమ చూపిస్తోంది. మీకు నిజంగానే బీసీలపై ప్రేమ ఉంటే, మీ జాతీయ నాయకులతో కలిసి ఢిల్లీలో పోరాటం చేయండి. పార్లమెంటులో ఈ అంశంపై చట్టం చేయించి, దాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్పించండి. అప్పుడే బీసీలకు నిజమైన న్యాయం జరుగుతుంది" అని ఆయన సవాల్ విసిరారు. బీసీల హక్కుల కోసం ఢిల్లీ వేదికగా చేసే పోరాటంలో అఖిలపక్షాలను భాగస్వామ్యం చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఉద్యమ పార్టీగా బీఆర్ఎస్ ఎల్లప్పుడూ బీసీల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, ఈ పోరాటానికి కాంగ్రెస్ పార్టీ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి డ్రామాలు ఆపి, బీసీల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని హరీశ్ రావు హితవు పలికారు.

## ఒక అమ్మలా ఆలోచిస్తున్నా.. గ్రూప్-1పై వారం రోజుల పోరాటాలు

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చాక కూడా మన యువకులు ఇంత బాధపడాల్సి వస్తుందని అనుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ వచ్చాక మొదటి పదేళ్లలో కేసీఆర్ విద్యార్థుల కోసం చేయాల్సినంత చేశారు. ఐతే దురదృష్టవశాత్తు మనం గ్రూప్-1 పరీక్ష నిర్వహించుకోలేకపోయాం, కానీ గత ప్రభుత్వం ఎప్పుడు విద్యార్థుల మీద కోపం పెట్టుకోలేదన్నారు. గ్రూప్-1 ఇష్యూను నేను ఒక తల్లి కోణంలో చూస్తున్నట్లు తెలిపారు. గత 6 నెలలుగా ఈ ప్రభుత్వ వైఖరిని చూస్తున్నాం.. ఇక లాభం లేదని పోరాటానికి సిద్ధమయ్యామని తెలిపారు. సిటీ లైబ్రరీ, అశోక్ నగర్ లో రాహుల్ గాంధీ అబద్దపు అంశాలను ఎలా ముందుకు తెచ్చారో అదే ప్రాంతానికి వెళ్లి మనం నిరసన తెలుపాలని పిలుపునిచ్చారు.

### స్థానిక సంస్థలపై హైకోర్టు స్టే.. రాష్ట్ర ప్రభుత్వం వద్ద ప్లాన్-బి ఇదేనా?

హైదరాబాద్‌లో మాత్రమే కాదు.. జిల్లాలు, ఊర్లు, గ్రామాలకు వెళ్లి పోరాటం చేస్తామన్నారు. మన వాళ్లకు అన్యాయం జరుగుతుందని అర్థమయ్యిందంటే నేపాల్‌లో జరిగిన ఉద్యమం కూడా పనిచేయదన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను ఇప్పటికీ రష్యా యూనివర్సిటీలో పాఠాలుగా చెప్తున్నారని వెల్లడించారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టండి.. ఉద్యోగాలు సాధించేలా కష్టపడండి.. మీ తరఫున మేము పోరాటం చేస్తామని తెలిపారు. తెలంగాణ విద్యార్థులు నిర్ణయాలు తీసుకునే స్థానాల్లో ఉండాలి.. వారి బాగు కోసం ఒక అమ్మలా ఆలోచిస్తున్నా.. అని పేర్కొన్నారు. మా న్యాయ విభాగం వారియర్స్ మాదిరిగా కొట్లాడేందుకు సిద్ధంగా ఉన్నారు.. ఇప్పటికే 50 లాయర్ల టీమ్ ఉందని స్పష్టం చేశారు.

## ఏపీలో 31 మంది అఖిల భారత సర్వీసు అధికారుల బదిలీ...



బాధ్యతలు అప్పగించారు. వ్యవసాయ శాఖ డైరెక్టర్‌గా మనజీర్ జిలానీ సామున్‌ను నియమించగా, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ బాధ్యతలను చక్రధర్ బాబుకు అప్పగించారు. అదేవిధంగా, ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) కార్యదర్శిగా రవి సుభాష్, పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా శివశంకర్ లోతేటి బాధ్యతలు చేపట్టనున్నారు. పౌరసరఫరాల శాఖ వైస్ ఛైర్మన్‌గా ఎస్. ఢిల్లీరావు, ఇంటర్మీడియట్ విద్యాశాఖ డైరెక్టర్‌గా పి. రంజిత్ బాషా, హౌసింగ్ కార్పొరేషన్ వైస్ ఛైర్మన్‌గా అరుణ్ బాబు నియమితులయ్యారు.

# అధికారంలో ఉన్నా, లేకున్నా స్టీల్ ప్లాంట్ కోసం పోరాడతాం: జగన్

మొదటి పేజీ తరువాయి

అమరావతి : విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ విషయంలో తమ పార్టీ వైఖరిలో ఎలాంటి మార్పు ఉండబోదని, అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా కార్మికుల పక్షానే నిలబడతామని వైసీపీ అధినేత జగన్ స్పష్టం చేశారు. కర్మాగారం ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకోవడమే తమ ఏకైక లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. గురువారం నర్సీపట్నం, విశాఖపట్నం పర్యటనలో భాగంగా తనను కలిసిన ఉక్కు పరిశ్రమ ఉద్యోగులకు జగన్ ఈ మేరకు హామీ ఇచ్చారు. పర్యటన సందర్భంగా స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు జగన్‌ను కలిసి, తమ ఆందోళనలను వివరిస్తూ ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఎన్నికలకు ముందు ఉక్కు కర్మాగారాన్ని కాపాడతామని వాగ్దానం చేసిన తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి, అధికారంలోకి వచ్చిన తర్వాత తమను పూర్తిగా విస్మరించిందని, ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని కార్మికులు ఆయన వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు



వైసీపీ వర్గాలు వెల్లడించాయి. కర్మాగారం మనుగడ కోసం తాము చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని వారు జగన్‌ను అభ్యర్థించారు. కార్మికుల విజ్ఞప్తిపై జగన్ సానుకూలంగా స్పందించారు. "అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా, స్టీల్ ప్లాంట్‌ను కాపాడాలనే మా వైఖరిలో మార్పు లేదు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకోవడమే మనందరి ఉమ్మడి లక్ష్యం. మీ పోరాటంలో వైసీపీ ఎల్లప్పుడూ మీకు అండగా నిలుస్తుంది" అని ఆయన కార్మికులకు భరోసా ఇచ్చారు. ఈ పోరాటంలో తాను వ్యక్తిగతంగా కూడా అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు ప్రభుత్వం ముందు మూడు కీలక డిమాండ్లను ఉంచారు. కేంద్ర ప్రభుత్వంపై రాజకీయంగా ఒత్తిడి తీసుకొచ్చి, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకునేలా చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రత్యేకంగా క్యాప్టివ్ గనులను కేటాయించాలని, తద్వారా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని కోరారు. కర్మాగారాన్ని స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (%ూాూ%)లో విలీనం చేసి ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని వారు విజ్ఞప్తి చేశారు. గతంలో ఉద్యోగాల నుంచి తొలగించిన కార్మికులందరినీ బేషరతుగా తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కూడా వారు తమ డిమాండ్లలో పేర్కొన్నారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు తమ ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని కార్మిక సంఘాల నాయకులు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# అభివృద్ధిని అడ్డుకునేందుకు కుట్ర - ప్రజలను రెచ్చగొట్టేందుకే జగన్ పర్యటన

మొదటి పేజీ తరువాయి

పేదలకు మంచి చేయాలనే పీపీపీ విధానానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. మెడికల్ కళాశాలల నిర్మాణం కూడా పీపీపీ విధానానికి నిర్ణయమని తెలిపారు. పీపీపీ అంటే జగన్‌కు తెలియనిది కాదు కదా అని ప్రశ్నించారు. మెడికల్ కళాశాలలకు ఎన్ని మొండి గోడలు ఉన్నాయో అందరూ చూశారని, అదే విధంగా పీపీపీ విధానంలో ప్రైవేటుకు అమ్మేస్తున్నారంటూ వైఎస్సార్సీపీ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారమని మంత్రి మండిపడ్డారు. వైఎస్సార్సీపీ నేతలని అసెంబ్లీ, మండలిలో చర్చకు రమ్మంటే రాకుండా పారిపోయారని మంత్రి సత్యకుమార్ విమర్శించారు. నర్సీపట్నం పర్యటనకు కారణమేంటో జగన్ స్పష్టంగా చెప్పగలరా అని ప్రశ్నించారు. ప్రజలను రెచ్చగొట్టేలా బలప్రదర్శనకే జగన్ పర్యటన చేస్తున్నారని అలానే గతంలో అనేక ప్రాంతాల్లో ఆయన పర్యటనలు ఎలా సాగాయో చూశామని సత్యకుమార్ అన్నారు. మెడికల్ కాలేజీలపై జగన్‌కు ఎలాంటి చిత్తశుద్ధి లేదని, కేవలం ఆర్భాటం, హడావిడి కోసమే జగన్ పర్యటనలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రం అభివృద్ధి చెందడం వికృత మనస్తత్వం ఉన్న జగన్‌కు ఇష్టం లేదని మంత్రి సత్యకుమార్ మండిపడ్డారు. పీపీపీ విధానంలో వచ్చిన నష్టమేంటి: 5 కిలోమీటర్లకు హెలికాప్టర్‌లో వెళ్లే జగన్ 60 కిలోమీటర్లు రోడ్డుపై వెళ్లేందుకు అనుమతి అడుగుతున్నారని మంత్రి సత్యకుమార్ అన్నారు. వైఎస్సార్సీపీ నేతలు విశాఖలో గతంలో ఎంత దారుణాలు చేశారో ప్రజలు చూశారని వ్యాఖ్యానించారు. యాజమాన్య హక్కులు ప్రభుత్వం వద్దే ఉంటాయి ఇప్పుడు పీపీపీ విధానంలో వచ్చిన నష్టమేంటని, ఇంకా ప్రైవేటుపరం చేస్తున్నారని చెప్పడం తప్ప అది వాస్తవమని నిరూపించారా అని ప్రశ్నించారు. అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్‌కు రూ.500 కోట్లు ఇచ్చి రూ.10.70 కోట్లే జగన్ ఖర్చు పెట్టారని అన్నారు. అలానే కాలేజీలకు రూ.8,500 కోట్లు ఖర్చు పెట్టాల్సి ఉండగా కేవలం రూ.1,550 కోట్లే వెచ్చించారని మంత్రి సత్యకుమార్ విమర్శించారు. ఒక్క పులివెందుల కాలేజీకే నిధులు మొత్తం ఇచ్చారని, జగన్ రాష్ట్రానికి సీఎంగా చేశారా ఒక్క పులివెందులకే ఉన్నారా అని మంత్రి సత్యకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్రలో గిరిజన వర్సిటీ రాకుండా జగన్ అడ్డుకున్నారని, ఇప్పుడు ఆ గిరిజన ప్రాంతాలకు వెళ్లి పరిశీలిస్తే జగన్‌కు వాస్తవం తెలుస్తుందని అన్నారు. పునాదులు నిర్మాణం చేసినచోట మెడికల్ కాలేజీలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. కమీషన్ల కోసం చేసిన పని బయటకొస్తుందనే భయం జగన్‌లో ఉందని కానీ ఇప్పటికైనా జగన్ చేసిన తప్పు ఒప్పుకొని, ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి సత్యకుమార్ అన్నారు. రెచ్చగొట్టేలా మాట్లాడటం, బెంగళూరుకి వెళ్లిపోవటం: ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు, రాష్ట్రంలో అలజడి సృష్టించేందుకే జగన్



పర్యటనలు చేస్తున్నారని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ సమర్థ పాలనలో ప్రజలు సంతోషంగా ఉండటం ఇష్టం లేక జగన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అంతే కాకుండా ప్రజలను రెచ్చగొట్టే విధంగా పర్యటనల్లో వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్యటనలతో ప్రజలను రెచ్చగొట్టడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించటం, తిరిగి బెంగళూరు ప్యాలెస్?కు వెళ్లిపోవటం జగన్?కు పరిపాటిగా మారిందన్నారు. వైద్యకళాశాలల పనులు పరిశీలించాలనుకుంటే రాయలసీమలో తాను నిర్మించిన కళాశాలల భవనాలను పరిశీలించవచ్చు కదా అని ప్రశ్నించారు.

# స్థానిక ఎన్నికలు ఇజ్జత్ కా సవాల్.. గెలిస్తేనే పలుకుబడి

మొదటి పేజీ తరువాయి



తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. పార్టీ అధికారికంగా ప్రకటించిన అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేయడం కన్నతల్లికి ద్రోహం చేయడంతో సమానమని, అంతకంటే నీచమైన పని మరొకటి ఉండదని సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని బూత్ స్థాయి అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులతో ఈరోజు ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, "నాకు ఎలాంటి గ్రూపులూ లేవు, బీజేపీయే నా గ్రూప్. పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసమే ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలి" అని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి నాయకుడి వరకు ప్రతి ఒక్కరూ ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. నాయకులు తమ సొంత గ్రామాల్లో, మండలాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకుంటేనే వారికి గౌరవం, పలుకుబడి ఉంటాయని తేల్చిచెప్పారు. అభ్యర్థుల ఎంపికపై మాట్లాడుతూ, "గెలుపు అవకాశాలే ప్రామాణికంగా సర్వే నివేదికల ఆధారంగా రాష్ట్ర నాయకత్వమే అభ్యర్థులను ప్రకటిస్తుంది. ఈ విషయంలో నా అభిప్రాయం మాత్రమే అంతిమం కాదు" అని స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పు ఎలా ఉన్నప్పటికీ, ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, టిక్కెట్లు ఆశించే వారు నామినేషన్ పత్రాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి గురించి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వమే నిధులు అందిస్తోందని బండి సంజయ్ అన్నారు. "దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామానికి రూ.5 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు నిధులిచ్చిన ఏకైక ఎంపీని నేనే. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలకు నయా పైసా ఇవ్వడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా కేంద్ర నిధులను దారి మళ్లించి పల్లెలను నాశనం చేసింది" అని ఆయన ఆరోపించారు. అటువంటప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలకు ఏం ప్రయోజనం ఉంటుందని ప్రశ్నించారు. స్థానిక ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే కేంద్రం నుంచి మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, ప్రతి ఇంటికి మూడుసార్లు వెళ్లి ఓటు అభ్యర్థించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

# రైతుకు లాభం, వినియోగదారుడికి మేలు లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సీఎం ఆదేశం

మొదటి పేజీ తరువాయి

### మార్కెట్ యార్డుల ఆధునికీకరణకు మాస్టర్ ప్లాన్

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 218 వ్యవసాయ మార్కెట్ కమిటీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సమగ్రమైన మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మార్కెట్ యార్డుల పరిధిలోని ఖాళీ స్థలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. "మార్కెట్ యార్డుల్లో కోల్డ్ చైన్ వ్యవస్థలు, అగ్రి ప్రాసెసింగ్ యూనిట్లు వంటివి ఏర్పాటు చేయాలి. దీనివల్ల పంట నిల్వ సామర్థ్యం పెరిగి, రైతులకు మెరుగైన ధర లభిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. రైతు బజార్లను పూర్తిస్థాయిలో ఆధునికీకరించాలని, పట్టణ ప్రాంతాల్లో అవసరమైన భూమిని అంచనా వేయాలని చెప్పారు. రైతు బజార్లకు అనుసంధానంగా మొబైల్ రైతు బజార్లను ఏర్పాటు చేసే ఆలోచనను పరిశీలించాలని తెలిపారు. నిధుల సమీకరణ కోసం మార్కెట్ కమిటీలు, రైతు బజార్లను కలిపి ఒక కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇటీవల పత్తికొండలో టమాటో ధరలు పడిపోయిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అలాంటి పరిస్థితుల్లో పంటను నేరుగా రైతు బజార్లకు తరలించి ప్రజలకు అందుబాటు ధరలకు అందించే ఏర్పాట్లు చేయాలన్నారు.

### రసాయనాలకు చెక్.. సేంద్రియ సాగుకు జై

రసాయన ఎరువులు, పురుగుమందుల మితిమీరిన వాడకంపై సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. "ఎక్కువ యూరియా వేస్తే ఎక్కువ




దిగుబడి వస్తుందనే అపోహతో రైతులు భూసారాన్ని దెబ్బతీస్తున్నారు. ఈ ఉత్పత్తుల వల్ల ప్రజల ఆరోగ్యం కూడా పాడవుతోంది. ఈ విధానానికి స్వస్తి పలకాలి" అని అన్నారు. 2026 ఖరీఫ్ నాటికి సేంద్రీయ సాగును గణనీయంగా పెంచేలా, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించేలా రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. భూసారాన్ని పెంచే పోషకాలపై దృష్టి సారించి, ప్రకృతి సేద్యం వల్ల కలిగే ఆర్థిక, ఆరోగ్య ప్రయోజనాలను రైతులకు వివరించాలని చెప్పారు. రైతులకు అన్ని రకాల సేవలు అందించేలా రైతు సేవా కేంద్రాలను పునర్వ్యవస్థీకరించాలని తెలిపారు.

### రబీకి పక్కా ప్రణాళిక.. ఎరువుల పంపిణీపై కఠిన వైఖరి


రబీ సీజన్‌కు ఎరువుల కొరత లేకుండా చూడాలని, పంపిణీలో పారదర్శకత పాటించాలని సీఎం స్పష్టం చేశారు. అధికారులు రబీకి 23 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని వివరించారు. దీనిపై సీఎం స్పందిస్తూ, "భూసార పరీక్షల నివేదికల ఆధారంగా రైతులకు ఎంత ఎరువు అవసరమో నిర్దేశించాలి. సాగు విస్తీర్ణాన్ని బట్టి సరఫరా జరగాలి. ఆధార్ ఆధారితంగానే యూరియా పంపిణీ చేసి, అక్రమ రవాణాను అరికట్టాలి. ప్రతి రైతు, కౌలు రైతుకు ఎంత యూరియా ఇచ్చారనే దానిపై పక్కా రికార్డులు నిర్వహించాలి" అని కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఈ ఏడాది ధాన్యం సేకరణ లక్ష్యం గత ఏడాదితో పోలిస్తే 44 శాతం అధికంగా 51 లక్షల మెట్రిక్ టన్నులుగా నిర్దేశించినట్లు అధికారులు తెలపగా, రైతులకు టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సీఎం సూచించారు.

### ప్రత్యామ్నాయ పంటలు.. అనుబంధ రంగాలపై దృష్టి

ఈ సమీక్షలో, ప్రధాని ప్రారంభించనున్న 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన'పై కూడా చర్చించారు. ఈ పథకం ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. సెరీకల్చర్ (పట్టు పరిశ్రమ) రంగంలో కర్ణాటకతో పోలిస్తే ఏపీ వెనుకబడి ఉండటంపై విశ్లేషణ చేయాలన్నారు. పట్టు ఉత్పత్తి యంత్రాలను ఎంఎస్‌ఎంఈల ద్వారా సబ్సిడీపై అందించాలని, ఈ రంగంలో బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారం కూడా తీసుకోవాలని చెప్పారు. ఉల్లి, టమాటో, మిర్చి వంటి పంటల విషయంలో ధరలు పడిపోకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో జీలుగు బెల్లం, వెదురు ఉత్పత్తులను అరకు కాఫీ తరహాలో ప్రోత్సహించాలని, పుట్టగొడుగుల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. ఈ సందర్భంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి వివిధ పంటల మద్దతు ధరల పోస్టర్‌ను ముఖ్యమంత్రి విడుదల చేశారు.

# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే.. స్పందించిన కాంగ్రెస్ నేతలు

మొదటి పేజీ తరువాయి




కాంగ్రెస్ నేతలు ఒక్కొక్కరుగా స్పందిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎవరు చేయలేని సాహసం చేసిందని వ్యవసాయ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇంటింటికి తిరిగి కులగణనం చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల రూపొందించామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ - బీజేపీ ఒక్కటై బీసీలకు న్యాయం జరగకుండా అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం 42 శాతం బీసీల రిజర్వేషన్ కు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. బీసీలకు న్యాయం జరగాలనిఅభిప్రాయపడ్డారు. %దీ=ూ%, బీజేపీ పార్టీలు ఒక్కటై బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నాయని ఆరోపించారు. స్థానిక ఎన్నికలకు హైకోర్టు స్టే విధించడంపై మంత్రి వాకిటి శ్రీహరి స్పందించారు. బీసీలకు 42 శాతంపై అన్ని పార్టీలు మద్దతు ఇచ్చిన కూడా స్టే విధించడం విచారకరమని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ కొలిక్కి వచ్చిందనుకున్నాం.. కానీ కోర్టు తీర్పు ఊహించలేదని చెప్పారు. ఎక్కడ ఇబ్బంది లేకుండా కులగణన పూర్తి చేసి బీసీ రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. బీసీల నోటి కాడ కూడు లాగేయడం శోచనీయమని పేర్కొన్నారు. నోటి కాడ ముద్ద ఎవరు లాగేసారో కోర్ట్ తీర్పు కాపీ వచ్చాక చెబుతామని హెచ్చరించారు. 42 శాతం బీసీల రిజర్వేషన్ కు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. బీసీ బిడ్డలు అధైర్య పడాల్సిన అవసరం లేదని. .కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. బీసీ రిజర్వేషన్ బిల్లును రెండు సభల్లో పాస్ చేసి గవర్నర్ కు పంపించామని.. గవర్నర్ బిల్లు పాస్ చేయకుండా అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై ఏబీఎన్ తో మాజీ ఎంపీ వీ. హనుమంత రావు మాట్లాడారు. కోర్టు తీర్పు చాలా బాధ కలిగించిందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు తమ నోటి దగ్గరి ముద్దను లాక్కున్నారని మండిపడ్డారు. తారీఖ్ పే తారీఖ్ అని కోర్టు మరో తారీఖ్ ఇచ్చిందని పేర్కొన్నారు. రిజర్వేషన్లపై ప్రభుత్వం తరపున చేయాల్సింది చేశామని చెప్పారు. అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చే సమయంలో తాము అడ్డుకోలేదని.. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే అడ్డుకుంటారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయ వ్యవస్థలో బీసీలు వచ్చే వరకు తమకు అన్యాయం జరుగుతూనే ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరమని కాంగ్రెస్ నేత, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. 'హైకోర్టు తీర్పుతో చాలా నిరాశ చెందాం. బీసీ రిజర్వేషన్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేసింది. కేంద్రం సహకరించకపోయినా, గవర్నర్ పట్టించుకోకపోయినా, ప్రతిపక్షాలు కలిసి రాకపోయినా సీఎం రేవంత్ రెడ్డి ఒంటరి పోరాటం చేశారు. కులగణనతో పాటు డెడికేటెడ్ కమిషన్ వేసి బీసీల లెక్క తేల్చాము. బీసీల నోటికాడి బువ్వ అందకుండా పోయింది.. అయినా మేం నిరాశ చెందం.. పోరాటం కొనసాగుతుంది. తప్పకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించి పెడుతాం. బీసీలు ఎవరూ అధైర్యపడొద్దు.. సీఎం రేవంత్ నాయకత్వంలో తప్పనిసరిగా రిజర్వేషన్లు సాధించుకుందాం' అని అన్నారు. హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో సెక్రటేరియట్ కు టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ బయల్దేరారు. మరికాసేపట్లో సీఎంతో ఆయన సమావేశం కానున్నారు. స్థానిక ఎన్నికలపై హైకోర్టు స్టే నేపథ్యంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు. కాసేపట్లో న్యాయనిపుణులతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ నిర్వహించనున్నారు. నోటిఫికేషన్ స్టేపై సుప్రీం కోర్టుకు వెళ్లే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అటు హైకోర్ట్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. బీసీ సంఘాల నేతలు, కార్యకర్తలు రోడ్డు పై బైఠాయించి నిరసన తెలిపారు. 'వుయ్ వాంట్ జస్టిస్', 'బీసీ వ్యతిరేకుల్లారా ఖబడ్దార్' అంటూ నినాదాలు చేశారు. మరోవైపు బీసీ రిజర్వేషన్ల అంశంపై హై కోర్టు స్టే విధించిన నేపథ్యంలో స్థానిక ఎన్నికల్లో పోటీ చేయనున్న కాంగ్రెస్ అభ్యర్థులు అయోమయంలో ఉన్నారు. పీసీసీ ఆదేశాలతో పలువురు స్థానిక నేతలు నామినేషన్ దాఖలు చేశారు. హైకోర్టు స్టే ఇవ్వడంతో ఎన్నికలు జరుగుతాయా? లేదా? అన్న ఆందోళనలో ఉన్నారు.

# యువత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని పట్టుదలతో లక్ష్యాలను సాధించాలి

నాడు మేకలు కాపరిగా జీవనం

పేదరికాన్ని జయించి ఆదర్శంగా నిలిచి

గ్రూప్ 2లో అర్హత సాధించి యువకుడు

మాజీ సర్పంచ్ బసవపురం స్వప్న అంజయ్య గౌడ్



**అక్షర విజేత, చేవెళ్ల :** మొయినాబాద్ మండలం నక్కలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బసవపురం స్వప్న అంజయ్య గౌడ్ మాట్లాడుతూ పట్టుదల ఉంటే సాధించలేనిది ఉండదని మరోసారి నిరూపించాడని కొనియాడారు నక్కలపల్లి గ్రామానికి చెందిన మల్లాపురం శివమణి గ్రూపు2లో అర్హత సాధించి తన పట్టుదలను నిరూపించారన్నారు నాలుగేళ్ల వయసులో తల్లిదండ్రులను కోల్పోయి అమ్మమ్మ వద్ద మేకలు కాపరిగా జీవనం కొనసాగిస్తూ ఉన్నత విద్యపై మక్కువతో ఇష్టంతో ఎంబీఏ వరకు పూర్తి చేసి ఉన్నత విద్యలో రాణిస్తూ గ్రూప్ 2లో అర్హత సాధించి యువతకు మార్గదర్శకంగా నిలిచారన్నారు అదేవిధంగా యువత ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని తమ యొక్క లక్ష్యాన్ని పూర్తిచేసే వరకు పట్టుదలతో అంకితభావంతో చదువులో రాణిస్తూ యువత లక్ష్యాలను సాధించాలని అన్నారు.ఈ సందర్భంగా నక్కలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బసవపురం సప్న అంజయ్య గౌడ్ ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకొని తన లక్ష్యం వైపు పట్టుదలతో రాణించి గ్రూప్2లో అర్హత సాధించిన మల్లాపురం శివమణి ని అభినందిస్తూ ఘనంగా సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బసవపురం సప్న అంజయ్య గౌడ్ తో కలిసి గ్రామ పెద్దలు యువకులు ఎం రాములు, కే నర్సింలు, షేక్ నయం,సిహెచ్ సత్తయ్య,కామ్యాకుమార్, శ్రీకాంత్ కారోబార్ నరేందర్, ఎం యాదయ్య,గుత్తి వెంకటేష్, అఖిల్ గౌడ్, శ్రీనాథ్,కిట్టు తదితరులు పాల్గొని ఘనంగా సత్కరించడం జరిగింది

# 13న ఐటిఐ కార్యాలయంలో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళ

అర్హులందరూ ఈ మేళను సద్వినియోగం చేసుకోగలరు

ఐటిఐ ప్రిన్సిపల్ ఆర్ నరేంద్రబాబు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ ప్రభుత్వ పారిశ్రామిక సంస్థ ఐ.టి.ఐ లో అక్టోబర్ 13 -2025 సోమవారం ఉదయం 10 గంటలకు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఆర్.నరేంద్రబాబు తెలిపారు. ఈ ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళ నందు వివిధ కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. ఐటిఐ, ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అప్రెంటిషిప్ మేళ కు వచ్చేవారు పదవ తరగతి, ఐటిఐ మార్క్స్ మెమో, కుల ధృవీకరణ సర్టిఫికేట్ తో పాటు పూర్తి వివరాలతో కూడిన బయోడేటా ఫారాన్ని తీసుకొని రావాల్సిందిగా అదే విధంగా ఏదైనా సమాచారం కోసం 9177472488 ను సంప్రదించగలరు అని ప్రిన్సిపల్ ఆర్.నరేంద్రబాబు ప్రకటనలో తెలిపారు.

# ఎర్రోళ్ల విజ్జయ్య మృతి మాజీ ఎంపీ నామ సంతాపం



**అక్షర విజేత ఖమ్మం :** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి ఎర్రోళ్ల విజ్జయ్య మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరుకుంటూ, విజ్జయ్య ఆత్మకు శాంతి చేకూరాలని నామ ప్రార్థించారు.

# శానాయిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏత్తపు మురళి చనిపోవడం బాధాకరం



**వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి :** అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్: వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని శానాయిపల్లి గ్రామానికి చెందిన ఎత్తపు మిద్దె మురళి శానాయిపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చనిపోవడం జరిగింది. రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు చాలా బాధాకరం వారు నిజంగా చనిపోయాడు అని నమ్మలేక పోతున్నాం కాంగ్రెస్ పార్టీ కి చాలా కష్టపడి పనిచేసిన మంచి మనిషి కాంగ్రెస్ పార్టీ పెద్దలతో ఎంతో సానిహిత్యంగా ఉంటూ చాలా దగ్గరగా ఉండే వారు గ్రామం కోసం తన వంతు కృషి చేసి చివరకు మన నుండి తిరిగి రాని లోకాలకు వెళ్ళిపోవడాని మురళి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఎమ్మెల్యే మెగా రెడ్డి అలాగే వారి యొక్క కుటుంబ సభ్యులు బందు మిత్రులు మనోధైర్యం కోల్పోకుండా ధైర్యంగా ఉండాలని పరామర్శించారు, మురళి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం అని ఎమ్మెల్యే తూడిమేఘా రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గోపాల్ పేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సత్య శీలా రెడ్డి,రేవల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మురళి కుటుంబాన్ని పరామర్శించి, మురళి ఆత్మకు శాంతి చేకూరాలని కోరరు.

# లైబ్రరీల చరిత్ర , వివిధ దశలు- సామాజిక పాత్ర



**అక్షర విజేత :** లైబ్రరీలు మన సమాజంలో ఎప్పుడూ ఒక ముఖ్యమైన స్థానం కలిగి ఉన్నాయి. అవి కేవలం పుస్తకాలు దాచే స్థలాలు మాత్రమే కాదు, సమాజ సంస్కృతిని తనలో దాచుకొనే జ్ఞాన భాండాగారాలు. ఇవి జ్ఞానాన్ని సమానంగా పంచిపెట్టడం, విద్యను ప్రోత్సహించడం, మేధోపరమైన అభివృద్ధిని సాధించడం,సమాజంలోని వివిధ వర్గాల మధ్య ఆర్థిక, సామాజిక అంతరాలను తగ్గించడం వంటి పనులు చేస్తాయి. సమాజంలోని ప్రజలు ఎవరైనా సరే, ఇక్కడ ఉచితంగా సమాచారాన్ని పొందవచ్చు. సంస్కృతి పరంగా చూస్తే, లైబ్రరీలు చరిత్రను, వారసత్వాన్ని రక్షిస్తాయి. పురాతన రచనలు, డిజిటల్ ఆర్కైవ్‌లు ద్వారా సమాజం యొక్క విలువలు, ఆశయాలు ప్రతిబింబిస్తాయి. ఈ రోజుల్లో సమాచారం వేగంగా వ్యాప్తి చెందుతున్న కాలంలో కూడా లైబ్రరీలు తమను తాము మార్చుకుంటూ, సమావేశాలు, సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి సేవ చేస్తున్నాయి. లైబ్రరీల చరిత్రను చూస్తే, అవి జ్ఞానాన్ని రక్షించడం నుంచి అందరికీ అందుబాటులోకి తీసుకురావడం వరకు ఎంతో మార్పును చవిచూశాయి. ఇది సమాజంలోని టెక్నాలజీ, విద్య, ప్రజాస్వామ్య భావాల మార్పులను ప్రతిబింబిస్తుంది. పురాతన మరియు మధ్య యుగాల్లో లైబ్రరీలు ప్రధానంగా జ్ఞానాన్ని రక్షించడంపై దృష్టి పెట్టాయి. అప్పటి లక్షణాలు ఎంతో ఆసక్తికరంగా ఉంటాయి. పుస్తకాలను చదివే డెస్క్‌లకు గొలుసులతో కట్టేసేవారు, దీన్ని చైన్డ్ లైబ్రరీలు అంటారు. ఎందుకంటే పుస్తకాలు దొంగిలించకుండా లేదా దెబ్బతినకుండా రక్షించడం ముఖ్యం. అవి విలువైన ఆర్టిఫాక్ట్‌లు లాంటివి, మఠాలు, దేవాలయాలు లేదా రాజ భవనాల్లో ఉంచేవారు. ఉదాహరణకు, పురాతన ఈజిప్ట్‌లోని అలెగ్జాండ్రియా లైబ్రరీ పండితుల కోసం స్క్రోల్‌లను సేకరించింది. మధ్య యుగాల యూరప్‌లో మాంక్‌లు రచనలను స్క్రిప్టోరియాల్లో కాపీ చేసేవారు. అప్పుడు జ్ఞానం సాధారణ ప్రజలకు అందుబాటులో లేదు, కేవలం ధనికులు లేదా పండితులకు మాత్రమే. ప్రింటింగ్ ప్రెస్ ఆవిష్కరణతో లైబ్రరీలు మారాయి. 15వ శతాబ్దంలో జోహాన్స్ గుటెన్‌బర్గ్ ఆవిష్కరించిన ప్రింటింగ్ వల్ల పుస్తకాలను ఎక్కువ సంఖ్యలో, తక్కువ ఖర్చుతో తయారు చేయడం సాధ్యమైంది. దీంతో జ్ఞానం ప్రజాస్వామ్యమైంది. ఆక్స్‌ఫర్డ్‌లోని బోడ్లియన్ లైబ్రరీ వంటివి ఓపెన్ షెల్ఫ్ సిస్టమ్‌లను ప్రవేశపెట్టాయి. ఇది రెనైసాన్స్ మరియు ఎన్‌లైట్‌మెంట్ కాలాలకు దారి తీసింది. 19వ మరియు 20వ శతాబ్దాల్లో మరిన్ని మార్పులు వచ్చాయి. ప్రజాస్వామ్యం వ్యాప్తి చెందడంతో లైబ్రరీలు పబ్లిక్ రిసోర్స్‌లుగా మారాయి. ఆండ్రూ కార్నెగీ వంటి ధనవంతులు ఉచిత పబ్లిక్ లైబ్రరీలను స్థాపించారు. ఓపెన్ యాక్సెస్ పాలసీలతో పాఠకులు స్వేచ్ఛగా షెల్ఫ్‌లలో తిరగవచ్చు. ఇండస్ట్రియలైజేషన్ మరియు సైన్స్ అభివృద్ధి వల్ల సమాచారం భారీగా పెరిగింది. దీనికి డ్యూయి డెసిమల్ క్లాసిఫికేషన్ వంటి సిస్టమ్‌లు సహాయపడ్డాయి. లైబ్రరీలు పీరియాడికల్స్, మల్టీమీడియాను చేర్చి సమాజ అవసరాలకు అనుగుణంగా మారాయి. ఆధునిక లైబ్రరీలు సమానత్వం, సమర్థత మరియు అనుకూలతపై ఆధారపడి ఉన్నాయి. భారతదేశంలో లైబ్రరీ సైన్స్ పితామహుడిగా పేరుగాంచిన డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్ 1931లో ఐదు నియమాలను రూపొందించారు. ఇవి లైబ్రరీలకు సామాజిక ఆదేశంలా పని చేస్తాయి. మొదటి నియమం: పుస్తకాలు ఉపయోగం కోసమే. ఇది లైబ్రరీ డిజైన్‌లో పాఠకుల సౌకర్యాన్ని, యాక్సెసిబిలిటీని ప్రోత్సహిస్తుంది. రెండవది: ప్రతి పాఠకుడికి తన పుస్తకం. ఇది వివిధ వయసులు, భాషలు, ఆసక్తులకు అనుగుణంగా సమగ్ర సిస్టమ్‌లను సూచిస్తుంది. మూడవది: ప్రతి పుస్తకానికి దాని పాఠకుడు. క్యాటలాగ్‌లు, ఓపెన్ యాక్సెస్, ప్రమోషన్‌ల ద్వారా పుస్తకాలను పాఠకులతో కలిపేందుకు ప్రయత్నాలు చేయాలి. నాలుగవది: పాఠకుడి సమయాన్ని ఆదా చేయండి. సమర్థమైన సిస్టమ్‌లు, టెక్నాలజీలతో ఆలస్యాలను తగ్గించాలి. ఐదవది: లైబ్రరీ ఒక పెరుగుతున్న జీవి. సేకరణలు, పాఠకులు, టెక్నాలజీలు పెరిగినప్పుడు లైబ్రరీలు మారాలి. లైబ్రరీయన్‌షిప్ ఒక సామాజికంగా ఆమోదించబడిన వృత్తి. ఇది మూడు కాలాల్లో అభివృద్ధి చెందింది. ప్రీ-1850లలో స్కాలర్లీ పీరియడ్‌లో లైబ్రరీయన్లు పండితులు లేదా కస్టోడియన్లు, అనధికారిక శిక్షణతో ప్రిజర్వేషన్‌పై దృష్టి పెట్టారు. 1850 నుంచి 1950 వరకు వోకేషనల్ పీరియడ్‌లో పబ్లిక్ లైబ్రరీలు పెరిగాయి, శిక్షణ ప్రోగ్రామ్‌లు వచ్చాయి, క్యాటలాగింగ్ వంటి ప్రాక్టికల్ స్కిల్స్ నేర్పారు. పోస్ట్-1950లలో ప్రొఫెషనల్ పీరియడ్‌లో అధునిక విద్య, సర్టిఫికేషన్‌లు, ఎథికల్ కోడ్‌లు వచ్చాయి. టెక్నాలజీ మరియు ఇన్ఫర్మేషన్ సైన్స్ చేర్చి, లైబ్రరీయన్లు సమాచార నావిగేటర్లుగా మారారు. ఈ రోజుల్లో లైబ్రరీలు ఇన్ఫర్మేషన్ మరియు నాలెడ్జ్ సొసైటీలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. ఇన్ఫర్మేషన్ సొసైటీ 20వ శతాబ్దం చివర్లో ఏర్పడింది, ఇక్కడ సమాచారం ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక జీవితంలో కేంద్రంగా ఉంది. డిజిటల్ టెక్నాలజీలు, ఇంటర్నెట్ వల్ల డేటా వేగంగా పెరుగుతుంది. లైబ్రరీలు ఇన్ఫర్మేషన్ ఓవర్‌లోడ్‌ను నియంత్రిస్తూ నమ్మకమైన యాక్సెస్ ఇస్తాయి. నాలెడ్జ్ సొసైటీలో జ్ఞాన సృష్టి, అప్లికేషన్, షేరింగ్ ముఖ్యం. ఇది ఇన్నోవేషన్, లైఫ్‌లాంగ్ లెర్నింగ్, సహకారాన్ని ప్రోత్సహిస్తుంది. లైబ్రరీలు వర్క్‌షాప్‌లు, పార్టనర్‌షిప్‌ల ద్వారా జ్ఞాన ఉత్పత్తిని సహాయపడతాయి. ఇన్ఫర్మేషన్ సొసైటీలో లైబ్రరీలు పారడైమ్ షిఫ్ట్ చూశాయి. పుస్తకాల కస్టోడియన్ నుంచి సర్వీస్ ఓరియెంటెడ్ ఇన్ఫర్మేషన్ ప్రొవైడర్‌గా మారాయి. పాఠకులకు గైడెన్స్, డిజిటల్ లిటరసీ, పర్సనలైజ్డ్ సూచనలు ఇస్తాయి. ఒక మీడియం నుంచి మల్టిపుల్ మీడియాకు మారాయి, ఆడియో, వీడియో, ఇంటరాక్టివ్ ఫార్మాట్‌లను చేర్చాయి. పుస్తకాల సేకరణ నుంచి లైబ్రరీ వితౌట్ వాల్స్‌గా మారి, ఆన్‌లైన్ డేటాబేస్‌ల ద్వారా గ్లోబల్ యాక్సెస్ ఇస్తాయి. ఇన్ గుడ్ టైమ్ నుంచి జస్ట్-ఇన్-టైమ్‌కు మారి, ఆన్-డిమాండ్ రిసోర్స్‌లు అందిస్తాయి. లోకల్ రీచ్ నుంచి గ్లోబల్ రీచ్‌కు, ఇంటర్నెట్ ద్వారా అంతర్జాతీయ సహకారం చేస్తాయి. మనం లైబ్రరీకి వెళ్లడం నుంచి...మొబైల్ యాప్‌లు, డెలివరీ సర్వీస్‌లతో లైబ్రరీ మన వద్దకు చేతిలో ఇమిడి పోయే దశకు పరిణామం చెందింది. ఇన్ఫర్మేషన్ ఇన్‌స్టిట్యూషన్‌ల సామాజిక, చారిత్రక అభివృద్ధి మూడు ఎరాల్లో జరిగింది. మొదటి ఎరా డిసిప్లిన్-ఓరియెంటెడ్, సైన్స్ లేదా హ్యూమానిటీస్ వంటి నిర్దిష్ట ఫీల్డ్‌లపై దృష్టి పెట్టి యూనివర్సిటీ లైబ్రరీలు నిర్మించారు. రెండవ ఎరా మిషన్-ఓరియెంటెడ్, రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా డిఫెన్స్ లేదా ఎకనామిక్ డెవలప్‌మెంట్ కోసం సమాచారం సపోర్ట్ చేశాయి. మూడవ ఎరా ప్రాబ్లమ్-ఓరియెంటెడ్, క్లైమేట్ చేంజ్ లేదా పబ్లిక్ హెల్త్ వంటి రియల్-వరల్డ్ సమస్యలకు ఇంటర్‌డిసిప్లినరీ రిసోర్స్‌లతో సహాయపడతాయి. ఈ రోజు లైబ్రరీలు ఆటోమేషన్ మరియు డిజిటల్ ఏజ్‌పై ఆధారపడి ఉన్నాయి. లైబ్రరీ ఆటోమేషన్ 1930లలో పంచ్డ్ కార్డ్‌లతో మొదలైంది. 1970లలో పర్సనల్ కంప్యూటర్‌లతో వేగం పెరిగింది. ఇది ఇంటిగ్రేటెడ్ లైబ్రరీ సిస్టమ్ (ఐఎల్ఎస్)కు దారి తీసింది, అక్విజిషన్, సర్క్యులేషన్, క్యాటలాగ్‌లను మేనేజ్ చేస్తుంది. రిసోర్స్ షేరింగ్ సాధ్యమైంది. డిజిటల్ మరియు వర్చువల్ లైబ్రరీలు ఇంటర్నెట్ ద్వారా రిమోట్ యాక్సెస్ ఇస్తాయి. ప్రాజెక్ట్ గుటెన్‌బర్గ్ 1971లో మొదలై, పబ్లిక్ డొమైన్ పుస్తకాలను డిజిటైజ్ చేసింది. హైబ్రిడ్ లైబ్రరీలు ఫిజికల్ మరియు డిజిటల్ సేకరణలను కలిపి యూనిఫైడ్ సర్వీస్ ఇస్తాయి, ఈ-బుక్స్ మరియు ప్రింట్ మెటీరియల్‌లను సమానంగా అందిస్తాయి. చివరిగా... లైబ్రరీలు పురాతన రక్షకుల నుంచి ఆధునిక డిజిటల్ సహాయకులుగా మారాయి, సమాజానికి జ్ఞానం మరియు సమావేశాలకు మూలంగా ఉంటున్నాయి. డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్. 9849328496.

# ఎన్నికలలో నిలబడే నాయకులు సమాజ శ్రేయస్సు కోసం ప్రజల సమస్యల కోసం రాజకీయాల్లోకి రావాలి

ఎంపీటీసీ,జడ్పీటీసీ, స్థానిక ఎన్నికలలో మతోన్మాద శక్తులను ఓడించడానికి లౌకిక, ప్రజాస్వామ్య శక్తులతో కలిసి సిపిఐ పోటీ.

సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

**అక్షర విజేత, చేవెళ్ల :** ఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ చేవెళ్ల మండల కౌన్సిల్ సమావేశము స్థానిక పార్టీ కార్యాలయంలో మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ ఎంపీటీసీ జడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో మతోన్మాద శక్తులను ఓడించడానికి లౌకిక, ప్రజాస్వామ్య శక్తులతో కలిసి భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల పోటీ చేస్తుందని తెలిపారు ఓటర్లు బూర్జువా పార్టీలు ప్రలోభపెట్టే డబ్బులకు




ఉచితలకు ఆశపడి ఓట్లు వేయద్దని ప్రజాస్వామ్య బద్ధంగా ఓటు హక్కును వినియోగించుకొని ఓట్లు వేయాలని తెలిపారు అదేవిధంగా ఎన్నికలలో నిలబడే నాయకులు సంపాదించుకోవడానికి కాకుండా సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని నెరవేర్చడానికి రాజకీయాల్లోకి రావాలి అని హితువు పలికారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభు లింగం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్ ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎం సుధాకర్ గౌడ్ ఏఐటియుసి మండల అధ్యక్షుడు శివ మండల మహిళా సంఘం నాయకురాలు జయమ్మ చంద్రకళ లలిత యాదమ్మ పెంటయ్య సాయిలు పాపయ్య మీనాక్షి యాదమ్మ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# స్వీట్ వన్ ఐదో బ్రాంచ్ ప్రారంభం





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** వేడుక ఏదైనా స్వీట్ పంచడం,నోరు తీపి చేయడం శారా మాములే. కానీ స్వీట్ ధరలు పెరిగిపోవడంతో కొనుగోలు దారులు వెనక్కి తగ్గి ఆలోచనల చేస్తున్నారు. వాటి అన్నిటికి భిన్నంగా స్వీట్ వన్ యాజమాన్యం రుచికి క్యాస్ట్ ఉండాలి అని చెబుతున్నారు. ఇప్పటికే నాలుగు బ్రాంచ్ లను ఏర్పాటు చేసి వినియోదారుల మన్ననలు పొందిన వారు తాజాగ కంటోన్మెంట్ సికింద్రాబాద్ మారేడుపల్లి లో ఐదో బ్రాంచ్ ని ఏర్పాటు చేయగా తెలుగు చిత్ర పరిశ్రమలో ఎదుగుతున్న హీరోయిన్ అనన్య నాగేళ్ల ప్రాంభించారు. తెలుగు వారి జీవితాల్లో స్వీట్ లకు ప్రత్యేక స్థానం ఉందని ఆమె తెలిపారు. పండగలు, వేడుకలు శుభకార్యాలు ఏదైనా సరే స్వీట్ ఉండాల్సిందే అని స్పష్టం చేశారు. ఈ దీపావళి సందర్భంగా 199 రూపాయలకే పూర్ణాలు,కాజాలు వంటివి అందుబాటులోకి ఉన్నాయని షాప్ యాజమాన్యం తెలిపారు.స్వీట్ తో పాటు హాట్ పదార్థాలు అందుబాటు లో ఉన్నాయని వివరించారు. ఈ దీపావళి వేడుకల కోసం కావల్సిన స్వీట్ ను ఆర్డర్ చేస్తే అందిస్తాన్నారు. ఈ ప్రారంభ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్,స్థానిక కాంగ్రెస్ నేత సంతోష్, సికింద్రాబాద్ గణపతి దేవాలయం ఛైర్మన్ ప్రభాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కొమురం భీమ్ వర్ధంతి నీ ఘనంగా నిర్వహించారు

**అక్షర విజేత అదిలాబాద్ జిల్లా బ్యూరో :** అదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలము లోని అనంతపూర్ లో, కుమురం భీం వర్ధంతిని నిర్వహించారు. సంప్రదాయ పూజలు నిర్వహించి, భీం విగ్రహానికి పూల మాలాలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాజీ ఎంపీపీ సిడాం మాన్కు మాట్లాడుతూ.. జల్, జంగాల్, జమీన్ కోసం , పోరాటం చేసి



అసువులు బాసిన భీం ఆశయాలను కొనసాగించాలని కోరారు. నేటి యువత ఆదివాసీ హక్కుల కోసం భీం స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ సిడాం హీరాలాల్,మహాజన్ కొరెంగ భీంరావ్, దేవారి ఆత్రం జంగు, సిడాం మన్కు, సిడాం గుణ్వత్ రావ్, సిడాం సంభు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన న్యాయమూర్తి గావాయి పైన దాడి భారతదేశ రాజ్యాంగంపై దాడి జరిగినట్టే

ఇబ్రహీంపట్నం అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు మాదరి శివకుమార్.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** భారతదేశ ప్రధాన న్యాయమూర్తి గావాయి పైన దాడి భారతదేశ రాజ్యాంగం పై దాడి జరిగినట్టే అని ఇబ్రహీంపట్నం అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు మాదరి శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రకుల కిషోర్ కేవలం మతోన్మాదంతోనే మన దేశ ప్రధాన న్యాయమూర్తి పైన దాడి చేశాడు. ఇది క్షణిక ఆవేశంలో తీసుకొన్న నిర్ణయం కాదు ఒక పథకం ప్రకారమే ఆర్ఎస్ఎస్ వాళ్ళు చేస్తారు. లాయరుగా మతోన్మాదంతో బతుకుతున్న నాకు ఈ అవకాశం దక్కినందుకు గర్వ పడుతున్నాను అంటున్నాడు. బహుశా చీఫ్ జస్టిస్ గవై గాంధేయ వాదిగా క్షమించి ఉండవచ్చు కానీ దళిత బహుజనులు ఇలాంటి వాడిని క్షమించి వదలి పెడితే అది మళ్ళీ అంటారని తనం మత అహంకారం ప్రోత్సహించి నట్లు అవుతుంది అని గుర్తించండి అని తెలిపారు.

# నిరంతరం ఉపాధ్యాయుల సేవలో తపస్



**అక్షర విజేత నారాయణ పేట/ ఊట్కూరు :** ఉపాధ్యాయులకు వృత్తి పరమైన అంశాలకు సహాయం చేయుటలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఎల్లవేళలా ముందుంటుందని తపస్ మండల అధ్యక్షులు కృష్ణ , జిల్లా సమన్వయకర్త నర్సింగప్ప లు కొనియాడారు, ఉపాధ్యాయ వృత్తిలోకి జాయిన్ అయ్యే దగ్గరితో మొదలుకొని వృత్తి నిర్వహణ వరకు ఉపాధ్యాయులకు అవసరమైనటువంటి సేవలందించడంలో తపస్ తనకు తానే సాటి అని కొనియాడారు, గత సంవత్సరం విధుల్లోకి చేరిన ఉపాధ్యాయుల సర్వీస్ బుక్స్ ప్రింట్ చేయించడంతో మొదలుకొని వాటిని రాయించి ఉపాధ్యాయులకు అందించిన సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉపాధ్యాయులు స్వేచ్ఛగా పాఠశాలలో పాఠాలు బోధించేలా వారికి వృత్తిపరమైన ఎలాంటి పనులు ఉన్నా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో వాటిని పూర్తి చేస్తూ, ఉపాధ్యాయులు స్వేచ్ఛగా బోధన చేయడానికి ,విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందేలా చేయడానికి తపస్ నిరంతరం కృషి చేస్తున్నదని కొనియాడారు ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా మీడియా ఇంచార్జీ కిరణ్ , తపస్ మండల కార్యదర్శి గోపాల్ , కోశాధికారి బన్నేష్, నాయకులు నర్సిములు , ఉపాధ్యాయులు శ్రీధర్,హాజి బాబా,అశోక్, సోహైల్,మహేష్,మంజుల,రవళిక,శివాని, గోదావరి, స్వరూపరాణి,తదితరులు పాల్గొన్నారు..

# దళిత ఉప కులం డక్కలి మహిళలపైన మాదిగ యువకుల దాడి

కర్నే రామారావు డక్కలి సంఘం రాష్ట్ర నాయకులు.



**అక్షర విజేత ఖమ్మం:-** ఎఖమ్మం జిల్లా కొడిజర్ల మండలం గోపారం గ్రామం డక్కలి కులానికి చెందిన మహిళలపైన ఆ గ్రామ మాదిగ యువకులు దాడి చేసి గాయపరిచిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. దాడి నేపథ్యాన్ని పరిశీలిస్తే గ్రామంలో డక్కలి కుటుంబాలు రెండు ఉన్నాయి. మాదిగల ఆధిపత్యం అక్కడ నడుస్తున్నది. అగ్రకులాల దాష్టీకం నిమ్నన కులాల మీద ఉన్నట్టు మాదిగల దాష్టికం డక్కలకులాల మీద ఉంది. అదేవిధంగా డక్కలని మాదిగలు అంటరాని వారిగా చూస్తారు. ఈ క్రమంలో రోడ్డుమీద ఆడుకుంటున్నటువంటి ఇద్దరు మేజర్ ఆడపిల్లల్ని పక్కనే ఉన్నటువంటి, కోట శివ మాదిగ అతని తండ్రి కోట శ్రీను మాదిగ, అతని భార్య కోడలు నాగరత్నం శిరోమణి అనే వ్యక్తులు విశిక్షణ రహితంగా డక్కలి యువతులపైన దాడి చేసి, యుక్తవయసులో ఉన్నటువంటి యువతల్ని విశిక్షణారహితంగా బట్టలు చించి ఎక్కడపడితే అక్కడ చేతులు వేస్తూ మగవాళ్ళు దాడి చేసిన సంఘటన జరిగింది. ఈ సంఘటన దృశ్చర్యగా గ్రామస్తులు భావిస్తున్నారు. గాయపడ్డ బాధితులు కేసు పెట్టడానికి కూడా భయపడుతున్నారు. దాడి చేసిన వారు బాధితులను బయట ఎవరికి చెప్పొద్దని బెదిరించిన సంఘటన వెలుగులోకి వచ్చింది. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళ హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్టుపోలీస్ స్టేషన్ జగదేవపూర్




**అక్షర విజేత గజ్వేల్:** మహిళ హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్టు చేసినట్లుగజ్వేల్ ఏసిపి నరసింహులు తెలిపారు. గజ్వేల్ ఏసిపి నరసింహులు కేసు వివరాలు తెలియపరుస్తూ జగదేవపూర్ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన ఆలేటి యాదవ రెడ్డికి ఇద్దరు కుమార్తెలు.చిన్న కూతురు అయిన అపర్ణ, తన ఇంటి సమీపంలో ఉండే అబ్బాస్ అనే వ్యక్తిని ప్రేమించింది. పెళ్లికి అపర్ణ తల్లిదండ్రులు ఒప్పుకోకపోవడంతో ఈ సంవత్సరం జనవరిలో ప్రేమ వివాహం చేసుకుంది. అప్పటి నుండి అబ్బాస్, అపర్ణలు జనగాం, తర్వాత అక్కడి నుండి కుకునూరు పల్లిలో, కొద్ది రోజులు నివాసం ఉన్నారు. మూడు నెలల క్రితం అపర్ణ, అబ్బాస్ మధ్య గొడవలు రావడంతో అపర్ణ తన తండ్రి అయిన యాదవ రెడ్డి వద్దకు వచ్చింది. తిరిగి అబ్బాస్ దగ్గరికి వెళ్దామని ఆలోచనతో అపర్ణ, అబ్బాస్ ను తనను తీసుకొని వెళ్ళమని కోరగా తేదీ 07-10-2025 రోజు మధ్యాహ్నం 3 గంటలకు అబ్బాస్ తన కారు తీసుకొని అపర్ణ,ఇంటికి వచ్చి తనతో పాటు తీసుకొని వెళ్ళాడు. అపర్ణ తిరిగి అబ్బాస్ తో వెళ్లిపోయిందని ఆగ్రహంతో యాదవరెడ్డి అతని భార్య నిర్మల, యాదవరెడ్డి, తమ్ముడు రాంరెడ్డి, ఒక ఇనుప రాడ్ ను తీసుకొని వారి ఇంటికి సమీపంలోనే ఉండే అబ్బాస్ యొక్క ఇంటికి వెళ్లి అతని తల్లి అయినా సైనా బేగం ను ఇనుపరాడుతో తలపై బాధడంతో ఆమె తీవ్ర గాయాల పాలయింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే వెళ్లి ఆమెను ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలో ఆమె మరణించింది. అనంతరం మృతురాలి కొడుకు అయిన అబ్బాస్ యొక్క ఫిర్యాదు మేరకు 332ఏ 103(1) ఆర్/ డబ్ల్యూ 3(5)బి ఎన్ ఎస్ లో కేసు నమోదు చేసిన జగదేవపూర్ పోలీసులు దర్యాప్తులో భాగంగా ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని వారు హత్యకు ఉపయోగించిన ఇనుప రాడు,కర్ర స్వాధీనం చేసుకుని ముగ్గురిని జ్యుడీషియల్ రిమాండ్ పంపించడం జరిగిందని ఏసీపి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, జగదేవపూర్ ఎస్ఐ కృష్ణారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం





**అక్షర విజేత ఎర్రుపాలెం:** ఎర్రుపాలెం మండల పరిధిలోని తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన కూరపాటి సౌలు అన్న కుమారుడు పవన్ వివాహానికి గురువారం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరయ్యారు.. పద్మశ్రీ అందుకొని తొలుత మండల పర్యటనకు విచ్చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బడుగు బలహీన వర్గాల ఆరాధ్యుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు తక్కెళ్ళపాడు గ్రామ ఎంట్రన్స్ నుంచి భారీ ఊరేగింపుగా ఘన స్వాగతం పలికి వివాహ వేదిక వరకు డప్పు బృందాలతో డీజేలతో పూల వర్షంతో తోడుకొని వచ్చారు. అనంతరం నూతన వధూవరులైన పవన్ రమ్యాలను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. కృష్ణ మాదిగ రాకతో పరిసర గ్రామాల నుంచి అభిమానులు,ఎమ్మార్పీఎస్ నాయకులు వివిధ ప్రాంతాల అభిమాన నాయకులు భారీగా తరలివచ్చారు. స్థానిక తెలుగుదేశం నాయకులు దోమందుల సామేలు, కొర్లపాటి శ్రీనివాసరావు, ప్రముఖ వైద్యులు కెవిఆర్ హాస్పటల్ అధినేత కోట రాంబాబు, కోటా లోకేష్, బొబ్బిలిపాటి బాబురావు తదితరులు అన్నను కలుసుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు

# టీటీడీ వారి తిరుమలలో అఖండ హరినామ సంకీర్తనలు



**అక్షర విజేత,చొప్పదండి :** అఖండ హరినామ సంకీర్తన లో బాగంగాచొప్పదండి హనుమాన్ సాయి భజనమండలికి టీటీడీవారి ఆహ్వానమేరకు గురువారం ఉదయం 9.00గ.ల.నుండి మధ్యాహ్నం 12.00 గ.ల.వరకు తిరిగి రాత్రి 9.00 గ.ల. వరకుహరినామ సంకీర్తన వేదికలో చొప్పదండి హనుమాన్ సాయి భజనమండలి బృందం సంకీర్తనలు ఆలపించారు. ఇట్టి కార్యక్రమాన్ని భక్తులు అదిక సంఖ్యలో వీక్షించారు. చొప్పదండి భజనమండలి వారు అద్భుతంగా పాడారని ,చాలా సంతోషంగా అనిపించిదని కొనియాడారు.

**తిరుమలకు వెళ్లి న భజన మండలి సభ్యులు**

పిట్టల రఘు, దండె లింగన్న, గాజుల రాజ్ కుమార్, చీకట్ల లచ్చయ్య, దూస రాము, పూదరి లస్మయ్య, నారాయణ, మంచికట్ల విఠల్ , గుర్రం చంద్రారెడ్డి, కొక్కుల వెంకన్న, చిలుకనూరి లక్ష్మిరాజం, పాల్గొన్నారు.

# ఆగపల్లి లో వాసన్ ఐ కేర్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** వాసన్ ఐ కేర్ హాస్పిటల్ మెగా ఉచిత కంటి చికిత్స శిబిరం రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆగపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో దాదాపు 80 మంది వరకు ఉచితంగా కంటి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.వి.శిరీష్ కుమార్ మాట్లాడుతూ వాసన్ ఐ కేర్ హాస్పిటల్ ద్వారా ఆగపల్లి గ్రామంలో గురువారం ఉదయం 10 గంటల నుంచి 4గంటల వరకు కంప్యూటర్ ద్వారా కంటి జబ్బుల పరీక్ష చేసి కళ్ళు ఎర్రబడుట, మాటిమాటికి కళ్ళు నలపడం, కళ్ళ నుండి నీరు కారడం, కళ్ళ మంటలు ఇతర కంటికి సంబంధించిన సమస్యలకు పరిష్కారం చూపబడునుంటారు. మా ఆస్పత్రి నందు ఆరోగ్యశ్రీ, ఈ హెచ్ ఎస్, సిజిహెచ్ఎస్ కార్డు వారికి నగదు రహిత సదుపాయం కలదు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కావ్య, డాక్టర్ రవితేజ పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాచారం కనకయ్య



**అక్షర విజేత గజ్వేల్ :** జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తాను చాటాలని బిఆర్ఎస్ పార్టీ జగదేవపూర్ మండల సీనియర్ నాయకులు దాచారం కనకయ్య బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం%ఎ%జగదేవపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్ట సభల్లో బీసీ రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి గతంలోనే కేసీఆర్ ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం కేంద్రానికి పంపిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత యూరియా కోసం అన్నదాతలకు కష్టాలు తప్పడం లేదు అని నిత్యం ఎరువుల దుకాణాల వద్ద పడికాపులు కాసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు వస్తే అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ ఇచ్చి గద్దెనెక్కిన తరువాత అమలు ఎందుకు చెయ్యలేదో కాంగ్రెస్ నాయకులను నిలదీయ్యాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. ఎన్నికలకు ముందు ఆరు గ్యారంటీలు, 420 హామీలని ఇచ్చి అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ బాకీ కార్డుతో ఇంటింటికీ ప్రచారం చేసి ప్రజలకు గుర్తు చేసి రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా ఉండి కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తు బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించడానికి తమవంతు కృషి చేయాలన్నారు. నాయకులు, కార్యకర్తలకు ఏ సమస్యలు వచ్చిన పార్టీ అండగా ఉంటుందని అన్నారు. గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి బీఆర్ఎస్ అభ్యర్థులుగా ఎవరిని ఎంపిక చేసిన వారి గెలుపుకు అందరు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# సీఎంఆర్ఎఫ్ ఎల్.ఓ.సీల అందజేత





**అక్షర విజేత మైలవరం విజయవాడ రూరల్ ప్రతినిధి :** 7 గురి కి రూ.11.95 లక్షలు మంజూరు ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్, గొల్లపూడి,ప్రజల ఆరోగ్య సమస్యలకు సంబంధించి ఏపీలో పెద్దఎత్తున సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందుతోందని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు.విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ కింద 7 గురు లబ్ధిదారులకు రూ.11.95 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ లను (ఎల్.ఓ.సి) గురువారం అందజేశారు.మైలవరం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన మొండితోక స్వామికి రూ.1 లక్ష, పలివెల శ్రీనివాసరావుకు రూ.1.20 లక్షలు, మసిముక్కు వెంకట సత్యనారాయణకు రూ.1.75 లక్షలు, జానలపాటి వెంకాయమ్మకు రూ.2 లక్షలు, షేక్ వలియా బీకి రూ.1.75 లక్షలు, బట్టు సునీతకుమారికి రూ.2.25 లక్షలు, శాఖమూరి వెంకటరత్నంకు రూ.2 లక్షలు ఎల్.ఓ.సిలు మంజూరయ్యాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలు, మధ్య తరగతి కుటుంబాలు, బలహీన వర్గాలకు వైద్య సహాయం అవసరమైన వారికి ఆర్థికసహాయం అందించబడుతోందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయకత్వంలో సీఎంఆర్ఎఫ్ నుంచి వేగంగా ఆర్థిక సాయం మంజూరు అవుతోందన్నారు. ఈ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచించారు. లబ్ధిదారుల తరపున సీఎం కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పాత మిత్రుల కలయిక



**అక్షర విజేత ఖమ్మం:-** యువజన కాంగ్రెస్ జిల్లా - రాష్ట్ర నేతలు మరియు కాంగ్రెస్ పార్టీలో జిల్లాలో తమకుంటు ఒక రాజకీయ ముద్ర వేసుకొని స్వచ్ఛమైన రాజకీయ నాయకులుగా నిస్వార్థ సేవలందించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొదిల రవికుమార్ మరియు నాగుబండి రాంబాబులు కలిసిన ఆనంద వేళ.. సోదర సమానులు నాగుబండి రాంబాబు స్వగృహం నందు నేటి ఉదయం ఆనందముగా గడిపి గత తాలుకా రాజకీయ అనుభవాలను నేమరవేసుకోవడం జరిగింది.. నాగుబండి రాంబాబును కలిసిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొదిల రవికుమార్ , బచ్చు మధు, శెట్టి రంగారావు, జివివిఎల్ నరసింహారావు మరియు చౌడం నరసింహారావు తదితరులు వున్నారు.. వీరందరు రాంబాబుతో గడిపిన అనేక జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.. ఆప్తులను కలిస్తే ఆ ఆనందాలే వేరు అన్న తీరుగా వుంది వీరి కలయిక.

# ఖానాపూర్ లో ఉచిత హెల్త్ క్యాంప్

ఉచిత వైద్య పరీక్షలు మందులు అందించిన ప్రేమ హస్తం ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ప్రేమ హస్తం ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఉచిత హెల్త్ క్యాంప్ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ లో గురువారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు నిర్వహించడం జరిగింది. హ్యాండ్స్ ఆఫ్ మెర్సి మినిస్టర్స్ గ్రూప్ ఆఫ్ డాక్టర్స్ డాక్టర్. రేబిక ప్రియదర్శిని ఆధ్వర్యంలో 15 మంది డాక్టర్లచే ఈ క్యాంపులో ఉచితంగా బిపి, షుగరు, కీళ్లు నడుము నొప్పి, దగ్గు, దమ్ము, ఆయాసం, జ్వరం ఇలా అన్ని రకాల వ్యాధులకు డాక్టర్లచే పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఫౌండర్ డాక్టర్ విజయ్ దార్ల, ఎజిబిట్ దార్ల మాట్లాడుతూ 2016 నుండి తెలుగు రాష్ట్రాలలో ప్రేమ హస్తం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నేటికీ 32 క్యాంపులు నిర్వహించామని, ఈ క్యాంపులలో దాదాపు 3 వేల మందికి పైగా ముఖ్యంగా మందులు ఇవ్వడం జరిగింది అన్నారు. ఖానాపూర్ గ్రామంలో 256 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇచ్చాము. ఈ క్యాంపులో విదేశీ వైద్యులైన డాక్టర్. నాన్సి, డాక్టర్.కైలీ, డాక్టర్.జానీఫర్, డాక్టర్.తామర్ తో పాటు ఫౌండేషన్ ఉపాధ్యక్షులు సిహెచ్.నాగేశ్వరరావు, సెక్రటరీ పి.శ్యాంసుందర్, జాయింట్ సెక్రెటరీ సిహెచ్.పరిమళ, మోజస్, రోజి తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దనవలస లో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం





**అక్షర విజేత మెంటాడ:** ఆంధ్ర ప్రదేశ్ పశు ఘణాభివృద్ధి సంస్థ రాష్ట్రీయ గోకుల్ మిషన్ సహకారంతో యిద్దనవలసలో గురువారం ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో 57 పశువులకు గర్భకోశ వ్యాధులు చికిత్స మరియు 46 పశువులకు సాధారణ వ్యాధులుకు చికిత్సను చల్లపేట పశువైద్యాధికారి డా .సతీష్ కుమార్ , పోరం పశువైద్యాధికారి డా. బాల సందీప్, డా. జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత పశు వైద్య శిబిరానికి గౌరవ విజయనగరం జిల్లా సంయుక్త సంచాలకులు డా.మురళీకృష్ణ, విజయనగరం డివిజన్ సహాయ సంచాలకులు డా దామోదర్ విచ్చేసి పాడి రైతులకు మినరల్ మిక్చర్ మరియు లివర్ టానిక్స్ కాల్షియం టానిక్స్ అందించారు. ఈ కార్యక్రమంలో చల్లపేట పశువైద్య సిబ్బంది మరియు గ్రామ సర్పంచ్ రాయిపల్లి రామారావు , గ్రామ నాయకులు మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ

పేట మండల కన్వీనర్‌గా ప్రవీణ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ




**అక్షర విజేత,పెద్ద శంకరంపేట :** తెలంగాణ రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతూ పెద్ద శంకరంపేట మండలంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీకి మరింత బలం చేకూరనుంది. మండల కన్వీనర్‌గా ప్రవీణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. పార్టీ వ్యవస్థాపకులు, ప్రజా నాయకుడు తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో ఆయన పార్టీ కండువా కప్పుకొని అధికారికంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ %-% పెద్ద శంకరంపేట మండలం నుంచి పార్టీకి బలమైన పునాది ఏర్పడుతుంది. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి వరకు టీఆర్పీ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యల కోసం కృషి చేయాలి. ప్రజలకు చేరువగా ఉండి వారి సమస్యలను పరిష్కరించే దిశగా పార్టీ కార్యకలాపాలు కొనసాగించాలి అని సూచించారు.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ %-% తీన్మార్ మల్లన్న ఆశీస్సులతో నాకు ఈ బాధ్యతలు రావడం గౌరవంగా భావిస్తున్నాను. పెద్ద శంకరంపేట మండలంలో ప్రతి గ్రామానికి టీఆర్పీ పార్టీని తీసుకెళ్తూ, ప్రజల సమస్యలకు పార్టీ ద్వారా బలమైన వేదికను కల్పిస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నగేష్ ముదిరాజ్, గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మాపురం యాదగిరి గౌడ్, రాములు ముదిరాజ్, నాగభూషణం, కుమార్, శ్రీనివాస్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధార్మిక చింతన తోనే మానసిక ప్రశాంతత

రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానందా సరస్వతి స్వామి




**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరం పేట మండల కేంద్రానికి సమీపం లో ఉన్న ప్రముఖ శైవ క్షేత్రం కొప్పోల్ ఉమా సంగమేశ్వర స్వామి వారి ఆలయం లో సహజానంద సరస్వతి స్వామి వారి 15 వ వార్షిక ఆరాధన కార్యక్రమం లో ప్రత్యేక పూజ లో పాల్గొన్న రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానందా సరస్వతి స్వామి భక్తులను ఉద్దేశించి ధార్మిక ప్రసంగం చేశారు. భక్తులు తరచూ ఆలయాలు సందర్శిస్తూ ధార్మిక చింతన కలిగి ఉండాలని సర్వ ప్రాణుల పట్ల ప్రేమాభిమానములు కలిగి ఉండాలని హితబోధ చేశారు. ఈ ప్రత్యేక పూజ లో నాచారం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మధుసూదనానంద సరస్వతి స్వామి వారితో ప్రముఖ వేద పండితులు గుడి. చంద్ర శేఖర్. నరహరి శర్మ, దిగంబర శర్మ, సోమశేఖర్ శర్మ, సాయి గురువు . రాఘవేంద్ర చారి. గుడి సంతోష్ కుమార్, చెదిరే. రమేష్ శర్మ, ఆంజనేయ శర్మ ఆలయ పూజారి సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత
శుక్రవారం-10-అక్టోబర్-2025

# బీసీలకు రిజర్వేషన్ కు హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరం

**హైకోర్టులో కేసు వేసి స్టే రావడానికి కారణమైన వారిపై పోరాటం చేస్తాం.**

**సీనియర్ నాయకులు ఈ.చంద్రశేఖర్ గౌడ్ (మామ).**




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలంగాణలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించిన ప్రభుత్వానికి హైకోర్టు స్టే విధించడం మన దురదృష్టకరం ఈ పరిణామాలపై బీసీలందరం ఏకతాటిపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ కు అన్యాయం చేసిన బీఆర్ఎస్, బిజెపి పార్టీలు హైకోర్టులో కేసు వేసి స్టే రావడానికి కారణమైన వారిపై పోరాటం చేస్తాం అని ఈ.చంద్రశేఖర్ గౌడ్ (మామ) అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం రాహుల్ గాంధీ నిర్ణయం మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చేస్తే బిఆర్ఎస్, బిజెపి పార్టీలు కావాలని బీసీలకు శాతం ఇస్తారా అని ద్రోహంకారంతో కోర్టుకు వెళ్లి స్టే వచ్చేలా చేసింది కాబట్టి బీసీలకు న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే జరుగుతుంది. ఏ విధంగా అయితే మాట ఇచ్చి తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కూడా చేసి తీరుతుంది కాబట్టి ఎవరు కూడా అధర్య పడకూడదు ఎవరైతే బీసీలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారో బిఆర్ఎస్ గాని బిజెపి పార్టీ లు కలసి బీసీలకు అన్యాయం చేయాలని ప్రయత్నం చేస్తుంది అనేది కచ్చితంగా తెలంగాణ ప్రజలందరికీ తెలిసి వచ్చింది బీసీలను చైతన్యవంతులు చేయాలని కాంగ్రెస్ పార్టీ సహుద్దేశంతో రాజకీయంగా బీసీలను రానివ్వాలని తెలంగాణ నుంచి ప్రారంభించిన బీసీల ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం తూచా తప్పకుండా పరిగణలోకి తీసుకొని 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం తీసుకొచ్చినప్పటికీ హైకోర్టు స్టే విధించడం మన దురదృష్టకరం స్థానిక ఎలక్షన్లకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసి నామినేషన్ ప్రక్రియ ప్రారంభించడం కూడా జరిగినప్పటికీ హైకోర్టు న్యాయస్థానం స్టే విధించడం బీసీలను చిన్న చూపు చేసే విధంగా చేసింది అని బీసీ లందరూ భావిస్తున్నారు. ఏదేమైనాప్పటికీ తెలంగాణలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించి తీరుతామనేది కాంగ్రెస్ పార్టీ తరఫున బీసీలను తెలంగాణ ప్రజలకు పూర్తి నమ్మకాన్ని ఇస్తున్నాం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు మడమతిప్పదు మాట తప్పదు అని చంద్రశేఖర్ గౌడ్ పేర్కొన్నారు.

# వాటర్ వార్క్స్ ఎండీ అశోక్ రెడ్డి తో బీజేపీ నేత తిరుపతి భేటీ



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయినిపల్లి 119 డివిజన్ అభివృద్ధి కోసం 2.05 కోట్ల రూపాయలను ఎంపీ ఈటల రాజేందర్ నిధుల నుంచి ఇవ్వడానికి ముందుకు రావడంతో డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్ కి సంబంధించిన పనుల ప్రపోజల్స్ ను వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డిని కలిసి వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి, సత్యమూర్తి, కాసు అశోక్, రమేష్ ,అరుణ్ ,రాజు,మల్లేష్ ,బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అండర్-19 కబడ్డీ క్రీడలకు ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక



**అక్షర విజేత: చిగురుమామిడి:** చిగురుమామిడి మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ముల్కనూర్ లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం సి.ఇ.సి చదువుతున్న విద్యార్థిని శ్రీనిధి రాష్ట్ర స్థాయి అండర్-19 ఇంటర్ కాలేజీ కబడ్డీ క్రీడలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా ఉందని ప్రిన్సిపాల్ హర్జత్ కౌర్ అన్నారు. జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో అద్భుతమైన ప్రదర్శన కనబరచిన శ్రీనిధి తన వేగం,చాకచక్యం ఆటలో చూపిన పట్టుదలతో జట్టులో చోటు సంపాదించిందని,ఆమె ప్రతిభను గుర్తించిన క్రీడా అధికారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారన్నారు.పాఠశాల పిడి రమ్య, ఉపాధ్యాయ బృందం,సహ విద్యార్థులు అభినందిస్తూ శ్రీనిధి కృషి, క్రమశిక్షణ ప్రతి విద్యార్థికి ఆదర్శం అన్నారు. గ్రామస్థులు కూడా శ్రీనిధి విజయంపై సంతోషం వ్యక్తం చేస్తూ,ఆమె భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ తెలంగాణకు కీర్తి తెచ్చిపెట్టాలని ఆకాంక్షించారు.

# చలో బస్ భవన్ ఉద్యమం

**బోయినపల్లి నేత టిఎన్ శ్రీనివాస్ అరెస్ట్**



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన చలో బస్ భవన్ కార్యక్రమం పాల్గొనేందుకు బయలుదేరిన పలువురి నేతలను పోలీసులు ఇంట్లకే పరిమితం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గం రెండో వార్డుకు చెందిన బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నేత టిఎన్ శ్రీనివాస్ ను స్థానిక పోలీసులు ఆయన ఇంటి వద్ద అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. చలో బస్ పవన్ కార్యక్రమంలో పాల్గొనకుండా అడ్డుకున్నారని తెలిపారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,మాజీ చైర్మన్లు చలో బస్ భవన్ కార్యక్రమంలో పాల్గొని ఆర్టీసీ క్రాస్ రోడ్ లో ఉన్న బస్సు భవన్ కు చేరుకుని పెంచిన టికెట్ ధరలను వెంటనే తగ్గించాలని సంస్థ ఎండి నాగిరెడ్డికి వినతి పత్రం అందించారు.

# ఆర్టీసీ చార్జీల పెంపుపై మండిపడిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** శాంతియుతంగా ఆర్టీసీ భవన్ కు చేరుకొని వినతి పత్రం అందజేస్తామని చెప్పినప్పటికీ తమను అరెస్టు చేసి ఇంటికే పరిమితం చేశారని ఓల్డ్ బోయిన్పల్లి 119వ డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆరోపించారు. రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు బస్సు భవన్ బయలుదేరేందుకు సిద్ధమైన తమను పోలీసులు ఇంటి నుండి బయటికి వెళ్లేందుకు అనుమతించలేదని స్పష్టం చేశారు. ప్రజలపై పేను భారాన్ని మోపే విధంగా ఆర్టిసి చార్జీలను పెంచడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. గతంలో టోల్ టాక్స్ పేరుతో చార్జీలను పెంచిన కాంగ్రెస్, తాజాగా సిటీలో టికెట్లు రేట్లు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తుందని వెల్లడించారు. కెసిఆర్ హయంలో ఆర్టీసీ చార్జీలు పెంచకుండా ప్రజలకు మేలు చేయగా, రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో చార్జీలు పెంచి ప్రయాణికుల ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. పెంచిన టికెట్ ధరలను వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే ఉప ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారని జోష్యం చెప్పారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

**స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు క్రిష్ణ ఆదిత్య.**

**ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్ తో కలిసి సంబంధిత నోడల్ అధికారులతో సమీక్షించిన ఎన్నికల పరిశీలకులు.**

**అక్షర విజేత ఖమ్మం:-** జిల్లాలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు క్రిష్ణ ఆదిత్య అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి సంబంధిత నోడల్ అధికారులతో గురువారం ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు.

**ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు క్రిష్ణ ఆదిత్య మాట్లాడుతూ**

గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎక్కడైనా కోర్టు కేసులు నమోదు అయ్యాయా, రీపోల్ జరిగిందా వంటి అంశాలను పరిశీలించి రిపోర్టు అందించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ సంపూర్ణంగా అందించాలని అన్నారు. ప్రతి అధికారి ఎన్నికల నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది తప్పనిసరిగా శిక్షణ కార్యక్రమాలకు హాజరయ్యేలా చూడాలని అన్నారు. పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, పోలింగ్ ప్రక్రియ వెబ్ కాస్టింగ్ లేదా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించేలా చూడాలని అన్నారు. స్ట్రాంగ్ రూమ్ , కౌంటింగ్ ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండేలా చూడాలని అన్నారు. బ్యాలెట్ పేపర్ ముద్రణకు చర్యలు తీసుకోవాలని, అవి ఎట్టి పరిస్థితుల్లో బయటకు పోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యం లో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలన్స్ బృందాలు మరింత విస్తృతంగా విధులు నిర్వహించాలని అన్నారు.

**సమీక్ష లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

ఖమ్మం జిల్లాలో మొదటి విడతలో 149 ఎంపిటిసి, 10 జడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ అధికంగా ఉంటుందని, అధికారులు నిబంధనల పట్ల అవగాహన లేని పక్షంలో విధుల నిర్వహణ కఠినతరం అవుతుందని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది తమ హక్కులు, బాధ్యతలు సంపూర్ణంగా తెలిసి ఉండాలని, ప్రతి రూల్ పొజిషన్ పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, ఇతర సిబ్బందికి రెండు దఫాలుగా శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా అందించామని కలెక్టర్ తెలిపారు. ట్రైనింగ్ కు హాజరు కాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేశామని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి మండలానికి ఒకటి చొప్పున మొత్తం 20 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, 15 స్టాటిక్ సర్వీసెస్ బృందాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 713 పోలింగ్ లొకేషన్స్ లలో సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ లో కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియ ను పూర్తి స్థాయిలో మానిటరింగ్ చేసేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రం, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుకు అవకాశం ఉన్న భవనాలను పరిశీలించడం జరిగిందని, బ్యాలెట్ పేపర్ ను పకడ్బందీగా ముద్రణ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. మీడియా సెంటర్ ఏర్పాటు చేసి ఎప్పటి కప్పుడు ఎన్నికలకు సంబంధించిన విషయాలు మీడియాకు తెలిసేలా చర్యలు చేపట్టామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రిపోర్టింగ్ పక్కాగా జరిగేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ప్రచార ఖర్చుల మానిటరింగ్ ప్రక్రియ నిబంధనల ప్రకారం జరగాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై తదుపరి చర్యలు తీసుకునేందుకు వీలుగా కంట్రోల్ రూమ్, అవసరమైన అకౌంటింగ్ బృందాలు, స్టాటిక్ సర్వేలెన్సు, వీడియో సర్వేలెన్సు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య , డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, ఆర్డిఓ వెంకట రమణ, సిపిఓ ఏ. శ్రీనివాస్, జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్, డి.వై.ఎస్.ఓ. సునీల్ రెడ్డి, డిసిఓ గంగాధర్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జిల్లా వ్యవసాయ అధికారి జి. పుల్లయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ఖమ్మం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలను

**రూ.25.41 కోట్లతో మోడల్ స్టేషన్‌గా రూపుదిద్దుకుంటున్న రైల్వే స్టేషన్.**

**ప్రయాణికుల సౌకర్యాలే బీజేపీ ప్రభుత్వ ధ్యేయం.**

**బీజేపీ రాష్ట్ర కోశాధికారి డి. వాసుదేవరావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.**





**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గురువారం ఈ పనుల పురోగతిని బీజేపీ రాష్ట్ర కోశాధికారి డి. వాసుదేవరావు, జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ప్రత్యక్షంగా పరిశీలించారు. స్టేషన్ ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణ పనులను ఆయన రైల్వే అధికారులతో కలిసి సమీక్షించి, అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా రైల్వే వ్యవస్థను ఆధునిక సదుపాయాలతో తీర్చిదిద్దుతున్నాం. ఖమ్మం రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం రూ.25.41 కోట్ల నిధులు కేటాయించబడి, పనులు దశలవారీగా వేగంగా సాగుతున్నాయి. ఈ స్టేషన్ ద్వారా రోజూ 83 రైళ్లు ప్రయాణికులకు సేవలందిస్తున్నాయి. సూపర్‌ఫాస్ట్ రైళ్లు, ఎక్స్‌ప్రెస్ రైళ్లు, ప్రధాన నగరాలకు వెళ్లే పలు రైళ్లు ఇక్కడ ఆగుతుండటంతో ఖమ్మం రైల్వే స్టేషన్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది" అని ఆయన తెలిపారు. స్టేషన్ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ప్రధాన భవనం ముఖద్వారం పునర్నిర్మాణం, ఆకర్షణీయమైన ప్రధాన ప్రవేశ ద్వారం నిర్మాణం, 12 మీటర్ల వెడల్పు గల ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం, రెండు ఎస్కలేటర్లు, రెండు లిఫ్టులు ఏర్పాటు, ఆధునిక వేటింగ్ హాల్స్, శుభ్రమైన వాష్‌రూములు, డిజిటల్ డిస్‌ప్లే బోర్డులు, విస్తృత పార్కింగ్ సదుపాయాలు వంటి పనులు జరుగుతున్నాయి. అదనంగా ప్రయాణికుల భద్రత కోసం సీసీటీవీ కెమెరాలు, సెక్యూరిటీ కంట్రోల్ రూమ్ వంటి ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ప్రయాణికుల రక్షణ కోసం సిఆర్పిఎఫ్ పోలీస్ స్టేషన్ భవనం నిర్మాణం కూడా కొనసాగుతోంది. బీజేపీ ప్రభుత్వం ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సేవలు అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతోంది. అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత ఖమ్మం రైల్వే స్టేషన్ తెలంగాణ రాష్ట్రంలో ఒక మోడల్ స్టేషన్‌గా నిలుస్తుంది. ఇది ఖమ్మం ప్రజలకు గర్వకారణంగా మారుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ మాజీ అభ్యర్థి నున్న రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, జిల్లా సెక్రటరీ తొండెపు సైదేశ్వరరావు, జిల్లా నాయకులు వేల్పుల సుధాకర్, మంద సరస్వతి, మార్తి ప్రసాద్, ఈదుల భద్రం, గడిల నరేష్, ఆర్.వి.ఎస్. యాదవ్, దుద్దుకూరి కార్తీక్, పసుమర్తి సతీష్, డి.కొండ శ్యామ్, శాసనాల సాయిరాం, మండల నాయకులు పాలెపు రాము, కడుదుల ప్రభాకర్, నాగవల్లి రామచంద్రం, గుత్తా వంశీ, భూక్య బాలాజీ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అల్లిపూడి రెవెన్యూ గ్రామంలో పొలంబడి కార్యక్రమం....

**సహాయ వ్యవసాయ సంచాలకులు చంద్రశేఖర్..**





**అక్షర విజేత కోటనందూర :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం అల్లిపూడి రెవిన్యూ గ్రామంలో పొలంబడి కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు కే.జే.చంద్రశేఖర్ మాట్లాడుతూ పొలమును పరిశిరించి శత్రు పురుగులు మరియు మిత్ర పురుగులు ఎన్ని ఉన్నాయి చూసుకొని దాని నిష్పత్తి బట్టి పురుగు మందులు వాడాలి అని చెప్పారు. అలాగే వరిలో వచ్చే తెగుళ్లను మరియు పురుగులకు ఏ మందులు వాడాలో రైతులకు తెలియపలచినారు.అలాగే పొలంలో లింగాకర్షక బుట్టలు పెట్టుకోవాలి అని చెప్పడం జరిగింది .అలాగే పసుపు రంగు జిగురు అట్టలు నందు పెట్టుకోవాలని చెప్పడం జరిగింది దాని వలన రెక్కల పురుగులను నియంత్రించవచ్చు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ జగ్గ అప్పారావు , ఆత్మ బీటీఎం బాబూరావు వి ఏ ఏ లు, విహెచ్ఎ లు ఎంపీడీవో లుమరియు గ్రామ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలను కేంద్ర బృందం పరిశీలన





**అక్షర విజేత మెదక్ :** మెదక్ జిల్లాలో ఇటీవల కురిసిన అతి భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు తీవ్ర వరదలతో ముంచెత్తబడ్డాయి. వరద ప్రభావం, నష్టాల స్థాయి, పునరుద్ధరణ చర్యలపై సమగ్రంగా అంచనా వేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక బృందాన్ని పంపించింది. ఆ బృందం వరద ప్రభావిత ప్రాంతాలను పర్యటించింది. కేంద్ర బృందం వివిధ మండలాల పంట పొలాలు, చెరువులు, రహదారులు, వంతెనలు, విద్యుత్ లైన్లు, నీటి పారుదల సదుపాయాలు, ఇళ్లు వంటి మౌలిక వసతులను నిశితంగా పరిశీలించింది. ప్రతి ప్రాంతంలో వరద నీటి మట్టం, భూమి గందరగోళం, మట్టిసారంపై ప్రభావం, మౌలిక వసతుల పునరుద్ధరణ అవసరాలపై అధికారులు గ్రౌండ్ స్థాయిలో సమాచారం సేకరించారు. పర్యటన సందర్భంగా బృందం సభ్యులు జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖల అధికారులు ఉన్నతాధికారుల నుంచి నివేదికలు స్వీకరించారు. కేంద్ర బృందం మొత్తం నష్టాన్ని సమీక్షించి, వివరమైన నివేదికను సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించనుంది. పర్యటనలో రహదారులు, చిన్న నీటి ప్రవాహాలు, చెరువులు దెబ్బతిన్న ప్రాంతాలు, ముంపు ప్రభావిత కాలనీలు, వ్యవసాయ భూముల పరిస్థితిని స్థలంలోనే పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో పునరుద్ధరణ పనులు ఎక్కడ ఎంత వరకు జరిగాయో కూడా సమీక్షించారు. కేంద్ర బృందం పర్యటనతో వరద నష్టాల అంచనాకు వేగం పెరిగింది. కేంద్రం ఈ నివేదిక ఆధారంగా రాష్ట్రానికి ఆర్థిక సహాయంపై నిర్ణయం తీసుకోనుంది.

# ఐద్వా రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి



**అక్షర విజేత జీలుగుమిల్లి :** ఈనెల 13 నుంచి 15 వరకు అనంతపురంలో జరిగే ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా మండల కార్యదర్శి నేలటూరి నిర్మల పిలుపునిచ్చారు . గురువారం మహాసభల విజయవంతం కోరుతూ మండల కేంద్రంలోని భగత్ సింగ్ కాలనీ బ్యాంక్ ఆఫ్ బరోడా రోడ్ లో మహిళతో 5వ జండా ఆవిష్కరణలు చేసి మహాసభల విజయవంతం ముగ్గులు వేసి నినాదాలు చేశారు. భగత్ సింగ్ కాలనీలో బి సీత జండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి నిర్మల మాట్లాడుతూ రాష్ట్రంలో కల్తీ మద్యం ప్రజల ప్రాణాలను తీసుకుందన్నారు మహిళలకు ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన హామీలు మరిచిపోయి మహిళలపై ఫైనాన్స్ ఆర్థిక భారాలు మోపుతున్నారని విమర్శించారు మహిళలకు కూటమి ఇచ్చిన హామీలు అమలు కోసం రాష్ట్ర మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమాలు ఐద్వా నాయకులు వెంకటలక్ష్మి సునీత మనీ. నగీన తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి కోల్పోతున్న మత్స్యకారులను ఆదుకోవాలని డిప్యూటీ సీఎంకు ప్రభుత్వ విప్ దివ్య వినతి పత్రం అందజేత...





**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తొండంగి మండలంలోని సముద్రతీరం పరిశ్రమల రసాయనిక వ్యర్థాల వల్ల సముద్ర సంపదకు ముప్పు ఏర్పడి గంగపుత్రుల జీవనాధారం ప్రశ్నార్థకంగా మారిందని,ఉపాధి కోల్పోతున్న మత్స్యకారులను ఆదుకోవాలని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కోరారు.ఇవాళ కాకినాడ కలెక్టరేట్లో జరిగిన మత్స్యకారుల మాటామంతీ సమావేశానికి హాజరైన యనమల దివ్య డిప్యూటీ సీఎం కు దివీస్ అరబిందో పరిశ్రమల వల్ల తీరప్రాంతం విషవలయం గా మారుతుందని వివరించారు.ఈమేరకు పవన్ కళ్యాణ్ కు వినతి పత్రం అందజేసిన యనమల దివ్య తొండంగి తీరప్రాంతంలో ప్రత్యక్షంనూ పరోక్షంగానూ సగటున రోజుకు 2వేల కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నారని గంగమ్మ సాక్షిగా ఒక్కొక్క కుటుంబం ఎడాదికి మూడు నుంచి నాలుగు లక్షల వరకు సంపాదించుకుంటున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు అయితే విషతుల్య పరిశ్రమల వల్ల సముద్ర సంపద పంపించడం వల్ల ఉపాధి కోల్పోయే పరిస్థితులు నెలకొన్నాయని దీని దృష్ట్యా సంబందిత పరిశ్రమలు మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవల్సిన అవసరం ఉందని యనమల దివ్య డిప్యూటీ సీఎం కు వివరించారు.తొండంగి మండలంలోని 16 తీర ప్రాంత గ్రామాల్లో రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి జీవన భృతిగా ప్రతినెలా 15వేలు చొప్పున శాశ్వత భృతి కల్పించాలని, అదేవిధంగా రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం కల్పించాలని,అలాగే ప్రతి మత్స్యకార కుటుంబానికి పది లక్షల హెల్త్ కార్డు ఇవ్వాలని యనమల దివ్య కోరారు.

# సివిల్ సప్లైస్ గోదాంలలో పేదల బియ్యానికి నిలువునా కోత ?



ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో నెలకు సుమారు రూ.12 లక్షల విలువగల 28 టన్నుల పిడీఎస్ బియ్యం బోజ్యం !

తరాలు మారినా ఇప్పటికీ మారని బ్రిటిష్ కాలంనాటి బూజు పట్టిన పిడిఎస్ వ్యవస్థ

క్వింటాల్ కు రెండున్నర కిలోల మేర పిడిఎస్ బియ్యాన్ని మింగేస్తున్న గోదాంలు !

జిల్లా స్థాయి అధికారి నుంచి గోదాం ఇన్చార్జిల వరకు తలా పాపం తిలా పిడికెడు పంపకాలు

గోదాంల వద్ద నుంచే పిడిఎస్ బియ్యానికి అంటకత్తెర ఆరంభం

గోదాంలలో

తూనిక యంత్రాల మరమ్మత్తు మాయ మాటలతో డీలర్లకు టోకరా

దిక్కుతోచని స్థితిలో

మరొక కిలో అదనంగా కలుపుకుని ఈ నష్టాన్ని భర్తీ చేసుకుంటున్న చౌక్ డిపో డీలర్లు ?

పట్టించుకోని పాలకులు మాటరాని మౌనంలో పాలనాధికారులు

**అక్షర విజేత,నక్కపల్లి :** పాయకరావుపేట, కోటవురట్ల : అనకాపల్లి జిల్లాలో పౌర సరఫరాల సంస్థ ద్వారా నిర్వహించే ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) పేదల బియ్యం పంపిణీలో అడ్డ పుంతలు తొక్కుతోంది.ఆ సంస్థ జిల్లా అధికార గణం పేదల పట్ల అలక్ష్య ధోరణి,నిర్వాకం పుణ్యమా? అని ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) గోదాంలలో పేదల బియ్యానికి ప్రతినెలా అడ కత్తెర పడుతోందన్న విమర్శలు తరచూ ప్రజల నుంచి వినిపిస్తూనే ఉన్నాయి.ఆధునిక





శాస్త్ర సాంకేతిక రంగాలను అధిగమించికృత్రిమ మేధాలోకి (ఏఐ) అడుగిడుతున్నప్పటికీ,నాటి ప్రజా పంపిణీ వ్యవస్థలో తరాలు మారినా ఇంకా మారని బ్రిటిష్ కాలం నాటి బూజు పట్టిన పిడిఎస్ వ్యవస్థ నేటికీ కొనసాగుతున్నదంటే మనం ఏ కాలంలో ఉన్నామో ఎవరైనా ఇట్టే అర్థం చేసుకోవచ్చు.చౌక్ డిపోల ద్వారా పేదలకు సరఫరా చేసే పిడిఎస్ బియ్యాన్ని ఆ వ్యవస్థ నిర్వాహకులే అడ్డగోలుగా బొక్కేస్తున్నట్లు ప్రజలు గగ్గోలుపెట్టినా సివిల్ సప్లైస్ విభాగం అధికార యంత్రాంగంలో ఏమాత్రం మార్పు కానరాలేదన్న భిన్న వాదనలు రేషన్ కార్డు దారుల నుంచి వినిపిస్తున్నాయి.మండల స్థాయి సివిల్ సప్లై గోదాముల (ఎమ్ఎల్ఎస్ పాయింట్) వద్ద నుంచే బియ్యంలో కోత పడుతుందన్న మౌన వచనాలు సంబంధిత చౌక్ డిపోల (ఎఫ్ ఫి) డీలర్ల నుంచి వినిపిస్తున్నాయి. పౌరసరఫరాల సంస్థ ద్వారా ప్రతి నెలా సరఫరా అయ్యే పిడిఎస్ బియ్యాన్ని గోదాంల (ఎంఎల్ఎస్ పాయింట్) వద్దే క్వింటాల్ కు రెండున్నర కిలోల వంతున పిడిఎస్ బియ్యానికి కత్తెర పడడంతో ఏం చేయాలో తెలియని అయోమయంలో స్థితిలో డీలర్లు వున్నారు.నియమ నిబంధనలకు తిలోదకాలిచ్చి అడ్డగోలుగా దోచుకుంటున్నారన్న వేదనను బడుగు జీవులు వ్యక్తం చేస్తున్నారు. ఈ విధంగా పేదోళ్ళ బియ్యాన్ని (పిడిఎస్) జిల్లా స్థాయి అధికారి నుంచి గోదాం ఇన్చార్జిల వరకు తలా పాపం తిలా పిడికెడు పంచుకోవడం అనాదిగా వస్తున్న ఆచారంగా పేదోళు చెప్పుకొస్తున్నారంటే డిజిటల్ తరంలో కూడా ఈ వ్యవస్థ ఎంత అధమ స్థితిలో ఉందో ఎవరైనా ఇట్టే అర్థం చేసుకోవచ్చు.గోదాంలలో తూనిక యంత్రాల మరమ్మతుకు వచ్చాయన్న మాయ మాటలతో స్వయంగా గోదాం ఇన్చార్జులే డీలర్లకు టోకరా వేయడం పరిపాటిగా మారిందని పేరు చెప్పడానికి ఇష్టపడని కొందరు డీలర్లు చెప్పుకొస్తున్నారు.ఇదే మాదిరిగా ప్రతినెలా గోదాముల వద్ద నుంచి చౌక డిపోలకు తరలించే పిడిఎస్ బియ్యాన్ని సంబంధిత గోదాంల బాధ్యులు క్వింటాల్ కు రెండున్నర కిలోల వరకు కోత వేస్తూ కోటాలకు రవాణా చేస్తుంటారని, ఇదేం న్యాయమని ప్రశ్నిస్తే బియ్యం సరఫరాకు అంతరాయం కలిగిస్తూ ముప్పు తిప్పలు పెడుతుంటారని డీలర్లు తమ మనసులో మాటను చెప్పకనే చెబుతున్నారు.జిల్లా పౌరసరఫరాల సంస్థ నుంచి 50 కిలోల పిడిఎస్ బియ్యం సహా 580 గ్రాముల బరువు గల గోనే సంచితో వెరసి 50.580 కిలోల పరిమాణం గల బియ్యం బస్తాలను గోదాములకు రవాణా చేస్తారు. ఇందులో ఒక బియ్యం బస్తాకు సుమారు కేజీన్నర వరకు కత్తెర వేసి తుదకు చౌక డిపోలకు ఈ బియ్యం చేరేసరికి గోనె సంచితో కలిపి 49 కిలోల మేర బియ్యం నికర బరువు వస్తాయన్న నగ్న సత్యాన్ని ఊసులు రాని బాసలో డీలర్లు తమ గోడును వ్యక్తం చేస్తున్నారు.ఈ విధంగా ఒక్క అసెంబ్లీ నియోజకవర్గంలో వున్న 3 సివిల్ సప్లైస్ గోదాంలలో క్వింటాల్ కు రెండున్నర కిలోల వంతున విధిస్తున్న కోత ద్వారా నెలకు సుమారు రూ.12 లక్షల విలువ కాగల 28 టన్నుల



మేర పిడిఎస్ బియ్యం లభిస్తుండగా వాటిని ఆ సంస్థ జిల్లా స్థాయి అధికారి నుంచి కింద స్థాయి సిబ్బంది వరకు తలా పాపం తిలా పిడికేడు పంచుకొని పేదల ఉసురు పోసుకుంటున్నారన్నది పేదల మనోవేదన.గోదాంలలో నెల నెలా కోతపడుతున్న పిడిఎస్ బియ్యాన్ని భరించే దారి లేక దిక్కుతోచని స్థితిలో మరలా తిరిగి ప్రజల నుంచే ఈ లోటును భర్తీ చేసుకుంటున్నట్లు డీలర్లు తమ మదిలోన మాటను మౌనరాగంతో బయట పెట్టడం గమనార్హంగా చెప్పవచ్చు.ప్రజలకు ఇచ్చే పిడిఎస్ బియ్యానికి గోదాంలలో ఇన్చార్జిల అడ్డగోలు కోత కుంటి సాకును నెపంగా చూపిస్తున్న డీలర్లు దీనికి అదనంగా మరొక కిలో కలుపుకొని మొత్తానికి క్వింటాల్ కు సుమారు 4 కిలోల మేర పిడిఎస్ బియ్యానికి కత్తెర వేస్తున్నట్లు పబ్లిక్ టాక్.అలా అయితేనే గాని తాము ఏ మాత్రం గోదాములలో పెడుతున్న తరుగును భర్తీ చేసుకోలేమన్న వింత వాదనలు చౌక్ డిపో డీలర్ల నుంచి వినిపిస్తున్నాయంటే ఈ వ్యవస్థలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఎవరైనా సులభంగా అర్థం చేసుకోవచ్చు. పౌరసరఫరాల సంస్థ వ్యవస్థలో అనాదిగా ఇంత జరుగుతున్నా పాలకులు ఇసుమంత కూడా పట్టించుకోలేదన్న విమర్శలు ప్రజల నుంచి వెల్లువెత్తుతుండగా మాటరాని మౌనంలో పాలనాధికారులు వ్యవహరిస్తున్నారన్నది బాధిత పేదల మనోవేదన బట్టి తెలుస్తోంది.ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) సరుకుల సరఫరా వివరాలకు వస్తే,అనకాపల్లి జిల్లా పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్న 3 మండల స్థాయి సివిల్ సప్లై గోదాంల (ఎంఎల్ఎస్ పాయింట్) ద్వారా 183 చౌక డిపోలకు (ఎఫ్ పి షాపులు) నెలకు సరాసరిన 1430 టన్నుల పిడిఎస్ బియ్యాన్ని రవాణా చేస్తున్నారు. మండల కేంద్రం నక్కపల్లిలో గల మండల స్థాయి సివిల్ సప్లైస్ గోదాం నుంచి నెలకు 730 టన్నుల మేర బియ్యాన్ని ఆ మండలంలో గల 40 డిపోలు, ఎస్.రాయవరం మండలంలోని 46 డిపోలకు నెల నెలా పిడిఎస్ బియ్యాన్ని వివిధ వాహనాల ద్వారా తరలిస్తుంటారు. అలాగే మండల కేంద్రం పాయకరావుపేటలో గల ఎంఎల్ఎస్ పాయింట్ ద్వారా 600 టన్నుల మేర బియ్యాన్ని అదే మండలంలోని 50 షాపులకు 500 టన్నులు,నక్కపల్లి మండలంలోని 9 షాపులకు 50, నాతవరం మండలంలోని మరో 5 డిపోలకు సుమారు 50 టన్నుల మేర పిడిఎస్ బియ్యాన్ని డిపోలకు రవాణా చేస్తున్నారు.కోటవురట్ల మండలంలో 38 చౌక డిపోలు ఉండగా అందులో 33 షాపులకు 200 టన్నుల మేర మండల కేంద్రం కోటవురట్ల సివిల్ సప్లైస్ గోదాం (ఎంఎల్ఎస్ పాయింట్) నుంచి ప్రతినెలా పిడిఎస్ బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. ఆ మండలంలోని మిగతా ఐదు డిపోలకు నర్సీపట్నం ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి పిడిఎస్ బియ్యాన్ని సరఫరా చేస్తున్నట్లు పౌరసరఫరాల సంస్థ విభాగం అధికార వర్గాలు తెలిపాయి. దీనిపై ఇప్పటికైనా జిల్లా పౌర సరఫరాల సంస్థ అధికార యంత్రాంగం సహా పాలక పక్షం నేతలు స్పందించి మండల స్థాయి సివిల్ సప్లై గోదాంలలో అనాదిగా ఆచారంగా వస్తున్న పిడిఎస్ బియ్యంలో అక్రమ కోత అవకతవకలకు అడ్డకట్ట వేయడం ద్వారా బ్రిటిష్ కాలం నాటి బూజు పట్టిన వ్యవస్థకు స్వస్తి పలికడం ద్వారా కొత్త సంస్కృతికి నాంది పలకాలని పేద ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

**సిఎస్ డిప్యూటీ తహసిల్దార్ గణపతి రావు వివరణ**

దీనిపై స్థానిక పౌరసరఫరాల విభాగం డిప్యూటీ తహసిల్దార్ ఎం.గణపతి రావును మా ప్రతినిధి వివరణ కోరగా,సివిల్ సప్లైస్ గోదాములలో ఈ తేడాలు ఇక్కడ ఒక దగ్గర మాత్రమే కాదని,రాష్ట్రవ్యాప్తంగా ఉన్నాయని దానికి తానేమి చెప్పగలనని సిఎస్ డిటీ గణపతిరావు చమత్కరించారు.

# కాప్రా చర్లపల్లి డివిజన్ లోని పలు కాలనీలలో అభివృద్ధి పనుల ప్రారంభం

పలు కాలనీలలో రోడ్డు పనులకు శ్రీకారం బొంతు శ్రీదేవి యాదవ్..

ఎట్టకేలకు పలు కాలనీలా సమస్యలకు పరిష్కారం..







**అక్షర విజేత, కాప్రా చర్లపల్లి :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపల్ పరిధిలోని చర్లపల్లి డివిజన్‌లోని పలు కాలనీలలో అభివృద్ధి పనులు ప్రారంభమైనాయి. సాయి నగర్ కాలనీలో 500 మీటర్ల రోడ్ పనులను మరియు రామకృష్ణ నగర్ లో 250 మీటర్ల అభివృద్ధి పనులు, చిన్న చెర్లపల్లి ప్రాంతంలోని ముస్లిం బస్తీ మరియు ఎస్సీ బస్తీ లలో 350 మీటర్ల అభివృద్ధి పనులు మరియు ప్రారంభించిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్.ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడుతూ, అభివృద్ధి పనులు ప్రతి కాలనీకి చేరాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు.ప్రజల నిత్య రవాణా సౌకర్యం కోసం ఈ రోడ్ పనులు అత్యవసరమనిపేర్కొన్నారు.నాణ్యతతో కూడిన రోడ్లు నిర్మించాలనే ఉద్దేశ్యంతో కాంట్రాక్టర్‌కుఅవసరమైనసూచనలుఇచ్చారు.ప్రజల అభ్యర్థన మేరకు ఈ పనులు వేగంగా పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.చర్లపల్లి డివిజన్‌లో సమగ్ర అభివృద్ధి సాధించడం తమ ప్రాధాన్య లక్ష్యమని అన్నారు.

# అపోలో ట్యూబ్స్ కంపెనీలో కార్మికుల నిరవధిక సమ్మె





**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారంలో ఏపీఎల్ అపోలో ట్యూబ్స్ లిమిటెడ్ వడియారం యూనిట్‌లో కొనసాగుతున్న కార్మికుల నిరవధిక సమ్మె ఈరోజుతో మూడవ రోజుకు చేరుకుంది. సమ్మె కార్యక్రమాల లో భాగంగా వంట వార్పు కార్యక్రమంను బి ఎం ఎస్ యూనియన్ కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ అక్రమ బదిలీలను తక్షణం రద్దు చేయాలని, కార్మికుల న్యాయమైన హక్కులను గౌరవించాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఐక్యతను భంగం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించవని, న్యాయ పోరాటం విజయమే అవుతుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వడియారం యూనిట్‌కి చెందిన పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని బి ఎం ఎస్ యూనియన్ ఐక్యతను ప్రదర్శించారు.ం

# జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ మిస్సింగ్ కలకలం



**అక్షర విజేత, కాప్రా జవహర్ నగర్ :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మిస్సింగ్ కలకలం శక్తి రాజేశ్వరి తనకు ముగ్గురు కుమార్తెలు మరియు ఒక కుమారుడు ఉన్నారని, వీరందరూ వివాహం చేసుకున్నారని షక్తి రాజేశ్వరి పేర్కొన్నారు. ఆమె చిన్న కుమార్తె, శ్రీమతి. బి. సుమారు మూడు నెలల క్రితం, ఆమె అల్లుడు కుమార్ మరొక మహిళను వివాహం చేసుకున్నాడు. పది రోజుల క్రితం, అంతర్గత వివాదాల కారణంగా, కుమార్ తన కుమార్తె వనిని ఓడించాడు, ఆ తరువాత వని తన నలుగురు పిల్లలతో పాటు ఫిర్యాదుదారుడి ఇంటికి వచ్చాడు. 08.10.2025 న సుమారు 16:00 గంటలకు, ఆమె చిన్న కుమార్తె వని ఇంటి నుండి బయటకు వెళ్ళింది, ఆమె త్వరలో తిరిగి వస్తుందని తెలియజేసింది, కాని ఆమె ఇంటికి తిరిగి రాలేదు. ఫిర్యాదుదారుడు, ఆమె బంధువులు, భర్త మరియు అల్లుడు కుమార్‌తో కలిసి, తెలిసిన ప్రదేశాలలో మరియు బంధువుల మధ్య ఆమె కోసం శోధించారు, కాని వారి ప్రయత్నాలు ఫలించలేదు. ఫిర్యాదుదారుడు ఒక వ్యక్తిని తన ఇంటి దగ్గర నివసిస్తున్న సాయి కుమార్ అనే పేరుతో అనుమానించాడు, ఆమె కుమార్తె అదృశ్యంలో పాల్గొనవచ్చు. ఎఅందువల్ల, ఫిర్యాదు.

# బీసీ రిజర్వేషన్ల హామీ బూటకం రామాగౌడ్ ధ్వజం

చేవెళ్ల మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ కేవలం ప్రజలను మోసగించే నాటకమని భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) చేవెళ్ల మండల ఉపాధ్యక్షుడు రామాగౌడ్ విమర్శించారు. ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికే ప్రభుత్వం ఇలాంటి ప్రకటనలు చేస్తోందని ఆయన ఆరోపించారు. రామాగౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక 22 నెలలు గడిచినా పంచాయతీ పాలన కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పాలనాపరమైన వైఫల్యాలను దాచిపెట్టేందుకే రిజర్వేషన్ హామీల రూపంలో ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. బీసీలకు నిజమైన న్యాయం చేయాలంటే ఎన్నికలు తక్షణమే నిర్వహించి, రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు అమలు చేయాలని రామాగౌడ్ డిమాండ్ చేశారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ బలహీనపడుతోందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతోందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు.

# ఏలూరి శ్రీనివాసరావుని మర్యాదపూర్వకంగా కలిసిన టీజీవో నూతన కార్యవర్గం

టీజీవో అసోసియేషన్ ఖమ్మం





**అక్షర విజేత ఖమ్మం:-** టీజీవో నూతన అధ్యక్షులుగా మరియు కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా మర్యాదపూర్వకంగా టీజీవో రాష్ట్ర అధ్యక్షులు మరియు టీజీజాక్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు నీ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది..ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు అసోసియేట్ ప్రెసిడెంట్ మల్లెల రవీంద్ర ప్రసాద్ ట్రెజరర్ సూరంపల్లి రాంబాబు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కొండపల్లి శేషు ప్రసాద్ లను ఏలూరి శ్రీనివాసరావు అభినందించారు . ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ..జిల్లాలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘాన్ని సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని సంఘాన్ని బలోపేతం చేసేయాలని జిల్లా అధికారులతో కలిసి పనిచేస్తూనే తెలంగాణ రాష్ట్రంలో జిల్లాని ముందు ఉండేలా పనిచేయాలని సూచించారు. ఉద్యోగుల హక్కుల సాధనలో ముందుండి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టి.జి. ఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి టీజీవో మాజీ అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు కట్టా కిషోర్ డాక్టర్ పి విజయ్ కుమార్ గెజిటెడ్ అధికారులు ఇంటూరి భాస్కర్, అరుణ కుమారి, అరుణ జ్యోతి,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాలయంలో రాయరా బీమా రెసిడెన్సి ప్రారంభోత్సవ పాల్గొన్న

వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి మండల అధ్యక్షులు జి . భీమా రెడ్డి



**అక్షర విజేత మంత్రాలయం :** కర్నూలు జిల్లా. మంత్రాలయం మండల కేంద్రంలో వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర నూతనంగా నిర్మించిన రాయరభీమ రెసిడెన్సీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి. ఆదేశాల మేరకు వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి, వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి , ప్రజాప్రతినిధులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పులికుక్క రాఘవేంద్ర వై. ప్రదీప్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. రిబ్బన్ కట్ చేసి, సత్యనారాయణ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం పూలమాలలు వేసి శాలువ కప్పి సన్మానించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.

# శ్రీ మఠం లో సువర్ణ పల్లకి సేవ

సువర్ణ పల్లకిలో మృత్తికా బృందావనం ఊరేగింపు



**అక్షర విజేత మంత్రాలయం :** పవిత్ర తుంగభద్ర నది తీరాన వెలసిన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం లో గురువారం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనం అర్చకులు జయతీర్థ,కపీల్ స్వామి, సహాయ పీఆర్వో హొన్నళ్ళి వ్యాసరాజ్ ఆచార్ ఆధ్వర్యంలో మృత్తికా బృందావనాన్ని సువర్ణ (బంగారు) పల్లకి లో ఉంచి అశేష జనవాహిని నడుమ, భాజా భజంత్రీల నడుమ, మంగళ వాయిద్యాల నడుమ, నమో రాఘవేంద్ర నామస్మరణతో శ్రీ మఠం ప్రాంగణంలో ఘనంగా అంగరంగ వైభవంగా ఊరేగించారు. ప్రవచన మండపంలో బంగారు పల్లకి సేవ చేయించిన భక్తుల పేరు,గోత్ర నామాల పై సంకల్ప పూజలు నిర్వహించారు.సేవ చేయించిన భక్తులకు విశేష దర్శన భాగ్యం కల్పించారు.వీరికి శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామీజి వారు శేష వస్త్రం, పుష్ప,ఫల, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం దివాన్, కుర్ది జయతీర్థ,అనంత,గురు, రమేష్, సెక్యూరిటీ సూపర్వైజర్లు,సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిర్రి చారిటబుల్ ట్రస్ట్ తరపున

దివ్యాంగుల సూపర్ టాలెంట్ డాన్స్ షోకు ఆర్థిక సహాయం.



**అక్షర విజేత జీలుగుమిల్లి. :** దివ్యాంగుల ప్రతిభను వెలుగులోకి తెచ్చే ఉద్దేశంతో జరగబోయే దివ్యాంగుల సూపర్ టాలెంట్ డాన్స్ షో కార్యక్రమానికి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తమ చిర్రి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.20,000/- ఆర్థిక సహాయం అందించారు. ఈ నెల 19వ తేదీ ఆదివారం, కుక్కునూరు మండలం మారేడుబాక గ్రామంలో ఈ ప్రత్యేక కార్యక్రమం జరగనుంది. సుప్రీం సినిమా ద్వారా ప్రసిద్ధి పొందిన దివ్యాంగుల డాన్స్ మాస్టర్ నాగేశ్వరరావు స్వయంగా ఎమ్మెల్యే బాలరాజు ని కలసి ఆహ్వానించారు. ఆహ్వానాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే బాలరాజు , తప్పక హాజరవుతానని హామీ ఇస్తూ, కార్యక్రమం విజయవంతం కావడానికి అవసరమైన అన్ని సహాయాలను అందిస్తానని తెలిపారు. దివ్యాంగుల ప్రతిభకు తోడుగా నిలిచే ఇలాంటి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ మద్దతు ఇవ్వడం తమ సామాజిక బాధ్యతగా భావిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన మధిర సిఐ మధు



**అక్షర విజేత ఎర్రుపాలెం:** ఎర్రుపాలెం ఎంపీడీవో కార్యాలయం లో గురువారం ఏర్పాటుచేసిన నామినేషన్ సేకరణ కేంద్రాన్ని మధిర సిఐ మధు స్థానిక ఎస్సై రమేష్ కుమార్. ఎంపీడీవో బి సురేందర్ తో కలిసి పరిశీలించారు.స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడంతో కేంద్రాల వద్ద పోలీసు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని,పరిసర ప్రాంతాల్లో 100 మీటర్ల దూరంలో ఎలాంటి షాపులు కానీ, జిరాక్స్ సెంటర్లు కానీ, టీ దుకాణాలు కానీ అందుబాటు లేకుండా చూడాలని ఎంపీడీవో సురేంద్రకు ఎస్సై రమేష్ కుమార్ కు తగు సూచనలు చేశారు. తొలత ఎంపిటీసీ, జడ్పిటిసి నామినేషన్ల ప్రక్రియలో భాగంగా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా శాంతియుతంగా నామినేషన్ వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

# అందరం కలిసి అభివృద్ధి చేద్దాం

## ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్.



**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం) :** రాజకీయాలను పక్కనపెట్టి కూటమి నాయకులంతా కలిసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని శాసనసభ్యుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పెంటపాడు లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి నాయకులంతా తనకు సమానమేనని పార్టీలకు అతీతంగా అభివృద్ధిని సాధించడమే తన లక్ష్యమని అన్నారు. వైసిపి ప్రభుత్వం గత ఐదేళ్లుగా అభివృద్ధిని గాలికి వదిలేయడంతో ప్రజల అనేక అవస్థలు పడ్డారని అన్నారు. ముఖ్యంగా ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను కూడా వేరే కార్యక్రమాలకు మళ్ళించి వర్గాలకు అన్యాయం చేశారని అన్నారు. సర్పంచులను, ఎంపీటీసీలను నామ మాత్రం చేశారని, ప్రజల ముందుకు వెళ్లలేని పరిస్థితి కల్పించారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో పంచాయతీలను అభివృద్ధి బాట పట్టించామని అన్నారు. ఎస్. సి. కాలనీలో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రోడ్లు, డ్రైనేజీ ల నిర్మాణాన్ని చేపట్టామని అన్నారు. పెంటపాడు లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సర్పంచ్ తాడేపల్లి సూర్య కళ, తాడేపల్లి ఈశ్వరరావు, తాడేపల్లి వంశి కుటుంబం 10 లక్షలు విరాళం ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఈ నిర్మాణానికి ఎంపీ నిధులు 25 లక్షలు మంజూరు చేయవలసిందిగా తాను కోరానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాడేపల్లి సూర్య కళ, ముదునూరు సొసైటీ చైర్మన్ దాసరి అప్పన్న, కూటమి నాయకులు కిలపర్తి వెంకట్రావు, కసిరెడ్డి మధులత, దత్తు ప్రసాద్, కొనకళ్ళ హరినాథ్, కొవ్వూరి లక్ష్మణ్ రెడ్డి, నల్లమిల్లి గోపిరెడ్డి, పాతూర్ పాతూరి, రాంప్రసాద్ చౌదరి పాల్గొన్నారు.

# దూకేస్తానంటూ యువకుడు హల్ చల్



**అక్షర విజేత గోపాలపట్నం::** అందరూ ఎవరి గోలవారిదె అన్నట్టు వారి వారి పనులలొ బిజీగా ఉన్నారు,ఇంతలొ బయట ఒకటె అలజడి పైనుండి దూకేస్తానంటూ ఓ యువకుడు హల్ చల్ ఈ ఘటన గోపాలపట్నం డిమార్టు వద్ద సాయంత్రం ఆరుగంటల సమయంలొ జరిగింది,సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది, గోపాలపట్నం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆ యువకుడు ని క్రిందకు దించె ప్రయత్నం లొ సపలమయ్యి యువకుడను అదుపులోకి తీసుకున్నారు,అయితె ఆయువకుడు పై గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ కేసు నమోదయిన దరిమిలా పోలీసులకు భయపడి ఈ విధంగా హల్ చల్ చేసాడని ఆ యువకుడిని గాజువాక పోలీసులకు అప్పగించామని గోపాలపట్నం పోలీసులు తెలిపారు.

# తెయూ లో మిగిలిపోయిన సీట్ల భర్తీ చేయాలి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ యూనివర్శిటీ పరిధిలో ఉన్న ఎల్ఎల్ బి, ఎల్ఎల్ఎం, బిఎడ్ తదితర మిగిలిపోయిన సిట్లను భర్తీ చేయాలని కోరుతూ తెయూ వీసికి టి ఎన్ ఎస్ ఎఫ్ స్టేట్ సెక్రటరీ అబుల్ బిన్ హందాన్ వినతిపత్రం సమర్పించారు. ఇటీవల కాలంలో సిట్ల భర్తీ ప్రక్రియలో మిగిలిపోయిన సీట్లను భర్తీ చేయాలన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ప్రభుత్వ యూనివర్శిటీలలో 100% సీట్ల భర్తీ చేస్తానని చెప్పడం జరిగిందని, అదే విదంగా గత విద్యా సంవత్సరం సీట్ల భర్తీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఒకవేళ హాస్టల్ వసతి లేకపోయిన కండిషన్ తో కూడిన అడ్మిషన్ ఇచ్చి యునివర్సిటీ అభివృద్ధిలో భాగంగా మిగిలిపో యిన సీట్లకు స్పాట్ అడ్మిషన్ పెట్టి వెంటనే భర్తీ చేయాలని తెలుగు నాడు విద్యార్థి విభాగం తరపున కోరుతున్నట్లు తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో టి ఎన్ ఎస్ ఎఫ్ శివ, లక్ష్మణ్, శ్రావణ్ తదితరులు ఉన్నారు.

# ఈనెల 14, 15న మున్సిపల్ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి

## సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అల్లి దేవేందర్




**అక్షర విజేత, చేవెళ్ల :** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మొయినాబాద్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్లి దేవేందర్ హాజరై మాట్లాడుతూ ఈనెల 14,15 తేదీలలో రంగారెడ్డి జిల్లాలోని తుర్కయంజాల్ లో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఐదవ రాష్ట్ర మహాసభ జరుగుతుందని ఈ మహాసభలను కార్మికులందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు మున్సిపల్ యూనియన్ రాష్ట్ర మహాసభలలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రెండు రోజులు చర్చించి కార్మికుల సమస్యలపై భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మున్సిపల్ యూనియన్ గౌరవాధ్యక్షులు రత్నం అధ్యక్షులు సుధాకర్ ప్రధాన కార్యదర్శి సురేష్ ఉపాధ్యక్షులు ప్రవీణ్, నరసింహ, అంజయ్య రామచందర్ శివ లక్ష్మమ్మ సాలమ్మ లతా తదితరులు పాల్గొన్నారు

# వేంపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో గురువారం వేంపల్లి గ్రామంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 38 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. డా. నవత, లోనవెల్లి మెడికల్ ఆఫీసర్, వారి బృందం 60 మంది రోగులను పరీక్షించి, బీపీ, షుగర్, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులకు చికిత్స అందించారు. ఈ కార్యక్రమాన్ని తూడూరు దత్తాత్రేయ ఆధ్వర్యంలో అధ్యాపకులు, ఇతరుల సహకారంతో విజయవంతంగా నిర్వహించారు.

# ఎమ్మార్వో కార్యాలయానికి ప్రింటర్ బహుకరణ



**మునగాల :-అక్షర విజేత :** మునగాల గ్రామానికి చెందిన దేవినేని సీతారామయ్య పెద్ద కుమారుడు దేవినేని నలంద శ్రీనివాస్ రిటైర్డ్ ఆర్మీ ఎయిర్ఫోర్స్ అధికారి 22 వేల రూపాయల విలువ చేసే కంప్యూటర్ ప్రింటర్ను స్థానిక ఎమ్మార్వో కార్యాలయానికి బహుకరించారు, ఇట్టి ప్రింటర్ను జాతీయ ఎయిర్ఫోర్స్ డే సందర్భంగా గురువారం దేవినేని సీతారామయ్య చిన్న కుమారుడు కోడలు దేవినేని తరుణ్ నళిని దంపతులు తహసిల్దార్ సరితకు అందజేశారు, కార్యాలయ అవసరాల నిమిత్తం ప్రింటర్ను అందజేసిన దేవినేని సీతారామయ్య కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా తహసిల్దార్ అభినందించారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ రామారావు, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాయరభీమా రెసిడెన్సిలో శ్రీ మఠం పీఠాధిపతుల ప్రత్యేక పూజలు



**అక్షర విజేత మంత్రాలయం :** మంత్రాలయం ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయంలోని శ్రీ రాయర భీమా రెసిడెన్సి లాడ్జీలో పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం మండల ఉపాధ్యక్షులు పులికుక్క రాఘవేంద్ర ఆహ్వానం మేరకు 16 రూములతో నూతనంగా నిర్మించిన లాడ్జీ వద్దకు చేరుకున్న ఆయనకు బాణా సంచా పేల్చి పూల మాల వేసి పుష్పాభిషేకంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు రాఘవేంద్రస్వామి చిత్ర పటానికి పండితుల వేద మంత్రాల మద్య విశేష పూజలు నిర్వహించి మంగళ హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ కుటుంబ సభ్యులతో కలిసి పీఠాధిపతులకు శాలువతో పూల మాల పళ్లు సమర్పణలో నమస్కరించుకున్నారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు కూడా లాడ్డీ యజమాని రాఘవేంద్రకు ఆయన కుటుంబ సభ్యులకు శాలువలతో ఫల మంత్రాక్షతలు అందజేసి ఆశీర్వదించారు. లాడ్జిలో భక్తులకు అసౌకర్యం కలగకుండా మెరుగైన సేవలు అందించి గుర్తింపు తెచ్చుకోవాలని ఆశిస్సులు అందించారు. ఆయన వెంట వైసిపి నాయకులు గ్రామ మాజీ ఉప గోర్కల్ కృష్ణస్వామి వాల్మీకి యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ట్రిడ్ కో లబ్ధిదారులు రుణాలు చెల్లించాలి

## చీఫ్ మేనేజర్ శ్రీనివాస్



**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం) :** బ్యాంకు రుణాల ద్వారా ప్లాట్లు పొందిన లబ్ధిదారులు వెంటనే ఆ రుణాలను చెల్లించాలని యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ జిఎం శ్రీనివాస్ కోరారు. తాడేపల్లిగూడెం పట్టణంలోని ట్రిడ్ కొ లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు చెల్లించాలంటూ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను కలిసి నెలవారి వాయిదాలు, పాత బకాయిలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాయిదాలు చెల్లించాల్సిందేనని ఆయన చెప్పారు. లబ్ధిదారులు మాట్లాడుతూ తమ రాబడిని బట్టి వాయిదాలు ఉండాలని లేదంటే భారీ మొత్తంలో వాయిదాలు చెల్లించాలంటే తమకు సాధ్యం కాదని అధికారులకు మొరపెట్టుకున్నారు. గత వైసిపి ప్రభుత్వం లో ఏమీ చెల్లించాల్సిన అవసరం లేదని చెప్పడంతో వాయిదాలు కట్టకుండా వదిలేశామని మళ్లీ వాయిదాలు కట్టమంటే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రదీప్ మాలిక్, సీనియర్ మేనేజర్ భాస్కరరావు, మేనేజర్ లోకేష్, చినబాబు, విజయ్, రామకృష్ణ, సీనియర్ ఆఫీస్ అసిస్టెంట్ లింగంపల్లి గాంధీ పాల్గొన్నారు.

# 69వ ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి క్రీడలు ముగింపు







**అక్షర విజేత ,గణపురం :** గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 69వ ఎస్ జి ఎఫ్ జోనల్ లెవెల్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ పీఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ చెల్పూర్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలువుల అశోక్ ఆధ్వర్యంలో ఎస్ జి ఎఫ్ జోనల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ మల్కాపురం సాంబరాజు సమక్షంలో మూడు మండలాల గణపురం, రేగొండ, గోరుకొత్తపల్లి జోనల్ స్థాయి క్రీడలు అండర్ 14,అండర్ 17 బాల,బాలికలకు వాలీబాల్, కోకో, కబడ్డీ క్రీడలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా డివైస్ ఎస్ ఓ చిర్ర రఘు, పేట టీఎస్ ప్రెసిడెంట్ సిరంగి రమేష్ , పేట టిఎస్ సెక్రటరీ గట్టికొప్పుల సురేష్ , జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ జైపాల్, జోనల్ సెక్రెటరీ విజిత మేడం,ప్రతాప్, సరిత, వ్యాయామ ఉపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జోనల్ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు షీల్డ్ తో పాటు మెడల్స్ కూడా అందించడం జరిగింది.జోనల్ స్థాయిలో గెలుపొంది సెలక్షన్ అయిన క్రీడాకారులు జిల్లా స్థాయిలో పాల్గొనడం జరుగుతుందని తెలియజేశారు.

# చిలకనగర్ డివిజన్లో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న భూ కబ్జాదారులు

## నేడు అక్రమదారుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ చేతిలో మోస పోయాం..

## పునరావాసం కింద ఇచ్చిన ఇళ్ల స్థలాలను చిలుకానగర్ కార్పొరేటర్ భర్త కబ్జా చేశాడు..

## ఉప్పల్ లో మాజీ నక్సల్స్ ఆవేదన..





**అక్షర విజేత, ఉప్పల్ చిలకనగర్ :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం చిల్కానగర్ డివిజన్ పరిధిలో భారీగా భూకబ్జాలు నాడు దొరలకు, పెత్తందారులకు వ్యతిరేకంగా తుపాకీ బట్టి నక్సలైట్లుగా ఉద్యమం చేశాం. ఎంతోమంది పేదలకు న్యాయం చేశాం.కానీ నేడు మహానగరంలో మాయగాడి చేతిలో మోసపోయి గోసబడుతున్నామని పలువురు మాజీ నక్సలైట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పలువురు మాజీ నక్సలైట్లకు ఉప్పల్ లోని హైకోర్టు కాలనీ సమీపంలో వెయ్యి గజాల ఇంటి స్థలాలను 2003లో తెదేపా గవర్నమెంట్ హెూం మంత్రి దేవేంద్ర గౌడ్ సమక్షంలో ఇవ్వడం జరిగింది.అప్పటినుంచి వారి స్వాధీనంలోనే ఇంటి స్థలాలు ఉన్నాయి. ఇటీవల చిలుకానగర్ కార్పొరేటర్ భర్త బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తమ ఇంటి స్థలాలను కబ్జా చేసి నిర్మాణాలను చేస్తూ తమను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తున్నట్లుగా ఆరోపించారు .భూకబ్జాదారుడు, ఆక్రమణదారుడైన బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తో తమకు ప్రాణాన్ని కూడా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి , ఇతర ప్రజాప్రతినిధులు స్పందించి తమకు న్యాయం చేసే విధంగా సహకరించాలనికోరుతున్నారు.తమ ప్లాట్ లను కబ్జా చేసి నిర్మాణాలు చేస్తున్న బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పై 420, ఇతర సెక్షన్ల కింద కేసులో నమోదు చేసి, వెంటనే అరెస్టు చేసి, తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల మోసంపై నిలదీయాలి




**జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు సిద్ధం వేణు :** అక్షర విజేత ఇల్లంతకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 22 నెలల్లో ప్రజలకు ఇవ్వాల్సిన ఆరు గ్యారెంటీల బాకీ కార్డును బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డితో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు సిద్ధం వేణుమాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావాలని దురుద్దేశ్యంతో 420 హామీలిచ్చి ప్రజలను మోసం చేసింది,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక 22 నెలల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కింది.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులకు రైతుబంధు ఎగ్గొట్టింది,రైతు భరోసా ద్వారా 4ఎకరాలు ఉన్న ఒక్కో రైతుకు 76వేలు ప్రభుత్వం బాకీ ఉంది,ప్రతి రైతుకు 2లక్షల రుణమాఫీ చేస్తామని మోసం చేసింది,రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం శఠగోపం పెట్టింది,గతంలో కేసీఆర్ ఉన్నప్పుడు నిర్వహించిన ఉద్యోగాలకే నియామక పత్రాలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంది నిరుద్యోగ భృతి ఇస్తామని ఇవ్వకుండా ఆగం చేస్తోంది,విద్యార్థినులకు స్కూటీ ఇస్తామని మోసం చేశారు,విద్యాభరోసా ద్వారా 5లక్షలు ఇస్తామని ఒక్క రూపాయి ఇవ్వలేదు,మహాలక్ష్మీ ద్వారా ప్రతి మహిలకు 2500 ఇస్తామన్నారు,రాష్ట్రంలోని ఒక్కో మహిళకు ప్రభుత్వం 55000 బాకీ ఉంది,ఆసరా పెన్షన్ 4000లు ఇస్తామని గతంలో ఉన్న రెండు వేల పెన్షన్ ఇస్తున్నారు,వికలాంగులకు 6000వేలు ఇస్తామని గతంలో ఉన్న 4వేల పెన్షన్ ఇస్తున్నారు,కళ్యాణలక్ష్మీ ద్వారా లక్షతో పాటు తులం బంగారం హామీ నెరవేర్చలేదు,గతంలో కేసీఆర్ ఉన్నన్ని రోజులు పదేళ్ల పాటు యూరియా కొరత లేకండే,ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో యూరియా కొరత ఏర్పడింది,స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలి,కాంగ్రెస్ కు ఓటు వేయొద్దు.కాంగ్రెస్ బాకీ కార్డును ఇంటింటికి అందజేస్తాం,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ప్రజలు నిలదీయాలి అని తెలిపారు,ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు చెరుకుపల్లి రాజిరెడ్డి, నాయకులు కేతిరెడ్డి వెంకటనర్సింహారెడ్డి,ఒగ్గు నర్సయ్య యాదవ్,కట్ట వెంకట్ రెడ్డి, ఉడుతల వెంకన్న,కముటము రాములు,బిల్లవేని పర్శరాం, సత్యనారాయణరెడ్డి,తడ్కపెల్లి భూమయ్య,సాదుల్, ర్యాగటి రమేష్,తిరుపతి రెడ్డి,ముత్తారెడ్డి,ఆరే కొమురయ్య, తుటి పరశురాం,పొన్నం పర్శరాం,సావనపెల్లి అనీల్,కేషవేని శ్రీనివాస్, పాశం రాజు,కళావతి,కొమ్ము కనకయ్య,ఏనుగుల బుచ్చిరెడ్డి, పట్నం శ్రీనివాస్, ఐలయ్యయాదవ్,ప్రశాంత్, మహంకాళి బాబు, దొమ్మాటి సునీల్,రాజేశం,బాలరాజు,భాస్కర్, శ్రీనివాస్,రాజారామ్, దొమ్మాటి శ్రీనివాస్,మొండయ్య,పోచమల్లు,సత్యం, గౌడుగు హరి,తదితరులు పాల్గొన్నారు.

# బీ ఆర్ ఎస్ ఉప ఎన్నికల ప్రచార జోరు







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఉప ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ నేతలు జోరు పెంచారు. ఎర్రగడ్డ డివిజన్ బాధ్యతలు చేపట్టిన ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఎన్నికల ప్రచారం కొనసాగించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను పంపిణీ చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యే సతీమణి సునీతను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ హయాంలో కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాలు హామీలు నెరవేర్చారని ఓటర్ల దృష్టికిం తీసుకువెళ్లారు. ఈ ఎన్నికల ప్రచారంలో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మల్కాజ్గిరి ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, ఎర్రగడ్డ డివిజన్ జనరల్ సెక్రెటరీ షరీఫ్ బాయ్, బీ ఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# కమర్షియల్ టాక్స్ వల్ల నష్టం వాటిల్లుతున్న మౌనం వహిస్తున్నా నాగారం మున్సిపాలిటీ

## అక్రమాల వెనకా మాజీ ప్రజా ప్రతినిధుల హస్తం ఉందా..

## నిబంధనలు పేదవారికెనా బడా బాబులకు వర్తించవా..





**అక్షర విజేత, కీసర నాగారం :** మేడ్చల్ జిల్లా కీసర మండలంనాగారం మున్సిపాలిటీ పరిధిలో అనేక అనధికార నిర్మాణాలు, మున్సిపాలిటీ కి వచ్చే ఆదాయానికి గండిపడే విధంగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నా,నాగారం మున్సిపాలిటీ కమిషనర్, టౌన్ ప్లాన్ విభాగం, ఫీల్డ్ అధికారులు అందరూ మౌనం వహిస్తుండడం ఆశ్చర్యనికి గురి చేస్తుంది. ఇప్పిటికే నాగారం మున్సిపాలిటీ కి ఆదాయం లేక చాలా వరకు మౌలిక వసతులు కల్పించలేని పరిస్థితి ఉంది. మరి ఆదాయం వచ్చే కమర్షియల్ కట్టడాలను ఆదమరుస్తున్నారు ఎందుకు? ఇలాంటి వాటి వెనకాల మాజీ ప్రజా ప్రతినిధులు ఉన్నారని,అందుకే నాగారం మున్సిపాలిటీ అధికారులు అటువైపు చూడడం లేదని మున్సిపాలిటీ ప్రజల అనుమానాలు నిజమనిపిస్తున్నాయి అని అంటున్నారు. ఇలాంటి అక్రమ నిర్మాణాల పై చర్యలు ఎప్పుడు తీసుకుంటారు. ఇలాంటి వాటికి ఏ విధంగా అడ్డుకట్ట వేస్తారు అని నాగారం మున్సిపాలిటీ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.నాగారం,దమ్మాయిగూడ మున్సిపాలిటీ లో సరిపోను ఆదాయం లేక మెయిన్ రోడ్డు అధ్వానా పరిస్థితి లో ఉన్న బాగుచేద్దామన్న పరిస్థితి లో లేకుండా ఉన్నప్పుడు మరి ఇలాంటీ వాటిని క్రమబద్ధీకరిస్తే ఆదాయం చేకూరవచ్చు అని నాగారం మున్సిపాలిటీ ప్రజల మనోగతం. ఇకనైనా మున్సిపాలిటీ అధికారులు పట్టించుకొని మరిన్నీ అక్రమాలు జరగకుండా చూడాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# సుప్రీంకోర్టు సీజేఐ గవాయ్‌పై దాడి ప్రజాస్వామ్య మనుగడకే ముప్పు



**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా చేగుంట మండల శీ లో ప్రెస్ మీట్ ద్వారా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ విలువలను అవమానపరిచే ఘోర సంఘటనగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడిని లిఎం ఆర్ పి ఎస్ టీ ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. సనాతన హిందూ ధర్మం పేరుతో ఒక మతోన్మాది అడ్వకేట్, సుప్రీంకోర్టు ప్రాంగణంలోనే సీజేఐ గవాయ్‌పై పాదరక్ష విసరడం అత్యంత దారుణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం వ్యక్తిగత దాడి కాకుండా దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ పునాదులపై జరిగిన దాడిగా ఆయన పేర్కొన్నారు.

**హిందూ మతోన్మాదులే వెనుక ఉన్నారు**

ఈ ఘటన వెనుక హిందూ మతోన్మాద శక్తుల హస్తం స్పష్టంగా కనిపిస్తోంది. సంఘ్ పరివార్ ఆశ్రయంతో బీజేపీ వీరిని పెంచిపోషిస్తోందని, సనాతన ధర్మాన్ని తామే కాపాడుతున్నామని చెప్పుకునే వీరు, రాజ్యాంగ విలువలను త్రొక్కేస్తున్నారని. ఇది దేశ ప్రజలకు సిగ్గుపడే విషయమన్నారు. గవాయ్‌పై దాడి అంటే రాజ్యాంగంపైనే దాడి సీజేఐ గవాయ్ రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉన్న న్యాయవేత్త. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తున్న ఆయనపై మతోన్మాదుల దాడి దళితులు, వెనుకబడిన వర్గాలపై ఉన్న ద్వేషానికి ప్రతీక. దేశ ప్రజాస్వామ్య పునాదులను కాపాడే ప్రతి భారత పౌరుడు దీనిపై స్పందించాలని ఎం ఆర్ పి ఎస్ టీ ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు ఈ ఘటనపై రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాన మంత్రి, హోం మంత్రి తక్షణమే స్పందించాలని మెదక్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస డిమాండ్ చేశారు"ఇది దేశ న్యాయవ్యవస్థను అవమానపరిచిన ఘోర ఘటన. నిందితుడిని ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించి కఠిన శిక్ష విధించాలి," అని అన్నారు. ఈ ఘటనపై భారత రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, హోం మంత్రి దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన తెలిపారు. మతోన్మాద శక్తుల కుట్రకు ప్రజలు అప్రమత్తం కావాలి దేశంలో మను ధర్మాన్ని తిరిగి స్థాపించాలన్న కాషాయ శక్తుల కుట్ర కొనసాగుతోంది. చాతుర్వర్ణ వ్యవస్థను బలపరచే ప్రయత్నాలు పెరుగుతున్నాయి. ఇది కొత్త భారత్ కాదు ౧ పాత మను రాజ్యం! రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు ఐక్యంగా నిలవాలి," మెదక్ జిల్లా ఎం ఆర్ పి ఎస్ టీ ఎస్ అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

# వెంకటాపూర్ జడ్పిటిసి పోరులో జనగాం రవి.....

## ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ప్రశంసలు.....

## ప్రజా సేవలో అగ్రగామి.. జనగాం రవి





**అక్షర విజేత,వెంకటాపూర్(రామప్ప) :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలో జనగాం రవి అంటే ఎంపిటిసి రవి అనే ఒక బ్రాండ్ గుర్తింపు ను 2006 తర్వాత మూడు టర్ములూ ఇతరులు మారిన ప్రజల నోటా ఎంపిటిసి రవి అనే పేరు జనగాం రవి కి సొంతం అయింది.నల్లగుంట గ్రామం లోని నిరుపేద కుటుంబం అయిన జనగాం పోషమ్మ రామస్వామి దంపతులకు జన్మించిన రవి కష్టపడి డిగ్రీ మరియు టిపిటి లో ఉత్తీర్ణతుడు అయ్యాడు.2006 లో ఎంపీటీసీ గెలిచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంపీటీసీ ల ఫోరం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గా చేయడం జరిగింది.గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు కష్టపడి ఎదిగాడు.శ్రమనే ఆయుధం గా భావించి రాజకీయం లో రాణించాడు.2006 నుంచి ఇప్పటి వరకు ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అందుబాటు వుంటున్నారు.2006 ఎంపిటిసి పదవి తో అప్పటి ఉమ్మడి వరంగల్ జిల్లా లో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నాడు.ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు లభించింది.ప్రజా సమస్యలను పరిష్కరించడంలో, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో ఎప్పుడూ చురుకైన పాత్ర పోషిస్తున్న రవి,ములుగు జిల్లా రాజకీయాల్లో కీలక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. ప్రజలతో మమేకమై పనిచేయడం,వారికి అందుబాటులో ఉండడం ఆయన రాజకీయ జీవన విధానం.ఉన్నత విద్యతో పాటు ఉన్నత మనసు కలిగిన ఆయన, నిజాయితీ,సేవా తపనతో ప్రజల హృదయాల్లో అచంచల స్థానం సంపాదించారు.రాజకీయ ప్రస్థానంలో మంచి పేరుతో పాటు ప్రజల్లో నమ్మకం సాధించిన వ్యక్తి గా ఎదిగాడు.తెలంగాణ ఉద్యమం లో తన వంతు గొంతు వినిపించినారు.2014,2019,2023 ఎన్నికలల్లో చురుగ్గా పాల్గొన్నాడు.2025 ఎన్నికల్లో జెడ్పీటీసీ గా పోటీ చేయడం కోసం ముందుకు వస్తున్నాడు.జెడ్పీటీసీ ఎన్నికల్లో జనగాం రవికి ప్రజల మద్దతు వెల్లువెత్తుతోంది. గ్రామాలన్నింటిలోనూ ఆయనకు విశేష ఆదరణ కనిపిస్తోంది.




# తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ స్ఫూర్తితో.....

## "బీసీ ఉద్యమాన్ని" ఉధృతం చేద్దాం.!

## బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి.

## బీసీ'లకు 42% రిజర్వేషన్ జీవో గాలిలో దీపం.!

## ఇది బీసీ'ల ఆత్మగౌరవ పోరాటం..!!

## అచ్చునూరి కిషన్ ముదిరాజ్

## మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు.

**అక్షర విజేత ములుగు ప్రతినిధి :** గురువారం రోజున ములుగు జిల్లా కేంద్రంలో'ని మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషినల్ అసోసియేషన్) జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ మాట్లాడుతూ..... బీసీలకు జీవో ద్వారా కాకుండా చట్టబద్ధత కల్పించాకే బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చిందని, కానీ ఇప్పుడెందుకు చట్టబద్ధత కల్పించడం లేదు అని ప్రశ్నించారు. బీసీ బిల్లు కు చట్టసభల్లో ఆమోదం తెలిపిన, గవర్నర్ వద్ద పెండింగ్లో ఉండగా జీవో ఎందుకు తెచ్చారని, ఇప్పుడు హైకోర్టు కూడా ఇదే ప్రశ్న అడుగుతుందని పేర్కొన్నారు.ఈ వ్యవహారం అంతా బీహార్ ఎన్నికల్లో గట్టెక్కెందుకు, తెలంగాణ బీసీ సమాజాన్ని మోసం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆడుతున్న డ్రామ అని అర్థం చేసుకోవచ్చును.బీసీ లకు 42% శాతం జీవో అనేది గాలిలో దీపమే అని, ఇది ఎన్ని రోజులు నిలకడగా ఉండదని, మహారాష్ట్ర పరిస్థితులే ఇక్కడ నెలకొట్టే దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నే పూర్తి బాధ్యత వహించి, ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి, బీసీ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని, బీసీ సమాజం పక్షాన డిమాండ్ చేయడం జరుగుతుందని అన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## ఏఐటియుసి నాయకుల డిమాండ్





**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం) :** పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. తాడేపల్లిగూడెం, పెంటపాడు మండల పరిధిలోని పంచాయతీల కార్మికులు వందమందికి పైగా బస్టాండ్ నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి నాయకత్వం వహించిన ఏఐటియుసి ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓ వి రాజు, కార్యదర్శి మండల పరిధి హరీష్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కలింగ లక్ష్మణ్ రావు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు తాడికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ పంచాయతీల పనిచేస్తున్న పారిశుధ్య, విద్యుత్ కార్మికులు డ్రైవర్లు ఔట్సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. వీరిలో చాలామందికి ఆరునెలలను నుండి ఏడాది వరకు వేతనాలు తీవ్ర ఇబ్బందులు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇంకా రాలేదని ఈఎస్ఐ పీఎఫ్ బండి సామాజిక భద్రత పథకాలు అమలు చేయడం లేదని, మాస్కులు బ్లౌజ్ కొబ్బరి నూనె వంటి మద్దతా పనికిరాదు అవసరమైన పనిముట్లు ఇవ్వడం లేదని అలాంటివి సెలవులు కూడా మంజూరు చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని లేనిచో రాష్ట్రస్థాయిలో దశలవారీగా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. అనంతరం రెవెన్యూ డివిజన్ కార్యాలయం డిప్యూటీ తాసిల్దార్ అనురాధ, పోతురాజులకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ప్రాంతీయ పంచాయతీ వర్కర్ యూనియన్ అధ్యక్షులు తాడేపల్లి సుబ్బరాజు, కార్యదర్శి సతీష్, కాటంరాజు, ముత్యం నాగరాజు పాల్గొన్నారు.

# దసరా దీపావళి పండుగ సందర్భంగా అమ్మకు చీరు కానుక

## కాప్రా డివిజన్లో ఏ సమస్యకైనా నేనున్నాను అని ముందుకు వస్తున్న రేగుల్ల సతీష్ రెడ్డి..



**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపల్ పరిధిలోని దసరా దీపావళి పండుగ సందర్భంగా కాప్రా లోని మహిళ సోదరీమణులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చీరలు అందజేసిన తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు రేగళ్ల సతీష్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అను నిత్యం ప్రజా సేవలో వుంటూ బి ఆర్ ఎస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మహిళ తెలంగాణ సీనియర్ ఉద్యమ నాయకురాలు షేర్ మణెమ్మ గారికి దసరా దీపావళి పండుగ సందర్భంగా చీరలు అందజేయడం జరిగింది అని ఆయన అన్నారు.

# కోటనందూరు కొట్టం పిహెచ్ సి నందు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సు..





**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు మరియు కొట్టంల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సూపర్ జివిస్టి సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సు గురువారం జరిగినది. ఈ సదస్సు ముఖ్య అతిథిగా మండల ఎంపీడీవో పి వెంకటనారాయణ హాజరయ్యారు. భారత ప్రభుత్వం2017 సంవత్సరంలో జీఎస్టీ అమలు చేసిన తర్వాత అత్యంత ముఖ్యమైన పన్ను సంస్కరణలో ఒకటైన జీఎస్టీ22బి09బి2025 తేదీ నుండి దేశవ్యాప్తంగా అమలు చేసింది. ఈ సంస్కరణ ప్రతి పౌరుడికి చేరేలా అవగాహన కల్పించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని ప్రారంభించడాని ఎంపీడీవో తెలిపారు. ఆరోగ్య రంగంలో కూడా వైద్య సేవలపై జీఎస్టీ తగ్గింపు ఉండుటవలన పేదలకు ప్రజా ఆరోగ్యముపై మరింత మేలు కలుగుతుందని ఎంపీడీవో తెలిపారు. అలాగే మండలం లో కొట్టం గ్రామములో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం జరిగినది. అనంతరం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి వెంకటనారాయణ, తాసిల్దార్ పివివి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి రాజా నాగేశ్వరరావు, డిపార్ట్మెంట్ అసిస్టెంట్ కమిషనర్( డి సి టి ఓ) ఎస్ టి(యప్ ఏసి), టీ మాధవి, డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్ మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణగా..నారీ శక్తి బ్లూ కోల్ట్స్



**అక్షర విజేత, చొప్పదండి :** చొప్పదండి పట్టణ స్థానిక పోలీస్ స్టేషన్లో నారీ శక్తి లో భాగంగా మహిళల భద్రత కోసం మహిళా బ్లూ కోల్ట్స్ స్పెషల్ పోలీస్ సిబ్బందిని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఉత్తర్వుల మేరకు ఏర్పాటు చేసినట్లు పట్టణఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ రెడ్డి మాట్లాడుతూ మహిళల పట్ల ఆకతాయిలను అరికట్టేందుకు ఈ టీం పని చేస్తున్నట్లు తెలిపారు ఏదైనా సమస్యలు ఎదురైతే వెంటనే 100 సమాచారం అందించాలన్నారు ప్రతిరోజు మండల వ్యాప్తంగా బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రత్యేకంగా పెట్రోలింగ్ నిర్వహిస్తామన్నారు మండల ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# జన సముద్రం లో జగన్అభిమానులమద్య ఉక్కిరిబిక్కిరి



**అక్షర విజేత గోపాలపట్నం::** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ సిపి అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జనసముద్రం లో తలమునకలయ్యారు, విశాఖ నర్సీపట్నం పర్యటనలలో భాగంగా జగన్ విశాఖ విమానాశ్రయం కు బుధవారం ఉదయం పదకొండు గంటలకు చేరుకున్నారు, విమానాశ్రయం నుండి రోడ్డు మార్గంలో బయలు దేరిన జగన్మోహన్ రెడ్డి కి అడుగడుగునా అభిమానులు కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారు, ఎన్ఎడి గోపాలపట్నం వేపగుంట పెందుర్తి ప్రాంతాల్లో వేచిఉన్న అభిమానులకు కార్యకర్తలకు అభివాదం చేస్తూ సాగిపోయారు, కాకాని నగర్ జంక్షన్ లొ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ సమితి సభ్యులు స్టీల్ ప్లాంట్ ను కాపాడాలంటూ జగన్ కు వినతి పత్రం అందజేశారు,దీంతొ స్పందించిన జగన్ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోవడమె ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు,నర్సీపట్నం పర్యటన తరువాత,విశాఖ కేజీహెచ్ లొ చికిత్స పొందుతున్న గిరిజన విద్యార్థినిలను పరామర్శించారు.

# చంద్రపూరీ ఎక్స్టెన్షన్ రోడ్ పనుల కోసం కలెక్టర్ ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే

### ఎట్టకేలకు చంద్ర పూరి ఎక్స్టెన్షన్ రోడ్డు పనులకు క్లియరెన్స్..





**అక్షరజేత,కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపల్ కాప్రా డివిజన్ పరిధిలోని చంద్రపురి ఎక్స్టెన్షన్ లో 24 లక్ష రూపాయల నిధులతో మంజూరు ఐన సీసీ రోడ్డు నీ ప్రభుత్వ స్థలం వుండడంతో ఎమ్మార్వో రోడ్డు పనులు ఆపడం జరిగింది.వెంటనే ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చోరువతో ఈ రోజు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ మనూ చౌదరి ఐఏఎస్ ని కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరిగింది.ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని త్వరలోనే రోడ్డు పనులను ప్రారంభిస్తానని అధికారులు తొందరగా పనులు పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, కాలనీ అధ్యక్షులు సంతోష్ , దామోదర్ , సురేష్ తదితరులు పాల్గున్నారు.

# ఏథర్ నుంచి నయా స్కూటర్లు



### ప్రారంభ ధర రూ.1.3 లక్షలు

ప్రముఖ ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీ సంస్థ ఏథర్..మరో రెండు మాడళ్లను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది. 2025 ఏథర్ 450 పేరుతో విడుదల చేసిన ఈ స్కూటర్లు రెండు రకాల్లో లభించనున్నాయి. వీటిలో ఏథర్ 450 ఎస్ మాడల్ ధర రూ.1,29,999 కాగా, 2.9 కిలోవాట్లా బ్యాటరీ కలిగిన 450 ఎక్స్ మాడల్ రూ.1,46,999, 3.7 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన 450 ఎక్స్ మాడల్ విలువ రూ.1,56, 999,450 అపెక్స్ మాడల్ ధర రూ.1,99,999 గా నిర్ణయించింది. ఈ ధరలు బెంగళూరు షోరూంనకు సంబంధించినవి. సింగిల్ చార్జింగ్‌తో 105 కిలోమీటర్ల నుంచి 161 కిలోమీటర్ల వరకు మైలేజీ ఇవ్వనున్నది. దేశవ్యాప్తంగా ఉన్న కంపెనీ రిటైల్ అవుట్‌లెట్లలో ఈ స్కూటర్ల కోసం బుకింగ్ చేసుకోవచ్చునని సూచించింది. ఈ స్కూటర్లపై ఎనిమిదేండ్లు లేదా 80 కిలోమీటర్ల వరకు వ్యారెంటీ కల్పిస్తున్నది.

ూటల్ భాగస్వాములు సురక్షితమైన ఆతిథ్యంపై ఉమ్మడి సెమినార్‌లు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తోంది.

# నేటి బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే



గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలలో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. అయితే ఈరోజు (డిసెంబర్ 5న) మాత్రం దేశంలో వీటి ధరల్లో పెద్దగా మార్పులేదు. ఈ క్రమంలో నేడు ఉదయం 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 78,860కు చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.72,300కు చేరింది. అదే సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 78,710కు చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ.72,150కు చేరుకుంది. అయితే రానున్న రోజుల్లో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంటున్నారు. ఇక వెండి ధరల విషయానికి వస్తే ఇవి కూడా నిలకడగా ఉన్నాయి. నేడు కిలో వెండి ధర రూ.91,500గా ఉంది.

**దేశంలోని ప్రధాన నగరాల్లో 22 క్యారెట్ గోల్డ్ రేట్, 24 క్యారెట్ గోల్డ్ రేట్**

చెన్నైలో రూ. 72,150 రూ. 78,710
ఢిల్లీలో రూ. 72,300 రూ. 78,860
కోల్‌కతాలో రూ. 72,150 రూ. 78,710
బెంగళూరులో రూ. 72,150 రూ. 78,710
హైదరాబాద్‌లో రూ. 72,150 రూ. 78,710
విజయవాడలో రూ. 72,150 రూ. 78,710
అయోధ్యలో రూ. 72,300 రూ. 78,860
ఆగ్రాలో రూ. 72,300 రూ. 78,860
ముంబైలో రూ. 72,150 రూ. 78,710
వడోదరలో రూ. 72,200 రూ. 78,760
కేరళలో రూ. 72,150 రూ. 78,710
పూణేలో రూ. 72,150 రూ. 78,710

**బంగారం స్వచ్ఛత తెలుసుకోవడం ఎలా?**

బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) ద్వారా హాల్ మార్కులు ఇస్తారు. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999, 23 క్యారెట్‌లపై 958, 22 క్యారెట్‌పై 916, 21 క్యారెట్‌పై 875, 18 క్యారెట్‌పై 750 అని రాసి ఉంటుంది. ఎక్కువగా బంగారాన్ని 22 క్యారెట్లలో విక్రయిస్తుండగా, కొందరు 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తున్నారు. 24 క్యారెట్ల బంగారం 99.9% స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారం దాదాపు 91 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారంలో 9% రాగి, వెండి, జింక్ వంటి ఇతర లోహాలను కలపడం ద్వారా ఆభరణాలను తయారు చేస్తారు.

**గమనిక:** పైన పేర్కొన్న బంగారం, వెండి ధరలు ఎప్పటికప్పుడూ మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే ముందు మళ్లీ రేట్లు తెలుసుకోవాలని సూచన. వీటిలో %+ూ, ఎజూ% వంటి ఇతర ఛార్జీలు కలిగి ఉండవు.

# స్మార్ట్‌సిటీపై ప్రభుత్వం శీతకన్ను




### భూములు సిద్ధంగా ఉన్నా పడని ముందడుగు

జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీ ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం మీనమేశాలు లెక్కిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం స్మార్ట్‌సిటీ ప్రాజెక్టును మంజూరు చేసినప్పటికీ పనులు చేపట్టడానికి పరిశ్రమల మంత్రిత్వ శాఖ ముందుకురావడం లేదు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే దీనికి అవసరమైన భూసేకరణ చేసినప్పటికీ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీకి సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేయడంలో విఫలమవుతున్నారు. ఎన్ఐసీడీపీ కింద కేంద్రం గతేడాది ఆగస్టులో జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీనీ ప్రాజెక్టును మంజూరు చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్-నాగపూర్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా మంజూరైన ఈ స్మార్ట్‌సిటీ మొదటి దశలో రూ. 2,361 కోట్లతో 3,245 ఎకరాల్లో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టుతో రూ.10 వేల కోట్ల పెట్టుబడులు, 1.74 లక్షల ఉద్యోగాలు లభించనున్నాయని అంచనా. ఆటోమొబైల్, రవాణా, ఎలక్ట్రికల్ విడిభాగాలు, మెటల్స్-నాన్ మెటాలిక్ మినరల్స్, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర పరిశ్రమలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రణాళికాబద్ధమైన పట్టణీకరణలో భాగంగా ప్లగ్ అండ్ ప్లే, వాక్ టూ వర్క్ విధానంలో ఈ స్మార్ట్‌సిటీలను అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్దేశించింది. అత్యాధునిక మౌలిక సదుపాయాల కల్పన ద్వారా భారీగా పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు సమతుల అభివృద్ధికి ఇది తోడ్పాటును అందించే అవకాశముంది. పీఎం గతిశక్తి నిబంధనల ప్రకారం ఇండస్ట్రియల్ ఇకోసిస్టం, స్కిల్డ్ వర్క్‌ఫోర్స్‌తో, విద్యా, వైద్య సదుపాయాలు, రవాణా వ్యవస్థతో కూడిన సమీకృత అభివృద్ధి, మంచినీరు, విద్యుత్, గ్యాస్, టెలికం, రోడ్డు, రైలు, ఎయిర్‌పోర్టు తదితరవాటి కనెక్టివిటీ, పర్యావరణానికి హాని కలుగని విధంగా వీటిని తీర్చిదిద్దాల్సివుంది.

**కేసీఆర్ హయాంలోనే భూసేకరణ..**

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జహీరాబాద్, న్యాలకల్, ఝురాసంఘం మండలాల పరిధిలో సుమారు 13,500 ఎకరాల్లో నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్-జహీరాబాద్(నిమ్జ్) కోసం సేకరించాలని నిర్ణయించగా, అందులో 10 వేల ఎకరాల భూసేకరణ పూర్తయింది. దీనికి పర్యావరణ అనుమతులు కూడా లభించాయి. ప్రస్తుతం కేంద్రం మంజూరు చేసిన ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీ కూడా ఈ ప్రాంతంలోనే ఉంది. సంగారెడ్డి జిల్లాలోని న్యాలకల్, ఝురాసంగం మండలాల్లోని 17 గ్రామాల్లో జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంతం కేంద్రంగా ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ నిర్మాణం చేయాలని నిర్ణయించారు. మొత్తం రెండు దశల్లో, దాదాపు 12,500 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు విస్తరించే విధంగా ప్రతిపాదనలున్నాయి. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్ మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్(ఎన్ఐసీడీఐటీ) ఫ్రేమ్ వర్‌లో భాగంగా.. 3,245 ఎకరాల్లో మొదటి దశలో పనులు ప్రారంభించాల్సి ఉంది.

**అనుకూలతలున్నా పడని ముందడుగు..**

ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ పూణె-మచిలీపట్నం జాతీయ రహదారికి(ఎన్‌హెచ్-65)కి రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. దీంతోపాటుగా నిజాంపేట్-బీదర్ రాష్ట్ర రహదారి(ఎస్‌హెచ్-16), జహీరాబాద్-బీదర్ రాష్ట్ర రహదారి(ఎస్‌హెచ్-14) సమీపంలోనే ఉన్నది. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుకు కేవలం 65 కిలోమీటర్లు, ప్రతిపాదిత రీజనల్ రింగ్‌రోడ్డుకు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీ పూర్తయితే సుమారు 1.74 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించడంతోపాటు పన్నుల రూపంలో ప్రభుత్వానికాదాయం సమకూరే అవకాశాలున్నాయి. అయినా ప్రభుత్వం దీనిపై ఉదాశీన వైఖరి ప్రదర్శిస్తున్నదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీకి అవసరమైన పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు అధికావర్గాలు చెబుతున్నాయి. ఇది ఎప్పటికి సాకారమవుతుందో వేచి చూడాల్సిందే.

# హైదరాబాద్‌లో స్టాండర్డ్ గ్లాస్ మరో యూనిట్

### రూ.130 కోట్లతో ఏర్పాటు చేస్తున్న సంస్థ



రాష్ట్రానికి చెందిన ప్రత్యేక ఇంజినీరింగ్ పరికరాల తయారీ సంస్థ స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్..హైదరాబాద్‌లో మరో ప్లాంట్‌ను నెలకొల్పబోతున్నది. ఇప్పటికే నగరం చుట్టు తొమ్మిది యూనిట్లు ఉండగా, రూ.130 కోట్ల పెట్టుబడితో పదో యూనిట్‌ను నెలకొల్పబోతున్నట్లు, వచ్చే ఏడాదిన్నరలోగా ఈ యూనిట్ అందుబాటులోకి రాబోతున్నట్లు కంపెనీ చైర్మన్ నాగేశ్వర్ రావు తెలిపారు. నగరానికి సమీపంలోని జిన్నారం వద్ద 36 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేయతలపెట్టిన ఈ యూనిట్‌లో ఆయిల్-గ్యాస్, పెట్రోకెమికల్స్, వంటనూనెలకు సంబంధించి రియక్టర్లను తయారు చేయనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం సంస్థ చేతిలో రూ.450 కోట్ల విలువైన ఆర్డర్లు ఉన్నాయని, వీటిని వచ్చే ఏడాదిలోగా సరఫరా చేయనున్నట్లు తెలిపారు. దేశీయంగా రియక్టర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ సరికొత్త ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు, వీటిని దేశవ్యాప్తంగా సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.540 కోట్లుగా ఉన్న టర్నోవర్, ప్రతియేటా రెండంకెల వృద్ధిని నమోదు చేసుకుంటున్నదని, ఇదే క్రమంలో వచ్చే ఐదేండ్లలో రూ.4 వేల కోట్ల టర్నోవర్ చేరుకునే అవకాశాలున్నాయన్నారు.

**సోమవారం నుంచి ఐపీవో..**

వచ్చే సోమవారం నుంచి ఐపీవోకి రాబోతున్నట్లు సంస్థ ప్రకటించింది. షేరు ధరల శ్రేణిని రూ.133 నుంచి రూ.140గా నిర్ణయించింది. రూ.10 ముఖ విలువ కలిగిన 1.42 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో విక్రయించనుండటంతో రూ.400 కోట్ల వరకు నిధులు సమకూరవచ్చునని తెలిపింది. ఈ నెల 6న ప్రారంభంకానున్న ఐపీవో 8న ముగియనున్నది. ఇన్వెస్టర్లు కనిసంగా 107 ఈక్విటీ షేర్లను బిడ్డింగ్ చేయాల్సివుంటుంది. ఇలా సేకరించిన నిధులను రుణాలను తిరిగి చెల్లింపులు జరపడానికి, వ్యాపార విస్తరణకోసం వినియోగించనున్నది.

# రుణాలు తీసుకోవడం గగనమే




### రిజర్వు బ్యాంక్ కొత్త నిబంధనలతో సామాన్యులకు తప్పని ఇబ్బందులు

సామాన్యులకు రిజర్వుబ్యాంక్ గట్టిషాకిచ్చింది. ఒకేసారి పలు బ్యాంకుల్లో వ్యక్తిగత రుణాలు తీసుకోవాలనుకునేవారికి సెంట్రల్ బ్యాంక్ పరిమితులు విధించింది. బ్యాంకులు విరివిగా రుణాలు మంజూరు చేస్తుండటంపై గతంలో ఆందోళన వ్యక్తంచేసిన సెంట్రల్ బ్యాంక్..వీరికి ముకుతాడువేయడానికి ఏకంగా నూతన మార్గదర్శకాలను విడుదల చేసింది. దీంతో ఈ నూతన సంవత్సరంలో తక్కువ వ్యవధిలో పలు బ్యాంకుల్లో ఎక్కువ సంఖ్యల్లో రుణాలు తీసుకోవడం ఇక కుదరకపోవచ్చు. ఈ నూతన నిబంధనలతో ఒకేసారి పలు బ్యాంకుల్లో రుణాలు తీసుకోవడం అంత సులభం కాదు. పలువురు ఖాతాదారులు తమ సంపాదనకు మించి రుణాలు తీసుకుంటున్నారని, తిరిగి చెల్లింపులు జరపడంలో విఫలంకావడంతో బ్యాంకుల్లో నిరర్థక ఆస్తులు పెరగడానికి ఇవే కారణమని గుర్తించిన ఆర్బీఐ, వీటికి చెక్ పెడుతూ నూతన మార్గదర్శకాలను రూపొందించి విడుదల చేసింది.

**ఇదీ సంగతి**

బ్యాంకులు తమ రుణ రికార్డులను ప్రతి పదిహేను రోజులకోసారి నివేదించాల్సి ఉండటమే ఇందుకు కారణం. గతంలో ఈ గడువు నెలరోజులుగా ఉండేది. రికార్డులు తరుచూ అప్‌డేట్ అవుతుండటం వల్ల రుణాలు తీసుకునేవారి విషయంలో ఎక్కువ తనిఖీలు జరిగే అవకాశాలుంటాయి. తద్వారా ఒకేసారి పలుచోట్ల రుణాలు తీసుకునేందుకు అవకాశం లేకపోవచ్చు. వ్యక్తిగత రుణాలు తీసుకొని ఎగ్గొట్టే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతుండటంతో బ్యాంకులను ఇప్పటికే హెచ్చరించిన ఆర్బీఐ..ఈ రుణాల మంజూరుకు చెక్‌పెట్టింది. గతేడాది ఆగస్టులోనే ఈ మార్గదర్శకాలను విడుదల చేసినప్పటికీ, జనవరి 1, 2025 నుంచి అమలులోకి తేవాలని స్పష్టంచేసింది. ప్రస్తుతం ఈ కఠిన నిబంధనలు అమలులోకి రావడంతో రుణాలు తీసుకోవడం కష్టతరంకానున్నది. వేరువేరు రుణాలకు సంబంధించి ఈఎంఐలు, ప్రతినెలలో వేర్వేరు తేదీల్లో చెల్లింపులు జరుపుతుంటారు..నెల రోజులకోసారి ఆర్థిక సంస్థలు తమ రుణ సమచారాన్ని వెల్లడించడం వల్ల, బకాయిలు తిరిగి చెల్లింపులు లేదా ఎగవేతల సమాచారాన్ని అందించడానికి 40 రోజుల వరకు సమయం అవుతున్నది%ౌ%ఈ నూతన మార్గదర్శకాలతో 15 రోజుల్లో రిపోర్టింగ్ చేయాల్సి ఉండటంతో ఈ ఆలస్యాలు భారీగా తగ్గనున్నాయని విశ్లేషకులు వెల్లడించారు. పలు బ్యాంకులు రుణాల మంజూరుపై ఎస్బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి గతంలోనే ఆందోళన వ్యక్తంచేశారు. సెంట్రల్ బ్యాంక్ తాజాగా విడుదల చేసిన మార్గదర్శకాలతో రుణాల తీసుకోకుండా అడ్డుకట్టవేయవచ్చునని చెప్పారు.

# మైక్రో ఎస్‌యూవీల్లో రారాజు టాటా పంచ్ ఇవీ డిటెయిల్స్




సాధారణంగా కార్ల తయారీలో, విక్రయంలోనూ మొదటి స్థానంలో నిలుస్తుంది మారుతి సుజుకి. చాలా కాలంగా అన్ని సెగ్మెంట్ల కార్ల విక్రయంలోనూ మారుతి సుజకి టాప్. 2024లో మాత్రం టాటా మోటార్స్ మైక్రో ఎస్‌యూవీ కారు టాటా పంచ్ అత్యధిక కార్లు విక్రయించిన రికార్డు నెలకొల్పింది. 2024లో కార్ల విక్రయాల్లో మారుతి సుజుకి వ్యాగన్‌ఆర్, మారుతి సుజుకి ఎర్టిగా, మారుతి సుజుకి బ్రెజా, హ్యుండాయ్ క్రెటా కార్ల కంటే టాప్‌లో నిలిచింది మైక్రో ఎస్‌యూవీ కారు టాటా పంచ్. టాటా పంచ్ ఇంటర్నల్ కంబుస్టన్ ఇంజిన్ (ఐసీఈ), ఎలక్ట్రిక్ వర్షన్ కార్లతో కలిపి 2023లో 1,50,182 కార్లు విక్రయిస్తే, 2024లో 34.52 శాతం వృద్ధితో 2,02,031 యూనిట్లు విక్రయించింది. టాటా పంచ్ తొలుత 2021 అక్టోబర్ నెలలో మార్కెట్లో ఆవిష్కరించారు. 2024 జనవరిలో టాటా పంచ్.ఈవీ కారు మార్కెట్లోకి రావడంతో టాటా పంచ్ బ్రాండ్‌గా తనదైన ముద్ర వేసుకున్నది. టాటా పంచ్ పెట్రోల్, సీఎన్జీ, ఎలక్ట్రిక్ అవతార్‌ల్లో లభిస్తుండటం వల్లే ఈ కారు ఎక్కువగా అమ్ముడవుతున్నది. సేఫ్టీ ఫీచర్లతో వస్తున్న టాటాపంచ్ కారుకు భారత్ ఎన్-క్యాప్, గ్లోబల్ ఎన్-క్యాప్ వద్ద 5-స్టార్ రేటింగ్ లభిస్తుంది. దీంతోపాటు అతి తక్కువ ధరకే లభించడం కూడా అత్యధికంగా పంచ్ కార్లు అమ్ముడు కావడానికి కారణం. టాటా పంచ్ ఐసీఈ కారు 1.2 లీటర్ల రెవట్రోన్ పెట్రోల్ ఇంజిన్ (గరిష్టంగా 88పీఎస్ విద్యుత్, 115 ఎన్ఎం టార్క్) విత్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ అండ్ 5-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్లలో లభిస్తుంది. సీఎన్జీ ఆప్షన్ (73 పీఎస్ విద్యుత్, 103 ఎన్ఎం టార్క్) విత్ 5- స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ ఆప్షన్‌లో అందుబాటులో ఉంది. టాటా పంచ్ సీఎన్జీ వేరియంట్ ట్విన్ సీఎన్జీ ట్యాంకులు కలిగి ఉంటుంది. టాటా పంచ్.ఈవీ కారు స్టాండర్డ్ వేరియంట్ (25కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ %-% సింగిల్ చార్జింగ్‌తో 315 కి.మీ దూరం ప్రయాణం, 60 కిలోవాట్ల విద్యుత్, 114 ఎన్ఎం టార్క్), లాంగ్ రేంజ్ వేరియంట్ (సింగిల్ చార్జింగ్‌తో 421 కి.మీ దూరం ప్రయాణం, 35కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్, 90కిలోవాట్ల విద్యుత్, 190 ఎన్ఎం టార్క్) వస్తున్నాయి. టాటా పంచ్ ఐసీఈ కారు ధర రూ.6.13 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.10.15 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకూ పలకుతుంది. టాటా పంచ్.ఈవీ కారు ధర రూ.9.99 లక్షల నుంచి (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.14.29 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకూ పలుకుతుంది.


## బోయింగ్ స్టార్‌లైనర్‌లో మళ్లీ ప్రయాణానికి సిద్ధం.. ప్రకటించిన సునీతా విలియమ్స్..!



అవకాశం వస్తే బోయింగ్ స్టార్ లైనర్‌లో మరోసారి ఐఎస్ఎస్‌కు ప్రయాణానికి సిద్ధంగా ఉన్నామని నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ ప్రకటించారు. స్టార్‌లైనర్ క్యాప్సూల్ గతేడాది జూన్‌లో ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కు వెళ్లి అక్కడే చిక్కుకుపోగా.. దాదాపు తొమ్మిది నెలల తర్వాత స్పేస్ఎక్స్ డ్రాగన్ క్యాప్సూల్ వారిద్దరిని భూమిపైకి తీసుకువచ్చింది. హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్ వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో సునీత విలియమ్స్, బుచ్ విల్మోర్, నిక్ హేగ్ మాట్లాడారు. మిషన్ విజయవంతం అయ్యేందుకు సహకరించిన నాసాకు ధన్యవాదాలు తెలిపింది. గతంలో తీసుకున్న ట్రైనింగ్ తమను ఐఎస్ఎస్‌కు తీసుకువెళ్లేలా సిద్ధం చేసిందని.. దేశవ్యాప్తంగా ఉన్న మిషన్ కంట్రోల్ బృందాలు తాము తిరిగి తమను భూమిపైకి తీసుకురావడం, పునరావాసం, కొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు ఎంతో సహకారం అందించారన్నారు. తాను భూమిపైకి వచ్చాక ఇప్పటికే మూడు మైళ్ల దూరం పరుగెత్తానన్నారు. స్పేస్ నుంచి భూమిపైకి వచ్చాక కొన్ని మార్పులు ఉంటాయని.. అందుకు తగినట్లుగా సర్దుబాట్లు అవసరమవుతాయన్నారు. తాను సాధారణ స్థితికి వచ్చేందుకు సహకరించిన ట్రైనర్స్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఐఎస్ఎస్‌లో ఉన్న సమయంలో తమ టాస్క్‌ల్లో భాగంగా ఎన్నో సైన్స్ ప్రయోగాలు చేపట్టామని, శిక్షణ పొందినట్లు పేర్కొన్నారు. స్టార్‌లైనర్‌కు చాలా సామర్థ్యం ఉందని, అది విజయవంతం కావాలని ఆమె కోరుకుంటున్నట్లు విలియమ్స్ తెలిపారు. బుచ్ విల్మోర్ మాట్లాడుతూ.. బోయింగ్ స్టార్‌లైనర్ క్యాప్సూల్‌లో తప్పులు ఉన్నాయని.. తాము ఎదుర్కొన్న సమస్యలన్నింటిని పరిష్కరించి.. విజయవంతం చేస్తామన్నారు. ఇదిలా ఉండగా.. సునీతా విలియమ్స్, విల్మోర్ ఇద్దరూ ఐఎస్ఎస్‌లో 286 రోజుల పాటు ఉండిపోయారు. షెడ్యూల్ చేసిన సమయం కంటే 278 రోజులు ఎక్కువ కావడం విశేషం. జూన్ 5న బోయింగ్ తొలి స్పేస్‌షిప్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్లారు. ఆ తర్వాత థ్రస్టర్స్ పని చేయకపోవడం, హీలియం లీక్ తదితర సాంకేతిక సమస్యలను ఎదుర్కొంది. దాంతో నాసా స్టార్‌లైనర్‌లో వారిని తీసుకురావడం చాలా ప్రమాదకరమని భావించింది. చివరకు స్పేస్ఎక్స్ సహాయం తీసుకువచ్చేందుకు నిర్ణయించింది. దాంతో ఇద్దరిని భూమిపైకి తీసుకురావడం ఆలస్యమైంది. వారం రోజుల అంతరిక్ష యాత్ర దాదాపు 286 రోజులు సాగింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పేస్ఎక్స్, ఎలోన్ మస్క్‌ని మిషన్‌ను త్వరగా పూర్తి చేయాలని కోరారు. మార్చి 18న ఫ్లోరిడా తీరంలో స్పేస్ఎక్స్ క్యాప్సూల్ వ్యోమగాములను భూమిపై విజయవంతంగా దింపింది.

## అన్వేషి అక్షర తపస్వి..

### నేడు కపిలవాయి లింగమూర్తి జయంతి



కలం బరువును మాత్రమే మోయగల శరీరం, సాహిత్య లోకాలన్నింటినీ తడిమి చూడగల క్రాంత దర్శిత్వం ఆయన సొంతం. ఆయన కలంలోంచి కళ్లు తెరిపించే కవిత్వం జాలువారింది. అబ్బుర పరచే పరిశోధనా గ్రంథాలు అవతరించాయి. ఒకటా రెండా శతాధికం! ఆ మహారచయితే డా. కపిలవాయి లింగమూర్తి (1928 2018). సాహిత్యంలోని క్లిష్టమైన ప్రక్రియలు అనగా చిత్రపది, బంధాలు, శబ్దపది, అలంకారాలు, యతులతో చమత్కారాలు వంటివి వీరిరచనలలో చాలా కనిపిస్తాయి. భాషాసముద్రపు లోతుల్లోకి దిగి తెలుగుపలుకుబడిపై ప్రత్యేకాధికారం పొందారు. ఉమ్మడిపాలమూరు జిల్లాలో విస్తృతంగా పర్యటించి మరుగునపడిన శాసనాలు, చరిత్ర, జానపదుల నోళ్లలో నానే అపూర్వమైన, విలువైన విషయాలను గ్రంథస్థం చేశారు. 'ఒక్క సిరా చుక్కలక్ష మెదళ్ళ కదలిక' అన్న కాళోజీ వాక్యంతో అన్వయిస్తే కపిలవాయి సృజించిన వేల అక్షరాలు ఎంతమంది మెదళ్లకు పదును పెట్టినవో. లింగమూర్తిగారు 1928 మార్చి 31న (ప్రభవ మాఘ శుద్ధనవమి నాడు) నాగర్‌కర్నూలు జిల్లా బలుమూరు మండలం జినుకుంట గ్రామంలో ఒక పండిత వంశంలో మాణిక్యాంబ, వెంకటాచలం దంపతుల గర్భశుక్తి ముక్తాఫలంగా జన్మించినారు. అమరాబాదులో మేనమామగారైన చేపూరు పెద్దలక్ష్మయ్యగారి దగ్గర పెరిగి విద్యాబుద్ధులు నేర్చి సంస్కృతాంధ్ర నిఘంటువులు, పురాణేతిహాసాలు, కావ్యనాటకాలు, జ్యోతిష్య, శ్రౌతాది శాస్త్రాలు నేర్చారు. వారు మొదలు కొంతకాలం స్వర్ణకార వృత్తిపని చేసి తర్వాత ఉద్యోగ జీవితంలోకి మారి అపూర్వమైన సాహిత్య సృజన చేశారు. నిత్య సాహితీ కృషీవలుడైన కపిలవాయి లింగమూర్తి 157దాకా గ్రంథాలు రాశారు. వీనిలో వివిధ ప్రక్రియలలో వెలువరించినవి 94. పరిష్కృత, సంపాదక, సంకలనాల రచనలు 63. ప్రక్రియలలో శతకాలు, కావ్యాలు, ఉదాహరణలు, సంకీర్తనలు, హరికథలు, వచనగేయ పద్యకృతులు 41. వచనరచనలలో ఆధ్యాత్మిక రచనలు, కథలు, నవలలు, నాటికలు, స్థలచరిత్రలు, జీవితచరిత్రలు, నిఘంటువులు, అనువాద రచనలు మొత్తం 53. లింగమూర్తిగారు వివిధ విషయాలపై వందలాదిగా వ్యాసాలు రాశారు. అవి అనేక ప్రముఖ పత్రికలలో ప్రచురింపబడ్డాయి. వానిలో సాహిత్య, ఆధ్యాత్మిక, చారిత్రక, పుస్తకపరిచయాలు, కవులపరిచయాలు, విశ్వకర్మ సాహిత్యవ్యాసాలు ఉన్నాయి. అవి ముద్రితాలు, అముద్రితాలు కలిపి 430 దాకా ఉంటాయి. వీరు చాలామంది రచయితల పుస్తకాలకు ముందుమాటలు, పీఠికలు, అభిప్రాయాలు రాసిపెట్టారు. చాలా పుస్తకాలు పరిష్కరించి వాటికి వివరమైన పీఠికలు రాశారు. అవి అన్నీ కలిపి 320 దాకా ఉంటాయి. ప్రచురించిన గ్రంథాలలో ఆర్యశతకము (చిత్రపది పదాల గారడి), దుర్గాభర్గ శతకము (అలంకార యతి లక్షణాలు), ఉమామహేశ్వరం హరికథ, సుబ్రహ్మణ్యోదాహరణము (పాలెంసుబ్బయ్య జీవితచరిత్ర), ప్రబోధ పటాహము (సామాజిక గేయాలు), శ్రీమత్ ప్రతాప గిరిఖండము (అమరబాదు స్థలచరిత్ర) కుటుంబ గీత (కుటుంబ నియంత్రణ ఆవశ్యకతను తెలిపే కావ్యం), భాగవత కథాతత్వము (పది భాగవతకథలకు వ్యవహారికమైన వివరణ), గీతాచతుష్టథం (భగవద్గీత, ఉత్తరగీత, ఉద్ధవగీత, భ్రమరగీతల సారాంశము), జీవుడు %-% దేవుడు (పురాణాలలోని సంఘటన లను నేటి సమాజానికి అన్వయిస్తూ రాసిన విశ్లేషాత్మక రచన), పాలమూరు జిల్లా దేవాలయాలు (జిల్లాలోని 300 ప్రాచీన, ఆధునికదేవాలయాల చరిత్ర), గురు గోవిందమాంబ చరిత్ర, ఉమ్మడి పాలమూరు కవిపండిత వంశాలు, యోగులు, ఉప్పునూతల కథ, ఆంధ్ర పూర్ణాచార్యులు (చారిత్రక నవల), పద్యకథా పరిమళం, కపిలవాయి కథానికలు, కావ్యగణపతి అష్టోత్తరము (కావ్యాలలోని 108 గణపతి స్తుతులకు వ్యాఖ్యానం), స్వర్ణశకలాలు (90 కావ్యాల్లోని స్వర్ణాభరణాలను గురించిన వివరణ), రుద్రాధ్యాయము (సామాజిక చారిత్రక వ్యాఖ్యానం) మాంగల్యశాస్త్రము (ప్రాచీన ఆభరణాల విశేషాలు, వివరాలు), హనుమచ్ఛహస్రము (హనుమంతుడి వేయినామాలకు వ్యాఖ్యానము), మా భగోట (సవివర కుటుంబ చరిత్ర), రాజరథం (నాటకం), పీఠికలు (330 పుస్తకాలకు వ్రాసినవి), పామర సస్కృతము (6000 పాలమూరు మాండలికాల సేకరణ), విశ్వ బ్రాహ్మణుల సంస్కృతీ అనుకరణము (కన్నడ నుండి అనువాద రచన) కొన్ని మాత్రమే. పరిష్కృత రచనలలో సాలగ్రామశాస్త్రము, (సాలగ్రామం పుట్టుక వాని భేదాలు, మహత్యము, పూజావిధానము వివరించిన రచన), యోగసక్తా పరిణయము, యయాతి చరిత్ర (అచ్చతెలుగుకావ్యం), ఆరు అముద్రిత శతకాలు, మనోబుద్ధిర్వివాదము, సంక్షిప్త ఆబ్దిక విధానము, శ్రీ మదాంధ్ర పూర్ణాచార్య ప్రభావము ముఖ్యమైనవి. కపిలవాయి ఏడుదశాబ్దాల సాహితీకృషికి గుర్తింపుగా పొట్టిశ్రీరాములు తెలుగువిశ్వవిద్యాలయం 13వ స్నాతకోత్సవంలో 30-08-2014న గౌరవ డీ.లిట్ సత్కృతిని అందించింది. ఆయన రాసిన శతాధిక గ్రంథాలలో కొన్నింటిని మాత్రం పరిచయం చేస్తాను. ఒక్కొక్క గ్రంథంపైన ఒక్కో పీహెచ్‌డీ చేయొచ్చు. తెలంగాణ పదకోశాల్లో 'పామర సంస్కృతం' విశిష్టమైంది. దశాబ్దాలపాటు పల్లెప్రజలతో మమేకమై ఈ పదాలను, జాతీయాలను, సామెతలను సేకరించారు. ఈ పదకోశ నిర్మాణానికి డా.కపిలవాయి లింగమూర్తిగారిని గడియారం రామకృష్ణశర్మ, వావిలాల గోపాలకష్ణయ్య ప్రోత్సహించారు. ఇక్కడ పామరులు అనగా జానపదులు. తెలంగాణ పల్లె ప్రజలు శిష్ట వ్యావహారిక పదాలని తమకు అనుగుణంగా మార్చుకొని మాట్లాడతారు. 'పామర సంస్కృతం అనగా పామరుడు తాను సంస్కరించుకున్న భాష అనే అర్థంలో ఈ పేరుంచా ను' అని లింగమూర్తి గారు పేర్కొన్నారు. పామర సంస్కృతంలో పదాలకు అర్థాలతో పాటు పద్యపాదాలు, పాటల పల్లవులు, నానార్థాలు, పర్యాయపదాలు, జాతీయాలు, సామెతలు, న్యాయాలు, పదవివరణ, రూపసాధన, పదవ్యుత్పత్తి, అన్యదేశ్యాలు అనుబంధంలో ఇచ్చినవాటిని స్థాలీపులాకన్యాయంగా పరిశీలించడం జరుగుతుంది. ఆయన రాసిన మరో అపూర్వ గ్రంథం మాంగళ్యశాస్త్రం. ఇది తాళపత్రాలలో వారి తాతగారి గ్రంథాలయంలో దొరికింది. మన ఆభరణాలు, వాటి చరిత్ర తెలుగువారి సొమ్ముల స్వరూపాలు, వివాహాభరణాల విశేషాలు వంటి అంశాలు ఇందులో ఉన్నాయి. ఇంకా ఇందులో మాంగళ్యాల వివిధ రూపాల గురించి, వీస్త్రీల కాలిమెట్టెలు, చేతిగాజుల గురించి కూడా సవివరంగా తెలిపారు. ఇక రెండవది సాలగ్రామం. ఇది వారి కుటుంబచరిత్ర. మా భగోటాకు సంక్షిప్తీకరణ. ఈ ఆత్మకథలో అటు స్వర్ణశిల్పంతోపాటు మరిన్ని విద్యలలో రాణించిన ఒక స్త్రీమూర్తి కనబడుతుంది. ఆమే మేడిపూరు గోవిందమ్మ. చిన్నతనంలో భర్త చనిపోవడంతో తండ్రి, అన్నల వద్ద స్వర్ణశిల్పంతో పాటు అన్నివిద్యలు నేర్చుకున్న ప్రతిభావంతురాలు. ఆమె లింగమూర్తిగారి తాతగారైన సింగవట్నానికి స్వర్ణశిల్పంలో శిక్షణ ఇచ్చింది. తోలుబొమ్మలాట ఆడేవారిలో ఉన్న చిత్రకారులతో పౌరాణిక చిత్రాలు గీయించి సింగవట్నానికి వాటిద్వారా చెక్కడం పనికి కావలసిన చిత్రలేఖనం నేర్పించింది. ఆ కాలంలో ఇటువంటి స్త్రీలు అరుదు. సాలగ్రామం చదివినప్పుడు ఆనాడు విశ్వకర్మలు ఉగాది, దసరా పండుగలను ఎలా జరుపుకునేవారో తెలుస్తుంది.

# 'గ్రోక్' చేయని కేసీఆర్ విశ్లేషణ



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గురించి నెటిజన్లు అడిగిన కొన్ని ప్రశ్నలకు ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్' ఇచ్చిన సమాధానాల వార్తలు గత వారాంతంలో వెలువడ్డాయి. నాయకుల గురించి, వారి శక్తి సామర్థ్యాల గురించి ప్రశ్నలకు మనుషులు తమ అభిప్రాయాలు తెలియజేయటం మనకు ఇంతవరకు తెలిసిన విషయం. ప్రపంచం అత్యాధునిక సాంకేతిక యుగంలోకి ప్రవేశిస్తున్న దశలో యంత్రాలు ఆ పని చేయటం ఒక కొత్త అనుభవం. విచిత్రమైన అనుభవం కూడా. కేసీఆర్ గురించి 'గ్రోక్' ఇచ్చిన వివరణలు ఇంతకాలం రికార్డులలో నమోదై, ప్రజలు కూడా మాట్లాడుకుంటున్నవే. అందుకు ఇప్పుడిది ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ధృవీకరణ అన్నమాట. అయితే, కేసీఆర్ నాయకత్వం గురించి ప్రజలు గాని, 'గ్రోక్' గాని శాస్త్రబద్ధంగా చేయని విశ్లేషణలు కొన్నున్నాయి. అవేమిటో చూద్దాం. బీఆర్ఎస్ పార్టీ స్థాపితమై 25 ఏండ్లు పూర్తవుతున్న వేళ ఈ నెల ఆఖరున వరంగల్‌లో రజతోత్సవ సభ జరుపుకోనున్నది. అటువంటి సందర్భాన్ని పురస్కరించుకొని పార్టీ గురించి, నాయకత్వం గురించి, పార్టీ ప్రభుత్వం గురించి చెప్పుకోవలసినవి అనేకం ఉంటాయి. అవన్నీ వర్తమానానికి, భవిష్యత్తుకు అవసరమైనవే గాక, గత చరిత్రలో భాగం కూడా కనుక. తెలంగాణ చరిత్ర, తెలుగు వారి చరిత్ర, దక్షిణాది చరిత్ర, భారతదేశ చరిత్ర, రాష్ట్రాల చరిత్ర, ఫెడరలిజం చరిత్ర, అభివృద్ధి సంక్షేమాల చరిత్ర, పరిపాలనా చరిత్రలతో పాటు నాయకత్వ చరిత్రలలో కూడా ఇవి భాగమవుతాయి. అవి ఏవి? ఏ విధంగా? అన్నది రజతోత్సవ సభలలోగా రాసుకోవటం సాధ్యం కానిది గనుక, ఆ పని ఆ తర్వాతనైనా జరగాలి. ప్రస్తుతానికి వస్తే, 'గ్రోక్' సమాధానాల వివరాలు ఏవైనప్పటికీ అవి ప్రధానంగా రెండు కోణాలను స్పృశించాయి. ఒకటి, యథాతథంగా కేసీఆర్ నాయకత్వం. రెండు, తన పరిపాలన. 'గ్రోక్' పేర్కొన్న వివిధ విషయాలన్నీ ఈ రెండింటిలోకి ఇమిడిపోతాయి. మొదట అనుకున్నట్టు పరిపాలన గురించిన వివరాలు రికార్డులలో నమోదైనవి, ప్రజలు మాట్లాడుకుంటున్నవి, దానితో పాటు ఇప్పుడు 'గ్రోక్' సమాధానాలలోనూ ప్రస్తావనకు వచ్చినవే అయినందున ఇక్కడ మళ్లీ రాయనవసరం లేదు. అయితే ఒకటి, ఈ తెలిసిన విషయాలైనా స్థూలంగా, చెదురుమదురుగా మాట్లాడుకుంటున్నవి, రికార్డులలో సబ్జెక్టుల వారీగా విడివిడిగా పేర్కొంటున్నవి మాత్రమే. వాటన్నింటిని ఒకచోట చేర్చి, ఒక పద్ధతి ప్రకారం విశ్లేషించి, సమగ్ర రూపం ఇచ్చే ప్రయత్నం ఇంకా జరగవలసి ఉన్నది. కేసీఆర్ నాయకత్వ విశ్లేషణ అన్నది కూడా ఇందులో భాగమైనదే. 'గ్రోక్' తన సమాధానాలలో ఆయన నాయకత్వం గురించి ఒకటి రెండు మాటలు ప్రశంసాపూర్వకంగా ప్రకటించింది. అవి ఈ విధంగా ఉన్నాయి. 'శూన్యం నుంచి రాజకీయ శక్తిని సృజించి, తెలంగాణను జాగృతం చేసి, ఉద్యమాన్ని నడిపించి, రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధి చేసి చూపించిన గొప్ప నాయకుడు. కేసీఆర్ ఈజ్ హిస్టరీ ఆఫ్ తెలంగాణ. రాజకీయాల్లో విశ్వసనీయతకు, నాయకత్వ లక్షణాలకు చిరునామాగా కేసీఆర్‌ను చెప్తాను. టీఆర్ఎస్ (బీఆర్ఎస్) నిర్మాణంలో, తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమాన్ని ముందుండి నడపడంలో, కేసీఆర్ అన్నీ తానై నిలిచారు. ఆయనకు దూరదృష్టి, పట్టుదల, దార్శనికత అపారంగా ఉన్నాయి'. పరిపాలన గురించిన మాటలు అనేకం ఉన్నప్పటికీ, ప్రస్తుతం చర్చిస్తున్నది నాయకత్వ కోణం గురించి మాత్రమే అయినందున, అందుగురించి 'గ్రోక్' అన్నదేమిటో పైన చూశాము. ఆ మాటలను గమనించినప్పుడు అందులోని ఒక్కొక్క సూక్ష్మమైన మాట వెనుక కనిపించేది చాలా ఉంటుంది. అదే సమయంలో, మొదట అనుకున్నట్లు, కేసీఆర్ నాయకత్వం గురించి 'గ్రోక్' చెప్పనివీ, ప్రజలు గుర్తించనివీ అయిన శాస్త్రీయమైన కోణాలు, విశ్లేషణలు కొన్ని ఉంటాయి. అవేమిటో ఇప్పుడు చూద్దాము. నాయకత్వానికి మొత్తం 12 కోణాలుంటాయి. అవేమిటో ముందు చెప్పుకొని, తర్వాత వివరాలలోకి వెళదాము. అదే క్రమంలో వాటిని కేసీఆర్‌కు వర్తింపజేసేందుకు ప్రయత్నిద్దాము. కోణాలనేవి, 1. విషయ అధ్యయనం, 2. ఆ అధ్యయనం ప్రకారం సిద్ధాంతీకరణ, 3.తనతో ఏకీభవించే ఒక చిన్న బృందాన్ని తొలి దశలో వెంట చేర్చుకోవటం, 4.భావజాల వ్యాప్తి, 5.పార్టీ నిర్మాణం, 6.ప్రజలను కదిలించటం, 7.కదులుతున్న ప్రజలను సంఘటితపరచటం, 8. ఉద్యమ నిర్వహణ, 9.ఉద్యమాన్ని విజయవంతం చేయటం, 10. ఉద్యమ దశ నాటి దార్శనికత ప్రకారం పరిపాలన. 11.ఓటమి ఎదురైనట్లయితే పునరుజ్జీ వం. 12.కొత్త తరం నాయకత్వ తయారీ. కేసీఆర్ ప్రయాణ క్రమాన్ని మొదటినుంచి గమనించినట్లయితే ఈ 12 కోణాలు కూడా మనకు అందులో కనిపిస్తాయి. వీటిని స్థూలదృష్టితో చూసినట్లయితే కొన్నింటి మధ్య తేడా తోచకపోవచ్చు. కానీ, సూక్ష్మదృష్టికి, ఆచరణాత్మకమైన దృష్టికి మాత్రం వాటి మధ్య తేడాలు స్పష్టంగా అర్థమవుతాయి. ఈ 12లో ప్రతి ఒక్కదానిని సమర్థవంతంగా, సక్రమంగా నాయకత్వం నిర్వహించగలిగితే మాత్రమే భవన నిర్మాణంలో ఇటుకలు ఒక్కొక్కటి సరిగా కుదురుకొని గోడ నిలిచే పద్ధతిలో ఉద్యమం తొలిదశ నుంచి చివరివరకు విజయవంతంగా సా గుతుంది. మధ్యలో ఏ ఒక్క ఇటుకను సరిగా పేర్చకున్నా నిర్మాణమంతా భంగపడినట్లుగానే ఉద్యమ విషయంలోనూ జరుగుతుం ది. ఈ పన్నెండు కూడా ఇంజిన్ వెనుక రైలు పెట్టెల వలె ఆటోమేటిక్‌గా సాగేవి కావు. ప్రతి ఒక్క దశను సమర్థవంతంగా నిర్వహిస్తేనే తర్వాత దశ సక్రమంగా ఏర్పాటై నిలిచి నడుస్తుంది. పై 12 కోణాలు, లేదా సూత్రాల ప్రకారం మొదటినుంచి చివరివరకు వ్యవహరించటంలోనే కేసీఆర్ నాయకత్వ అసాధారణ ప్రతిభ మనకు కనిపిస్తుంది. ఆ 12 సూత్రాలకు అనుగుణంగా ఆయన ఎప్పటికప్పుడు ఏమేమి చేస్తూ వచ్చారో ప్రత్యక్షంగా చూస్తూ వచ్చిన సన్నిహిత సహచరులు కొందరున్నారు. అదే ప్రణాళిక ప్రకారం వారు పూనుకొన్నట్లయితే, ఈ రజతోత్సవ కాలంలో ఈ సాధారణ చరిత్ర రచన సిద్ధించగలదు. మన దేశంలో అనేకానేక ఉద్యమాలు జరిగాయి. పలువిధాలైన లక్ష్యాలతో సాగాయి. స్వాతంత్ర్యానికి ముందు వలస పాలనకు, రాచరికాలకు వ్యతిరేకంగా. ఆ తర్వాత వేర్వేరు అంశాలపై. వీటన్నింటికి అనేకమంది నాయకులు కనిపిస్తారు. కాని ఈ మొత్తం 12 కోణాలు కూడా వ్యక్తిగత స్థాయిలో వర్తించేవారు కేసీఆర్ గాక మరెవరున్నారు, ఎందరున్నారు అంటే మాత్రం ఆలోచించవలసి వస్తుంది కొందరికి కొన్ని వర్తిస్తాయి. కానీ అన్నింటికి అన్నీ అంటే మాత్రం తప్పకుండా ఆలోచించవలసిన విషయమే. కాదంటే, అట్లా అనేవారు ఆ పేర్లను ముందుకు తేవటం ఉపయోగకరమవుతుంది. ఆ కోణాలన్నింటిని కేసీఆర్‌కు వర్తింపజేస్తూ వివరంగా రాయటం ఇక్కడ వీలయ్యేది కాదు. నా అతి పరిమిత జ్ఞానంతో నాకది సాధ్యమయ్యేదీ కాదు. అంతకుమించి, పైన అనుకున్నట్లు, ఆ పని చేయటం ఆయనకు మొదటినుంచి సన్నిహితులుగా ఉండి గమనించినవారికి మాత్రమే సాధ్యమయ్యే పని. అందువల్ల, మనకు తోచినంత వరకు, అది కూడా అతిక్లుప్తంగా చెప్పుకుందాం.

1. విషయ అధ్యయనం. ఇతరత్రా కూడా అధ్యయన శీలి అయిన కేసీఆర్, తెలంగాణ గురించిన చరిత్ర, ఆర్థికం, సమాజం, సంస్కృతి, రాజకీయం, భౌగోళికం, గత ప్రభుత్వాల పాలనలు, అన్యాయాలు, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాలతో పాటు ఇతర ఉద్యమాలు, పోరాటాలు, వనరులు, ప్రజల ఆకాంక్షలు, మనస్తత్వాలు, కాంగ్రెస్ సహా వివిధ పార్టీల పద్ధతులు, కేంద్ర విధానాలు మొదలైనవాటిపై నిరంతరం అధ్యయనం చేశారు. సుదీర్ఘ చర్చలు సాగించారు. ఆ పని ఇప్పటికీ చేస్తారు గాని ఇక్కడ చర్చిస్తున్నది ఉద్యమకాలం గురించి గనుక అందుకు పరిమితమవుతున్నాము. ఈ విధమైన సమగ్ర అధ్యయనం ఆయనకు తెలంగాణపై మరెవ్వరికీ లేని సమగ్ర అవగాహనను తెచ్చిపెట్టింది. ఆ తర్వాతి కాలానికంతా ఒక బలమైన బౌద్ధిక పునాదిగా పనిచేసింది.

2. సిద్ధాంతీకరణ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కావాలన్న భావన కేసీఆర్ కన్న ముందునుంచి ఉన్నదే. కాని గతకాలపు ఉద్యమాల బలాబలాలను, లోటుపాట్లను, వైఫల్యాలను, నాయకత్వాల కారణంగా వాటి రాజీలను అర్థం చేసుకోవటమన్నది మొదలు చేయవలసిన పని. వర్తమాన పరిస్థితులను పరిశీలించి అందుకు ఈ అవగాహనను, అనుభవాలను వర్తింపజేసి, అందుకు అనుగుణంగా సాగి ఉద్యమాన్ని విజయవంతం చేయటం ఎట్లాగన్న సిద్ధాంతీకరణ రెండవ పని. వ్యూహరచన గాని, ఆ తర్వాత అనుకూల-ప్రతికూల పరిస్థితులను బట్టి ఎత్తుగడలు గాని అందుకు అనుగుణంగా ఉంటాయి. ఎప్పుడైనా ఎత్తుగడలలో పరిస్థితులను బట్టి మార్పులుండవచ్చు గాని, వ్యూహం, సిద్ధాంతం స్థిరంగా ఉంటాయి.

3. ఏకీభావం గల చిన్న బృందం. కార్యాచరణ దిశగా అడుగులు ముందుకు పడేందుకు తొలి దశలో ఒక చిన్న సహచర బృందం వెంట నిలవటం అవసరం. అనేక మహా ఉద్యమాలు, పార్టీలు మొదట చిన్న బృందాలు గానే ఆరంభమై విస్తరించాయి. ఆ బృందంలో మేధావులు, కార్యాచరణ చేసేవారు, నమ్మకమైన సహచరుల వంటి వారుంటారు. ఉద్యమ సంస్థ, లేదా పార్టీ నిర్మాణంలో ఇది తొలి దశ.

4. భావజాల వ్యాప్తి. తెలంగాణ రాష్ట్ర ఉద్యమాలు అంతకుముందు జరిగినప్పటికీ 25-30 సంవత్సరాలు గడిచేసరికి పరిస్థితులు మా రాయి. ఆర్థిక, సామాజిక, రాజకీయపరంగా. సమస్యలను బట్టి కూడా. అట్లానే ఒక కొత్త తరం ఉనికిలోకి వచ్చింది. ఆలోచనలు మారా యి. నక్సలైట్ ఉద్యమం తెలంగాణను ఒక ఊపు ఊపిన వెనుక మందగించినా ఆ భావజాల ప్రభావాలు కొంత ఇంకా మిగిలి ఉన్నా యి. బీసీ, దళిత, మహిళా చైతన్యాలు కొత్తగా ముందుకొచ్చాయి. రైతాంగం, యువకుల సమస్యలు తీవ్రమయ్యాయి. తెలంగాణ రాష్ట్ర కోరిక గతం కన్న ఇంకా మారుమూలలకు, కొత్త వర్గాలలోకి వ్యాపించి బలపడింది. ఈ మార్పులన్నింటిని పరిగణనలోకి తీసుకుంటూ భావజాలాన్ని రూపొందించటం, దానిని ప్రజలలో వ్యాపింపజేయటం. ప్రత్యర్థుల భావజాలాన్ని, ప్రచారాలను ఎదుర్కొనటం. కొత్త కొత్త వర్గాలను తమ భావజాల పరిధిలోకి తేవటం. తెలంగాణ రాదేమోనన్న నిరాశలను పోగొట్టడం.

5. పార్టీ నిర్మాణం, నిర్మించటంలో భాగంగా వీలైనంత మందికి అవకాశాలు కల్పించటం, పార్టీని మారుమూలలకు తీసుకువెళ్లటం, కార్యకర్తలు, స్థానిక నాయకుల తయారీ.

6. ప్రజలను కదిలించటం వేర్వేరు పద్ధతులలో జరుగుతుంది. రాజకీయ ప్రసంగాలు, ఇతరత్రా ప్రచారాలు, కళారూపాలు, వేర్వేరు తరగతుల వారి సమస్యలను అజెండాపైకి తేవటం, వారిని ఉద్యమంలో భాగస్వాములను చేయటం వంటి మార్గాలలో. ఒకసారి కదిలిన ప్రజలు ఇతరులను కదిలించటం కూడా ఇందులో భాగమే. వారికి అటువంటి ప్రేరణ నాయకత్వం కలిగిస్తుంది. ప్రజలను కదిలించటం ఉద్యమాలలో నిరంతర ప్రక్రియ.

7. ప్రజలను కదిలించటం వేరు, కదిలిన వారిని సంఘటితపరచటం వేరు. అట్లా సంఘటితం కూడా ఐనప్పుడు వారు ప్రేక్షక, వీక్షక పాత్ర నుంచి కార్యాచరణ వైపుకు కదలుతారు. ఉద్యమంతో వారి బంధం స్థిరపడుతుంది. ఆసక్తికరం ఏమంటే, అటువంటి బంధం ఏర్పడినప్పుడు ఒక వేళ ఉద్యమం ఎప్పుడైనా దారి తప్పినట్లు తమ దృష్టికి తోస్తే వత్తిడి చేసి దారిన పెట్టజూశారు. సంఘటితత్వం ప్రభావాలు పలు విధాలుగా ఉంటాయి.


8. ఉద్యమ నిర్వహణ. ఇందులో ఉద్యమ లక్ష్యం చేరుకునేవరకు వ్యూహం, ఎత్తుగడలు, రాజీ పడకపోవటాలు, ఉద్యమం పట్లా, లక్ష్యం చేరుకోగలమనే నినాదం పట్లా ప్రజలకు నమ్మకం నిలిచి ఉండేట్లు చేసుకోవటం, ఎదురు దెబ్బలు తగిలినా పట్టు విడవక సాగటం, తెలంగాణ వ్యతిరేకులలో ఆందోళనలను పుట్టించి పెంచటం, వారి రకరకాల ఎత్తుగడలను చిత్తు చేయటం, వారెన్ని ప్రలోభాలు పెట్టినా లొంగకపోవటం, ప్రజలు ఎప్పుడైనా నిరుత్సాహ పడితే తిరిగి ఉత్సాహ పరచటం, ఎప్పటికప్పుడు ముందుకు నడిపిస్తూ వారి పట్టుదలను పెంచటం వంటి అనేకానేకం ఉద్యమ నిర్వహణలో భాగమవుతాయి. ఎప్పుడైనా అనుకోని పరిస్థితులు ఎదురైతే వాటినీ చాకచక్యంగా ఎదుర్కోవాలి.

9. ఉద్యమ విజయం. పైన పేర్కొన్నవన్నిటి విషయంలో నాయకత్వం సమర్థవంతంగా చేయటంపైన ఉద్యమ విజయం ఆధారపడి ఉంటుంది. అన్నీ చేసినా ఒక్కోసారి విజయం సమకూరకపోవచ్చు. పరిస్థితుల బట్టి. కాని విజయం కోసం మాత్రం ఈ మార్గాన్ని అనుసరించవలసి ఉంటుంది.

10. పరిపాలన. ఉద్యమ లక్ష్యాలకు అనుగుణంగా పాలన సాగించిన నాయకత్వమే, రాష్ట్రా న్ని అవి నెరవేరి రూపుతీసుకునే విధంగా అభివృద్ధి సంక్షేమాల మార్గంలో తీసుకువెళ్లగలదు. ఆ పని జరిగినట్లు లెక్కలేనన్ని రికార్డులు చెప్తూ, ప్రజలు మాట్లాడుకుంటుండగా ఇప్పుడు 'గ్రోక్' కూడా అదే అభిప్రాయాన్ని ప్రతిధ్వనిస్తున్నది.

11. పార్టీకి ఇప్పుడొక ఎదురుదెబ్బ తగిలింది. నాయకత్వానికి ఒక పరీక్ష ఎదురవుతున్నది. దానిని ఎదుర్కొనేందుకు తనలో, పార్టీలో స్పష్టంగా కనిపిస్తున్న ఆత్మవిశ్వాసంతో, ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణతో, నేర్చుకున్న పాఠాలతో నాయకత్వం సమాయత్తమవుతున్నది. ఒకసారి అది జరిగితే, పార్టీ ఆరంభం నుంచి ఇప్పుడు పునరుజ్జీవన దశ వరకు ఒక వలయం పూర్తయినట్లు. విజయవంతంగా పూర్తయినట్లు. అటువంటి విజయం యావత్తుగా కేసీఆర్ నాయకత్వానిది అవుతుంది. 12.కొత్తతరం నాయకత్వం. ఆ తయారీ భవిష్యత్తుకు సంబంధించినది. ఆ పని ఏ విధంగా జరుగుతున్నదో కనిపిస్తున్నదే. అనేక విషయాలు, సమస్యలు, లక్ష్యాలు, ఉద్యమాలు, నాయకత్వాలు, విజయాల గురిం చి మనం విన్నాము. కాని, మొదటినుంచి చివరివరకు పైన పేర్కొన్న మొత్తం 12 అంశాలనూ కలగలుపుతూ సాగిన నాయకత్వం ఏదీ దృష్టికి రాదు. ప్రత్యేకంగా గుర్తించవలసింది ఏమంటే, కొన్ని సైద్ధాంతిక పార్టీలు, సమష్టి నాయకత్వాలు, లేదా భారత స్వాతంత్ర్యోద్యమంలో వలె దశాబ్దాల పాటు సాగిన యాగంలో ఒక తరం తర్వాత మరొకటిగా వచ్చిన సందర్భాలలో ఈ 12 అంశాలలో కొన్నో, అన్నో కనిపించవచ్చు. కాని కేసీఆర్ విషయంలో, నాయకత్వ స్థాయిలో, ఇది యావత్తూ ఒంటి చేతిపైన జరిగింది. జరుగుతున్నది. ఇదీ ఆయన నాయకత్వం విశ్లేషణ.

# కాలేయ సమస్యలు వేధిస్తున్నాయా..?
# ఈ ఐదు డ్రింక్స్ ఇవాళ్టి నుంచే తాగడండి..!



ప్రస్తుత కాలంలో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. కాలేయం సమస్యలకు కేవలం ఆల్కహాల్ మాత్రమే కాదు. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లతో పాటు పలు సమస్యలు సైతం కారణమే. కాలేయ సమస్యలతో బతకడం చాలాకష్టం. ఆరోగ్యంగా ఉండేందుకు ఎప్పటికప్పుడు దాన్ని సహజంగానే డీటాక్స్ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం కూడా ముఖ్యమే. అయితే, సాధారణంగా ఆల్కహాల్ మాత్రమే కాలేయం దెబ్బతినడానికి కారణంగా భావిస్తారు. కానీ, వాస్తవానికి బయట వేయించిన జంక్ ఫుడ్‌లను ఎక్కువగా తీసుకుంటే.. మీ కాలేయంలో వ్యర్థాలు సైతం పేరుకుపోతాయి. కాలేయం కొంతవరకు తనను తాను శుభ్రపరచుకునే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. చర్మం దురద, ముదురు మూత్రం, ఎప్పుడూ అలసిపోయినట్లుగా అనిపించడం, వికారం, వాంతులు, కడుపులో నొప్పి.. వాపు, చర్మం పసుపు రంగులోకి మారడం తదితర లక్షణాలు కనిపిస్తే మీరు కాలేయ సమస్యలతో బాధపడుతున్నారని అర్థం. వాటిని విస్మరించడం వల్ల మీరు ప్రాణాంతక వ్యాధుల బారినపడే ప్రమాదం ఉన్నది.

**పుదీనా టీ..**

ప్రకారం.. పుదీనా టీ కాలేయానికి ప్రయోజనకరంగా ఉంటుంది. పుదీనా ఆకుల్లో మెంథాల్, మెంథోన్ వంటి ముఖ్యమైన నూనెలు పుష్కలంగా ఉంటాయి. జీర్ణక్రియకు కూడా సహాయపడతాయి. పుదీనా టీ తయారు చేయడానికి.. ఒక గిన్నెలో నీటిని మరిగించి, కొన్ని పుదీనా ఆకులు కలిపి కలపాలి. దాన్ని కొంతసేపు అలాగే ఉంచి.. రాత్రి పడుకునే అరగంట ముందు తాగాలి.

**పసుపు టీ**

పసుపు అనేది ఆయుర్వేదంలో శతాబ్దాలుగా ఉపయోగించే శక్తివంతమైన మసాలా. అలాంటి పరిస్థితిలో ప్రతిరోజూ పసుపు టీ తీసుకోవడంతో శరీరం, కాలేయాన్ని శుభ్రం చేసేందుకు చాలా సహాయపడుతుంది. దీన్ని తయారు చేయడానికి.. ఒక గ్లాసు వేడినీటిలో చిటికెడు పసుపు వేసి తేనె కలిపి తీసుకోవాలి.

**అల్లం నిమ్మకాయ టీ**

అల్లం, నిమ్మకాయ మిశ్రమం శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. శరీరాన్ని డీటాక్సిక్ చేయడంతో పాటు బరువు తగ్గించే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. ఈ మిశ్రమం వాపు నుంచి ఉపశమనం కలిగించడానికి.. జీవక్రియను పెంచడానికి, వ్యాధిని నివారించడానికి సహాయపడుతుంది. దాంతో తయారు చేయడానికి.. ఒక గ్లాస్ వేడినీటిలో సగం నిమ్మకాయ రసం, అల్లం ముక్కను జోడించి కలపాలి. అలాగే, 15 నిమిషాల్లో అలాగే ఉంచి.. వడగట్టి తాగాలి.

**మెంతి నీరు**

మెంతి నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల బరువు తగ్గడానికి సహాయపడుతుంది. జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది. ఇది ఫైబర్, యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటుంది. ఈ సులభంగా తయారు చేయగల డీటాక్స్ పానీయాన్ని తయారు చేయడానికి, ఒక గ్లాసు వేడినీటిలో ఒక టీస్పూన్ మెంతి పొడిని కలపాలి. దాన్ని 15 నిమిషాలు అలాగే ఉంచాలి. నీటిని ఒక కప్పులో వడకట్టి రోజుకు మూడుసార్లు తాగాలి.

**చమోమిలే టీ**

చమోమిలే టీ ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. ఒత్తిడిని తగ్గించడానికి, నిద్రను మెరుగుపరచడానికి సహాయపడే లక్షణాలు ఉంటాయి. ఇది నాడీ వ్యవస్థను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఇది వాపు కణజాలాలను శాంతపరుస్తుంది. ఈ టీని తయారు చేసుకునేందుకు ఒక గ్లాసు వేడినీటిలో ఒక టేబుల్ స్పూన్ చమోమిలే పువ్వులను కలపాలి. ఒక 10 నిమిషాలు మూతపెట్టి, ఆపై తాగాలి.

అక్షర విజేత



## భారతీయులకు థాయ్‌లాండ్ గుడ్‌న్యూస్..! పర్యాటకులకు మరికొద్దిరోజులు వీసా ఫ్రీ ఎంట్రీ..!



భారతీయ పర్యాటకులకు థాయ్‌లాండ్ శుభవార్త చెప్పింది. ఆ దేశంలో పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు కీలక నిర్ణయాన్ని తీసుకున్నది. ప్రభుత్వం వీసా ఫ్రీ ఎంట్రీ గడువును పొడిగించింది. భారతీయులకు మాత్రమే వీసా ఫ్రీ ఎంట్రీ పాలసీని నిరవధికంగా పొడిగించింది. గతంలో నవంబర్ 11 వరకు వీసా ఫ్రీ ఎంట్రీ గడువు ఇచ్చింది. ప్రస్తుతం మరో రెండునెలలు పొడిగించింది. దాంతో మరో రెండునెలల పాటు థాయ్‌లాండ్‌లోనే వీసా లేకుండా ఉండొచ్చు. టూరిజం అథారిటీ ఆఫ్ థాయ్‌లాండ్ జారీ చేసిన అడ్వైజరీ ప్రకారం.. భారతీయ పౌరులు వీసా లేకుండా 60 రోజుల పాటు థాయ్‌లాండ్‌లో ఉండవచ్చని పేర్కొంది. భారతీయ పౌరులు ఇంతకంటే ఎక్కువ సమయం ఉండాలనుకుంటే ఇమ్మిగ్రేషన్ కార్యాలయానికి వెళ్లి మరో 30 రోజుల గడువును పొడిగించు కోవచ్చని పేర్కొంది. ఇక థాయ్‌లాండ్‌లో ప్రముఖ బీచ్‌లు ఉన్నాయి. ఫై ఫై ఐలాండ్, ఫుకెట్, క్రాబీ, కోరల్ ఐలాండ్, పట్టాయా బీచ్‌లకు ప్రసిద్ధి. ఈ బీచ్‌లలో ఎంజాయ్ చేయొచ్చు. ప్రతి సంవత్సరం ప్రపంచం నలుమూలల నుంచి లక్షలాది మంది పర్యాటకులు ఈ బీచ్‌లకు వస్తుంటారు. అదే సమయంలో సన్‌సెట్ సైతం అద్భుతంగా ఉంటుంది. థాయ్‌లాండ్ బీచ్‌లతో పాటు చారిత్రక ఆలయాలు సైతం ఉన్నాయి. వాస్తు నిర్మాణాలకు ప్రసిద్ధి చెందిన అనేక దేవాలయాలు ఉన్నాయి. ఇందులో పట్టాయాలో ఉన్న 'సెంచరీ ఆఫ్ ట్రూత్', 'అయుతయ', 'వైట్ టెంపుల్', 'ది గ్రాండ్ ప్లేస్' ఉన్నాయి.

## ఈ పండ్లు మీకు ఎక్కడైనా కనిపించాయా..? విడిచిపెట్టకుండా తెచ్చుకుని తినండి.. ఎందుకంటే..?



సాధారణంగా చాలా మంది తమకు తెలిసిన పండ్లనే తరచూ తింటుంటారు. వాటిల్లో సీజనల్ పండ్లు కూడా ఉంటాయి. అయితే తెలియని పండ్లు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నా వాటి గురించి అంతగా పట్టించుకోరు. కానీ అవే అనేక లాభాలను అందిస్తాయి. అలాంటి పండ్లను తినకపోతే అనేక ఆరోగ్య ప్రయోజనాలను కోల్పోతారు. అలాంటి పండ్లలో మల్బెర్రీ పండ్లు కూడా ఒకటి. ఇవి మనకు చాలా చోట్ల లభిస్తున్నాయి. సూపర్ మార్కెట్లతోపాటు బయట పండ్ల దుకాణాల్లోనూ చిన్న చిన్న బాక్సుల్లో ఈ పండ్లను ఉంచి విక్రయిస్తున్నారు. ఇవి అంత తియ్యగా ఉండవు. కానీ రుచిగానే ఉంటాయి. ఈ పండ్లు అనేక పోషకాలను కలిగి ఉంటాయి. వీటిని పోషకాలకు నిలయంగా చెబుతుంటారు. ఈ పండ్లను తింటే పలు వ్యాధులను నయం చేసుకోవడమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**నొప్పులు, వాపులకు..**

మల్బెర్రీ పండ్లలో ఫ్లేవనాయిడ్స్, ఆంథోసయనిన్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులను, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్, డయాబెటిస్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ పండ్లలో ఉండే రెస్వెరెట్రాల్, ఆంథో సయనిన్స్ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటుంటే కీళ్లు, కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. శరీరంలోని వాపులు సైతం తగ్గిపోతాయి. మల్బెర్రీ పండ్లలో డీఎన్‌జే అనే ఓ సమ్మేళనం ఉంటుంది. దీని వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే పిండి పదార్థాలు గ్లూకోజ్ గా మారి రక్తంలో నెమ్మదిగా కలుస్తాయి. దీంతో షుగర్ లెవల్స్ పెరగకుండా ఉంటాయి. ఈ పండ్లను తినడం వల్ల ఇన్సులిన్‌ను శరీరం మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అందువల్ల డయాబెటిస్ ఉన్నవారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి.


**గుండె ఆరోగ్యానికి..**

మల్బెర్రీ పండ్లలో ఉండే అనేక పోషకాలు హృదయ సంబంధిత వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ పండ్లను తింటుంటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీంతో గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ పండ్లలో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. మల్బెర్రీ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా ఉంచుతుంది. చర్మం సురక్షితంగా ఉండేలా చూస్తుంది. మల్బెర్రీ పండ్లలో ఉండే ఐరన్ ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయ పడుతుంది. దీని వల్ల రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది.

**జీర్ణ వ్యవస్థకు..**

మల్బెర్రీ పండ్లలో విటమిన్లు కె, ఇ సైతం అధికంగా ఉంటాయి. విటమిన్ కె వల్ల గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డకడుతుంది. దీంతో రక్త స్రావం జరగకుండా ఆపవచ్చు. విటమిన్ ఇ యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. మల్బెర్రీ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మల్బెర్రీ పండ్లలో యాంటీ క్యాన్సర్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటుంటే క్యాన్సర్ కణాలు వృద్ధి చెందవు. దీనిపై సైంటిస్టులు అధ్యయనాలు కూడా నిర్వహిస్తున్నారు. ఇలా మల్బెర్రీ పండ్లను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు, కనుక ఇకపై మీకు ఈ పండ్లు కనిపిస్తే విడిచిపెట్టకుండా కొని తెచ్చుకుని తినం

# రంగుల రాజ్యానికి రారాజు కాపు రాజయ్య




శ్రావణమాసపు తొలివారపు వాన జల్లులతో తడిసిన మట్టివాసనతో 'ఎకోస్ ఆఫ్ ఫోక్ సోల్' పేరుతో కాపు రాజయ్య పెయింటింగ్ ప్రదర్శనలో ఆడబిడ్డలు అడవి నెమళ్లై కనిపిస్తున్నారు. ఈ చిత్ర ప్రదర్శన మాదాపూర్‌లోని స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో కొలువుదీరింది. తెలంగాణ భాషా సాంస్కృతిక డైరెక్టర్ మామిడి హరికృష్ణ, ఐఏఎస్ జయేష్ రంజన్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రదర్శనలో రాజయ్య బతుకమ్మ, బోనాల పెయింటింగులు చూసి భావోద్వేగానికి గురైన మిట్టపల్లి సురేందర్.. 'ఎంతటి అందాల మహరాణివే నీ చుట్టూ పూలన్ని చెలికత్తలే' అంటూ తన పాటను రాజయ్యకు అంకితమిస్తూ, 'ముందుగా వచ్చిన పువ్వుల దీపావళి ఈ రాజయ్య పెయింటింగులు' అంటూ ముగించాడు.

రాష్ట్రానికి రాజముద్ర వలె తెలంగాణ సంస్కృతికి రాజయ్య ముద్ర ఈ పెయింటింగ్‌లు అనడంలో అతిశయోక్తిలేదు. ఆ మధ్య ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ రీల్ వచ్చింది. బ్లౌజ్, చీరెల బార్డర్‌కు కాపు రాజయ్య బొమ్మలు.. ఆశ్చర్యపడ్డా! రాజయ్య గీసిన రంగురంగుల డిజైన్లతో రవికెలు, చీరెల డిజైన్లతో పల్లె మహిళల బొమ్మలు ఆధునిక స్త్రీల దుస్తులపై వాలి ఆశ్చర్యగొలిపాయి. అప్పటి-ఇప్పటి మహిళల మధ్య కాపు రాజయ్య ఒక వారధిగా ఉన్నట్లు తోచింది. వారి స్వస్థలం సిద్దిపేట. తెలుగురాష్ట్రాల్లో ఎములాడ రాజన్నను చిత్రించిన సిద్దిపేట రాజన్నను దైవ సమానంగా కొలిచే శిష్యులున్నారు. సిద్దిపేటలోని గ్రామీణ వృత్తికారులైన కంసాలి, వడ్రంగి, కుమ్మరి, చేనేత పనివారల్లోని హస్తకళా రూపాలను, జానపద వారసత్వంలోని గాఢతను అధ్యయనం చేసి బొమ్మలు గీసే రాజయ్యను.. ఎంతోమంది పట్టణానికి వచ్చి డబ్బు సంపాదించమని చెప్పినా రానని తిరస్కరించి సొంత ఊరిలోనే ఉండిపోయిన మహా మనిషి ఆయన.

'రిస్కీలైఫ్'కి జాతీయ పురస్కారం

నాలుగేళ్ల క్రితం ప్రముఖ డైరెక్టర్ శ్యాంబెనగల్‌ని ఇంటర్వ్యూ చేసినప్పుడు తెలంగాణ పల్లెల గురించి చెబుతూ.. సిద్దిపేటను ప్రత్యేకంగా ప్రస్తావించారు. దక్షిణ భారతదేశంలో సిద్దిపేట ప్రాంతంలోని అందమైన లాండ్‌స్కేప్ ఒక్క మైసూర్‌లో తప్ప ఎక్కడా లేదన్నాడు. రాజయ్య సిద్దిపేటను విడిచిరాకపోవడం ప్రకృతితో



మమేకమైన ఒక దివ్యమైన అనుబంధం ఏదో ఉండి ఉంటుంది. సిద్దిపేటలోని మార్వాడీ ఇళ్ల గోడలపై ఉండే 'నకాషీ' చిత్రాల ప్రేరణతో రాజయ్య తన చుట్టూ నివసిస్తున్న జానపదుల అమాయకత్వానికి, ఆచార వ్యవహారాలకు ముగ్ధులై వాటినే తన చిత్రాలకు వస్తువులుగా చేసుకున్నారు.

ఫోక్‌స్టైల్ విధానాన్ని ఆకళింపు చేసుకొని 'టెంపోరా' పద్ధతిలో 15 ఏండ్లపాటు వందలాది సీరిస్‌లు గీశారు. గీత కార్మికులు తాటిచెట్టు ఎక్కి కల్లు గీసే 'రిస్కీలైఫ్' చిత్రానికిగాను రాజయ్యకు జాతీయ అవార్డు లభించింది. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే చిత్రకళా సామ్రాజ్యానికి రారాజు అయిన రాజయ్య ఆధ్యాత్మిక చిత్రాలను సైతం గీశారు. 'నల్లమల కొండలు' అనే చిత్రంలో శేషుని నల్లమల కొండలాగ, తలపై తిరుమల క్షేత్రాన్ని, నడుముపై ఆహోబిల క్షేత్రాన్ని, తోకపై శ్రీశైలాన్ని చిత్రించారు. ఆ చిత్రాన్ని చూస్తే పరమ నాస్తికులు సైతం అప్రయత్నంగా 'నమో వేంకటేశాయ' అనక మానరు.

అచ్చమైన తెలుగు జానపద సృష్టి

రాజయ్య చిత్రకళా ధర్మం ఆధునికం, ఆబ్‌స్ట్రాక్ట్, సంప్రదాయం, జానపదం అనే నాలుగు పాదాలపై నడిచింది. మొదట 'వాష్' పద్ధతిలో ఆ తరువాత 'నకాషీ' స్టైల్‌లో అనంతరం 'టెంపరీ' తరహాలో చిత్రాలు గీసిన రాజయ్య బొమ్మలు ఒక పిక్టోరియల్ లాంగ్వేజ్. వీటికి సొంత పదకోశం, వాక్య నిర్మాణం ఉంది. కళాకారుడు కర్తాభావన లేకుండా తానే కళగా మారితే తప్ప బొమ్మల్లో ఇంత గాఢత, గంభీరాన్ని సాధించడం అసంభవం. వేములవాడ, కొమురవెల్లి, కోణార్క్, తిరుమల గుడులు, బుద్ధుని మహాభినిష్క్రమణ, తాంత్రిక, మార్మిక గీతల్లో గీసిన బొమ్మలు చూసి తరించాల్సిందే. అరుదైన కళామూర్తుల వరుసలోని వారు, అచ్చమైన తెలుగు జానపద సృష్టి కాపు రాజయ్య. బతుకమ్మ, బోనాలు, మొహర్రం, ఎల్లమ్మ జోగి లాంటి అచ్చమైన తెలంగాణ పండుగలే కాదు వీధి నాటకం, బుర్రకథ, శారదగాండ్లు లాంటి మరెన్నో తెలుగు కళా వారసత్వ సంపదలను భారతీయ కళా సీమకు మొదటగా పరిచయం చేశారు. అంతేకాదు సబ్బండ వర్ణాల కులవృత్తుల్లో జీవిత సౌందర్యాలను, ఆటుపోట్లను భారతీయ కళా చరిత్రలో దృశ్యబద్ధం చేసిందీ రాజయ్యే.

ఆ మాధుర్యాన్ని ఆస్వాదించండి

వీరు చేసిన కళా జీవన కృషికి తెలుగుజాతి చేతులెత్తి నమస్కరించాల్సిదే. సిద్దిపేట కళాభవన్ నుంచి సిటీ నడిబొడ్డుకు వచ్చిన ఈ ప్రదర్శనలో ఒక్కో పెయింటింగ్ ఒక్కో పువ్వువలే ఉండి మొత్తంగా ఈ ఎగ్జిబిషన్ కావురి హిల్స్ మీద నిండుగా పేర్చిన బతుకమ్మలా ఉంది. ఈ రోజే ఆఖరు. అద్భుతమైన, అరుదైన చిత్రాలను చూసి తరించే భాగ్యం కోల్పోకుండా వెళ్లి చూసిరండి. రంగుల్లో రంగరించిన జానపదుల జీవన మాధుర్యాన్ని ఒకసారి ఆస్వాదించి రండి..!

# పంటకు పెట్టుబడేది

**జిల్లా వ్యాప్తంగా 5.42 లక్షల మంది రైతులు..**

**రావాల్సినది రూ.624 కోట్లు**

**ఇప్పటి వరకు ఇచ్చింది 1.14 లక్షల మందికి**

**రూ.26.94 కోట్లు మాత్రమే..**

**గత యాసంగిలో తొలి రోజే రూ.43 కోట్లు రైతుల ఖాతాల్లో జమ**



యాసంగి సీజన్ రైతు బంధు సాయం కోసం రైతాంగం ఎదురు చూస్తున్నది. సీజన్ ఇప్పటికే ప్రారంభం కాగా కొత్త ప్రభుత్వం ఈ నెల 10 నుంచి పెట్టుబడి సాయం ఇవ్వడం షురూ చేసింది. కానీ.. అందరికీ డబ్బులు పడకపోవడంతో అన్నదాతలు నిరాశ చెందుతున్నారు. జిల్లాలో 5.42 లక్షల మంది రైతులకు రూ.624 కోట్ల పెట్టుబడి సాయం రావాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 1.14 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.26.94 కోట్లు మాత్రమే జమ అయ్యాయి. గత యాసంగిలో కేసీఆర్ ప్రభుత్వం తొలి రోజే 1.41 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.43 కోట్లు జమ చేయగా.. ఈ సారి పది రోజులైనా రూ.26కోట్లు మాత్రమే రైతుల అందాయి.

**పాత పద్ధతిలోనే పెట్టుబడి సాయం..**

పంట పెట్టుబడి కోసం కేసీఆర్ ప్రభుత్వం ప్రతి సీజన్‌లో ఎకరానికి 5 వేల రూపాయలు రైతులందరి ఖాతాల్లో జమ చేసిన విషయం తెలిసిందే. ఈ యాసంగి సీజన్‌కు కూడా రైతు బంధు ఇచ్చే ప్రయత్నం చేయగా, కాంగ్రెస్ నేతల ఫిర్యాదుతో ఎన్నికల కమిషన్ నిలిపివేసింది. అయితే.. తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.7500 చొప్పున ఏడాదికి రూ.15వేలు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు దాన్ని అమలు చేయడంలేదు. పాత పద్ధతిలోనే ఎకరానికి రూ.5వేలు ఇస్తున్నది. ఈ నెల 3న కొలువుదీరిన కాంగ్రెస్ సర్కారు ఈ నెల 10నుంచి రైతు బంధు ఇస్తామని చెప్పి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం ప్రారంభించింది. కానీ.. జిల్లా వ్యాప్తంగా 5,42,406 మంది రైతులకు రూ.624,14,84,629 పెట్టుబడి సాయం ఇవ్వాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 1,14,542 మంది రైతులకు రూ.26,94,65,516 మాత్రమే జమ చేసింది. ఒక గుంట జాగా నుంచి ప్రారంభం చేసి ఇప్పటి వరకు ఎకరం భూమి ఉన్న వారికి జమ చేసినట్లు తెలుస్తున్నది.

**గత యాసంగిలో తొలి రోజే రూ.43 కోట్లు..**

కేసీఆర్ ప్రభుత్వం గత యాసంగి సీజన్‌లో తొలి రోజే రూ.43కోట్లు రైతుల ఖాతాల్లో రైతు బంధు జమ చేయగా.. ఈ సారి పది రోజులైనా రూ.26కోట్లు మాత్రమే పడ్డాయి. అప్పుడు మొత్తం 1.41 లక్షల మందికి 86,531 ఎకరాలకు సంబంధించి రైతు బంధు ఇచ్చింది. ఇప్పుడు ఈ పది రోజుల్లో 1.14 లక్షల మందికి 52,500 ఎకరాలకు మాత్రమే పడ్డాయి. దాంతో గత యాసంగిలో బీఆర్ఎస్ ప్రభుత్వం జమ చేసిన రైతు బంధు కంటే ఈ సారి చాలా ఆలస్యంగా రైతుల ఖాతాల్లో జమ అవుతుండటంతో తమకు ఎప్పుడు వస్తాయోనని పెద్ద రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతుల ఖాతాల్లో రూ.26.94 కోట్లు జమ యాసంగి సీజన్‌కు సంబంధించి రైతు బంధు డబ్బును ప్రభుత్వం ఈ నెల 10నుంచి రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నది. జిల్లాలో 5,42,106 మంది రైతులకు పెట్టుబడి సాయం రావాల్సి ఉండగా ఇప్పటి వరకు 1,14,542 మంది ఖాతాల్లో రూ.26,94,65,516 జమ అయ్యాయి. మిగిలిన రైతులకు కూడా వేసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నది. గతంలో వేసిన విధంగానే ఈ సారి కూడా ఎకరానికి ఐదు వేల రూపాయల చొప్పున జమ అవుతున్నాయి.

**శ్రవణ్‌కుమార్, నల్లగొండ డీఏఓ**

**రైతు బంధు కోసం ఎదురుచూస్తున్న**

నేను ఐదెకరాల్లో పొలం పెట్టా. విత్తనాల కోసం కావాల్సిన డబ్బులు బయట తీసుకొచ్చినప్పటికీ ఇంకా నాటు వేసిన కూలోల్లకు ఇవ్వలేదు. దాంతోపాటు ఎరువులకు కూడా డబ్బులు కావాలి. రైతు బంధు వస్తదంటే దాని కోసమే ఎదురు చూస్తున్న. ఎప్పుడు సెల్లుకు మెసేజీ వస్తదేమోనని చూస్తున్న. డబ్బులు పడగానే ఎరువులు తీసుకొని రావాలి.


# తెలుగును తెలుగులో రాయలేమా?

మాతృ భాష.. అమ్మ భాష.. మదర్ టంగ్.. ఎలా చెప్పినా, ఏ భాషలో చెప్పినా సొంత భాష ప్రాధాన్యం ఉండి తీరుతుంది. తెలంగాణ తల్లి/ తెలుగు తల్లి అనగానే భావోద్విగ్నంగా ముడిపడతాం. పడాలి కూడా. భాసించేది భాష. అంటే వెలిగేది, వెలుగును పంచేది. అంటే నిజమైనవెలుగు గురించి చెప్పాలన్నా కాంతిమంతంగా వెలిగే భాష లేకపోతే సాధ్యం కాదన్నమాట.

**అందుకే మండే సూర్యుడి వెలుగును**
**సంకేతిస్తూ భాస్కరుడు అంటున్నాం.**
**మాట కూడా అంతటి సూర్యుడికి**

తక్కువేమీ కాదని భాష అంటున్నాం.మాట్లాడే భాష, రాసే భాష, మాండలిక భాష, ప్రామాణిక భాష, భాషా భేదాలు, భాషా భాగాలు, భాషా శాస్త్రం, భాషోత్పత్తి శాస్త్రం, మెదడు-భాష, భాష- ఆలోచనలు, భాష-సృజనాత్మకత, భాష- అభివృద్ధి%ొ% ఇవన్నీ చాలా లోతైన అంశాలు. ఏ కొద్ది మందికో తప్ప ఎవరికీ పట్టవు. భారతదేశంలో మాతృభాష పరిరక్షణలో తమిళుల స్ఫూర్తి, పట్టుదల ఇంకెవరికీ అబ్బలేదు. అది వారి రక్తంలో అణువణువునా ఉన్నది. మన రక్త పరీక్షలో లేదని తేలింది. ఇంకొన్నేళ్లకు తెలుగుభాష అంతరించిపోతుందని కొందరు అనవసరంగా భయపెడతారు. ఇంత ప్రామాణికమైన లిపి, వాడుక ఉన్న తెలుగు భాష అంతరించిపోదు. ప్రఖ్యాత భాషా శాస్త్రవేత్త భద్రిరాజు కృష్ణమూర్తి లాంటివారు 50 ఏండ్ల కిందటే అంచనా వేసినట్టు కనీసం చివర క్రియాపదం ఒంటికాలి మీద అయినా తెలుగు బతికి ఉంటుంది. 'ట్రైన్ లేట్‌గా వచ్చింది. బ్యాంక్ బ్యాలెన్స్ అయిపోయింది. డోర్ ఓపెన్ కాలేదు. కార్ స్పీడ్‌గా వెళ్లింది' ఇలా మనం రోజువారీ వ్యవహారంలో అద్భుతమైన తెలుగు మాట్లాడుతున్నామనుకుంటున్న తెలుగులో ముప్పాతిక భాగం తెలుగు కాదు. 'ట్రైన్ ఈజ్ లేట్. దేర్ ఈజ్ నో బ్యాలెన్స్. డోర్ ఈజ్ నాట్ ఓపెనింగ అని మాట్లాడితే బాధపడాలి కానీ-చివర క్రియా పదంలో అయినా తెలుగుభాష వాడుతున్నందుకు అసలు మనల్ని మనమే అభినందించుకోవాలి. ముప్పాతిక భాగం భాష చచ్చి, పాతిక భాగమే బతుకుతున్నదని బాధపడటం దండుగ. ఆ మాత్రం అయినా బతికిస్తున్నాం కదా అనుకుంటే పండుగ. తెలుగు భాషలో ఒత్తులు నేటితరానికి పెద్ద సమస్య. భాషా పండితులు, మేధావులు, శ్రేయోభిలాషులందరూ ఆలోచించి అసలు ఒత్తులే లేని తెలుగు భాషను ఆవిష్కరించడానికి ప్రయత్నించాలి. ఒత్తులు పలకలేని యాంకర్లను సానుభూతితో అర్థం చేసుకోవాలే గానీ, వారిని సంస్కరించడానికి ప్రయత్నించకూడదు. ఒత్తులు రాయలేనివారికి ప్రోత్సాహకాలు ఇవ్వాలి. పూర్తిగా ఇంగ్లిషులో రాయడంతో పోలిస్తే ఒత్తుల్లేకుండా అయినా తెలుగులో రాస్తున్నవారు దేవుళ్లతో సమానం. ఒత్తలేని జాతిని పొత్తిళ్లలో పెట్టుకొని కాపాడుకోవాలి.

'భావం ప్రధానం కానీ, భాష ప్రధానం కాదు' అన్న ఆధునికుల సిద్ధాంతాన్ని భాషా శాస్త్రవేత్తలు నిండు మనసుతో, నిర్మాణాత్మక దృష్టితో, వాస్తవ స్థితిగతుల నేపథ్యంలో అంగీకరించాలి. తెలుగు భాష అంతరించకపోవచ్చు కానీ, తెలుగు లిపి మాత్రం కచ్చితంగా అంతరించిపోయే ప్రమాదం ఉన్నది. దానికి మనమే కారణం. కానీ, మనం ఒప్పుకోం. సినిమా పాటలు విడుదల చేసినా.. భాష తెలుగే అయినా ఇంగ్లీషు లిపిలోనే ఉంటాయి. నెమ్మదిగా తెలుగు భాషను ఇంగ్లీషు లిపిలో రాయడం ఆచారం, పద్ధతి, ఫ్యాషన్‌గా అలవాటు చేశారు. మొన్నటిదాకా ఈ 'లిపి హత్యా' నేరాలు సినిమావారే చేసేవారు. ఇప్పుడు వారికి వాణిజ్య ప్రకటన లూ తోడయ్యాయి. 'మా తాజా కూరలే కొనండి' అన్న పిలుపును.. %మీఖ్ఝుయిఝ ఎబత్ఝుశ్రీవ ఎశీఝుఅఎఱ% అని ఇం గ్లిష్ లిపిలోనే అఘోరించాలి. పొరపాటున తెలుగు లిపి లో రాస్తే%ొ% పాత రాతియుగపు గుహల్లో చెకుముకి రాళ్ల ను రాజేసి వంట చేసుకునే ఆదిమ మానవులు అనుకుంటారన్న పరమ నాగరిక ఆలోచన అయినా ఉండి ఉండాలి! లేదా వెంటనే పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని జైల్లో పెడుతారన్న భయమైనా ఉండి ఉండాలి. మాయాబజార్లో పింగళి మాట 'పెళ్లి చేయమంటే కష్టం కానీబీ చెడగొట్టమంటే చిటికెలో పని' అన్నట్టు భాషను ఉద్ధరించాలంటే కష్టం కానీ, నాశనం చేయాలంటే చిటికెలో పని. రండి బాబు రండి! రండి తల్లీ రండి! తలా ఓ చెయ్ వేసి తెలుగు లిపిని నామరూపాల్లేకుండా చేద్దాం. తిలా పాపం తలా కడివెడు పంచుకుందాం. వారం, పది రోజుల వ్యవధిలో కొన్ని కోట్లమందిని ప్రభావితం చేయగల సినిమా అతి పెద్ద మాధ్యమం. మాస్ మీడియా. అలాంటి సినిమాల్లో ఏటికి ఎదురీదుతూ పట్టుమని నలుగురైనా తెలుగు భాషను, వ్యక్తీకరణను, సంస్కృతిని, మొత్తంగా తెలుగుతనాన్ని పట్టుకొని వేలాడుతున్నందుకు వారికి ప్రత్యేకంగా నమస్కరించాలి. ఏనాడో భాషా




శాస్త్రవేత్తలు లెక్కకట్టినట్టుగా%ొ% తెలుగు సినిమాల్లో ముప్పాతిక శాతం ఇంగ్లిషును విధిగా వాడాలి. అర్థం లేని ఆరు పాటల్లో అర్థమున్న రెండుపాటలైనా పూర్తిగా ఇంగ్లిషు భాషలోనే పెట్టాలి. దీనికి హాలీవుడ్‌కు వెళ్లాల్సిన పనే లేదు. మన వాళ్లెవరైనా, అందమైన తెలుగు రాయమంటే వణికిపోతారు కానీ, ఇంగ్లిషులో రాయమన్నా, పాడమన్నా అది మనకు వెన్నతో పెట్టిన మిథ్య. ఎలాగూ డిజిటల్ మీడియా అవసరాలు బాగా పెరిగాయి కాబట్టి పాటలకే కాకుండా మాటలకూ ఇంగ్లిష్ లిపిలో అక్షరాలు సినిమా మొత్తం వేయాలి. అసలు తెలుగు సినిమా మొత్తానికి ఇంగ్లిషు లిపిలో అక్షరాల్లేకపోతే సెన్సార్ వారు అనుమతించకూడదు. తెలుగు భాషను ఇంగ్లిషు లిపిలోకి దించుతున్న పుణ్య పురుషులకు ఉత్తమ %తీఝఅంశ్రీఱవతీఝఅశీఅ%/ లిప్యంతరీకరణ అవార్డులను ఇబ్బడి ముబ్బడిగా ఇవ్వాలి!

### మూడోరోజు స్టాక్ మార్కెట్ల పతనం

## 502.25 పాయింట్లు దిగజారిన సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్ల పతనం కొనసాగుతున్నది. యూఎస్ ఫెడ్ రిజర్వ్ త్వరలోనే వడ్డీ రేట్లపై నిర్ణయం ప్రకటించనున్నది. ఈ సారి వడ్డీ రేట్లలో కోత విధించవచ్చన్న ఊహాగానాలున్నాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటున్నారు. అదే సమయంలో రూపాయి పతనం కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో మార్కెట్‌లో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. మదుపరులు లాభాల స్వీకరణకు దిగుతుండడంతో మార్కెట్లన్నీ కుదేలవుతున్నాయి. బుధవారం వరుసగా మూడో రోజు మార్కెట్లు నష్టపోయాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 80,666.26 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికే సెన్సెక్స్ నష్టాల్లోకి జారుకున్నది. ఇంట్రాడేలో 80,868.02 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. 80,050.07 పాయింట్ల కనిష్ఠానికి చేరుకుంది. చివరకు 502.25 పాయింట్ల నష్టంతో 80,182.20 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 137.15 పాయింట్లు పతనమై.. 24,198.85 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,379 షేర్లు పురోగమించాయి. మరో 2,456 షేర్లు పతనం కాగా.. మరో 92 షేర్లు మారలేదు. ఇక సెక్టోరల్ ఫ్రంట్‌లో ఫార్మా ఒకశాతం పెరిగింది. ఆటో, ఎనర్జీ, పీఎస్‌యూ బ్యాంక్, మెటల్, మీడియా, రియాల్టీ 0.5 శాతం నుంచి 2 శాతం వరకు దిగజారాయి. నిఫ్టీలో ట్రెంట్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, సిప్లా, విప్రో, బజాజ్ ఆటో లాభాల్లో సాగగా.. టాటా మోటార్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, పవర్ గ్రిడ్ కార్ప్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎన్‌టీపీసీ నష్టపోయాయి. బీఎస్‌ఈలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 0.5 శాతం చొప్పున తగ్గాయి.

## స్కోడా కార్లు ప్రియం



స్కోడా కూడా వాహన ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఉత్పత్తి వ్యయంతోపాటు నిర్వహణ ఖర్చులు పెరగడం వల్లనే ధరలు పెంచాల్సి వచ్చిందని, ఈ నూతన ధరలు జనవరి 1 నుంచి అమలులోకి రానున్నట్లు పేర్కొంది. ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన కైలాక్ మాడల్ ఈ పెంపు నుంచి మినహాయింపునిచ్చింది. దీంతో కుషక్, స్లావియా, సూపర్బ్, కొడిక్యూ మాడళ్లు మరింత ప్రియంకానున్నాయి. అలాగే జీప్, సిట్రోయిన్ మాడళ్ల ధరలను కూడా 2 శాతం పెంచుతున్నట్లు స్టెల్లాంటిస్ పేర్కొంది.


### టాప్ మేనేజ్మెంట్ పేరిట డీప్ ఫేక్ వీడియోలు

## నమ్మొద్దని కస్టమర్లకు ఎస్బీఐ హెచ్చరికలు

బ్యాంకు మేనేజ్‌మెంట్‌కు చెందిన వ్యక్తులవి అంటూ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న డీప్ ఫేక్ వీడియోలను నమ్మొద్దని ఎస్బీఐ కస్టమర్లను హెచ్చరించింది. ఆయా వీడియోల్లో పేర్కొన్న పథకాలతో బ్యాంకుకు గానీ, బ్యాంకు అధికారులకు గానీ ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఫలానా పథకంలో పెట్టుబడి పెట్టాలంటూ సదరు వీడియోలో సలహాలు ఇస్తున్నారని, ఇటువంటి అసాధారణ, అవాస్తవమైన రాబడి ఇచ్చే హామీలను ఎస్బీఐ చేయబోనది పేర్కొంది. కనుక ఇటువంటి మోసపూరిత వీడియోల భారీన పడకుండా అప్రమత్తంగా ఉండాలంటూ 'ఎక్స్ (మాజీ ట్విట్టర్)' వేదికగా ఎస్బీఐ పోస్ట్ పెట్టింది. భారీ రిటర్నులు లభిస్తాయంటూ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా టాప్ మేనేజ్‌మెంట్ చెబుతున్నట్లు రూపొందించిన వీడియోలు సోషల్ మీడియా వేదికలపై హల్ చల్ చేస్తున్నాయి. దీనిపై స్పందించిన ఎస్బీఐ.. ఇవన్నీ నకిలీ వీడియోలని స్పష్టం చేస్తూ ఎక్స్ వేదికగా ప్రజలను అప్రమత్తం చేసింది.

### పోకో నుంచి మరో ఎంట్రీ లెవల్ స్మార్ట్

## ఫోన్ పోకో ఎం7 ప్రో 5జీ ఇవీ డిటెయిల్స్




ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ పోకో తన పోకో ఎం7 ప్రో 5జీ ఫోన్‌ను భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. దీని ధర రూ.13,999 పలుకుతుంది. అత్యంత అందుబాటు ధరలో ఉన్న స్మార్ట్ ఫోన్ ఇదే. 6.67 అంగుళాల ఫుల్ హెచ్డీం డిస్ ప్లే, మీడియాటెక్ డైమెన్సిటీ 7025 అల్ట్రా ఎస్వోసీ, 45వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5110 ఎంఏహెచ్ బ్యాటరీతో వస్తుంది. ఇందులో డ్యుయల్ రేర్ కెమెరా సెటప్ ఉంటుంది. పోకో ఎం7 ప్రో 5జీ ఫోన్ 6 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.13,999, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.15,999 పలుకుతుంది. ఆలివ్ ట్విలైట్, లావెండర్ ఫ్రాస్ట్, లునార్ డస్ట్ పవర్ బ్లాక్ రంగుల్లో లభిస్తుంది. ఫ్లిప్‌కార్ట్ ద్వారా ఈ నెల 20 నుంచి ఫోన్ల అమ్మకాలు ప్రారంభం అవుతాయి. 2160 హెర్ట్జ్ టచ్ శాంప్లింగ్ రేటు, 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.67-అంగుళాల ఫుల్ హెచ్డీం డిస్ ప్లే కలిగి ఉంటది. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 5 ప్రొటెక్షన్ స్క్రీనింగ్ ఉంటుంది. 2100 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో వస్తోంది. మీడియాటెక్ డైమెన్సిటీ 7025 అల్ట్రా ఎస్వోసీ ప్రాసెసర్‌తో పని చేస్తుంది. ఆండ్రాయిడ్ 14 బేస్డ్ హైపర్ ఓఎస్ ఔటాఫ్ బాక్స్ వర్షన్‌పై పని చేస్తుంది. రెండేండ్ల పాటు ఆండ్రాయిడ్ ఓఎస్ అప్‌డేట్స్, నాలుగేండ్లు సెక్యూరిటీ అప్‌డేట్స్ అందిస్తామని పోకో తెలిపింది. 50-మెగా పిక్సెల్ సోనీ ల్వెతియా ఎల్వైటీ 600 ప్రైమరీ సెన్సర్, 2-మెగా పిక్సెల్ మాక్రో సెన్సర్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 20-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. సెక్యూరిటీ కోసం ఇన్-డిస్ ప్లే ఫింగర్ ప్రింట్ స్కానర్, 5జీ, డ్యుయల్ బాండ్ వై-ఫై కనెక్టివిటీ కలిగి ఉంటుంది.

# మార్కెట్లకు ఫెడ్ గుబులు



### అమ్మకాల ఒత్తిడిలో మదుపరులు
### 81వేల దిగువకు సెన్సెక్స్
### 1,064 పాయింట్లు డౌన్
### 332 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ

దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ వరుస నష్టాల్లోకి జారుకున్నాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ద్రవ్యసమీక్ష నేపథ్యంలో మదుపరులు ఆచితూచి స్పందిస్తున్నారు. అయితే మెజారిటీ ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణ వైపే మొగ్గు చూపుతున్నారు. దీంతో మంగళవారం సూచీలకు భారీ నష్టాలు తప్పలేదు. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,064.12 పాయింట్లు లేదా 1.30 శాతం క్షీణించి 81వేల మార్కుకు దిగువన 80,684.45 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలోనైతే 1,136.37 పాయింట్లు పతనమైంది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 332.25 పాయింట్లు లేదా 1.35 శాతం పడిపోయి 24,336 వద్ద నిలిచింది. సోమవారం కూడా సెన్సెక్స్ 384.55 పాయింట్లు, నిఫ్టీ 100.05 పాయింట్లు దిగజారిన విషయం తెలిసిందే.

**ఊగిసలాటలో...**

క్రయవిక్రయాల నడుమ మదుపరులు ఊగిసలాటకు లోనయ్యారు. దీని వెనుకున్న కారణాలను విశ్లేషిస్తే.. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ జపాన్, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌లు ద్రవ్యసమీక్షలు చేసి వడ్డీరేట్లపై నిర్ణయాలను ప్రకటించబోతున్నాయి. దీంతో స్టాక్, బాండ్ మార్కెట్లతోపాటు పెట్టుబడి తీరుతెన్నులు ప్రభావితం కానున్నాయి. గతంలో వడ్డీరేట్లను తగ్గించినప్పటికీ.. ద్రవ్యోల్బణం అదుపే లక్ష్యంగా ఇకపై వడ్డీరేట్లను ఫెడ్ రిజర్వ్ పెంచవచ్చన్న అంచనాలు మదుపరులను భయపెడుతున్నాయి. కాగా, జపాన్, ఇంగ్లాండ్ బ్యాంకులు ఇప్పుడున్న వడ్డీరేట్లనే కొనసాగించే వీలుందంటున్నారు. మరోవైపు భారతీయ క్యాపిటల్ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత మదుపరులు అదేపనిగా పెట్టుబడులను వెనక్కి తీసుకుంటుండటం, అంతర్జాతీయంగా మెజారిటీ స్టాక్ మార్కెట్లు నష్టాల్లోనే కదలాడటం కూడా దెబ్బతీసింది. ఉదయం ఆరంభం నుంచే మార్కెట్లు నష్టాల్లో కదలాడాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ వంటి ప్రధాన షేర్లు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. టెలికం సూచీ అత్యధికంగా 2.18 శాతం పడిపోయింది.

**5 లక్షల కోట్లు ఆవిరి...**

స్టాక్ మార్కెట్ నష్టాలతో ఈ ఒక్కరోజే లక్షల కోట్ల రూపాయల్లో దేశ, విదేశీ మదుపరుల సంపద హరించుకుపోయింది. బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.4,92,644.06 కోట్లు తగ్గి రూ.4,55, 13,913.24 కోట్లకు క్షీణించింది. రెండు రోజుల్లో సుమారు 6 లక్షల కోట్లు ఆవిరైంది.

**నష్టాలకు ప్రధాన కారణాలు**

**సెంట్రల్ బ్యాంకుల ద్రవ్యసమీక్ష నిర్ణయాలపై భయాలు**

**లాభాల స్వీకరణలో మదుపరులు**

**తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు**

**అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూలతలు**

**ప్రధాన షేర్లలో అమ్మకాల ఒత్తిడి**

# అంబుజాలోకి సంఘీ, పెన్నా

### విలీనం చేయనున్న అదానీ గ్రూప్
### ఏకం కానున్న సిమెంట్ తయారీ సంస్థలు


అదానీ గ్రూప్‌నకు చెందిన అంబుజా సిమెంట్స్‌లో సంఘీ ఇండస్ట్రీస్, పెన్నా సిమెంట్ విలీనం కానున్నాయి. గత ఏడాది డిసెంబర్‌లో సంఘీ, ఈ ఏడాది ఆగస్టులో పెన్నాలను గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ సొంతం చేసుకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సిమెంట్ తయారీ కార్యకలాపాలను ఒక్కచోటికి చేర్చాలని గ్రూప్ భావిస్తున్నది. ఇందులో భాగంగానే ఈ మూడు సిమెంట్ తయారీ సంస్థలను కలిపేయాలన్న నిర్ణయానికి వచ్చింది. షేర్‌హోల్డర్లు, రెగ్యులేటర్ల అనుమతుల దృష్ట్యా 9 నుంచి 12 నెలల్లో ఈ విలీన ప్రక్రియ పూర్తికాగలదన్న ఆశాభావాన్ని అదానీ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి.

**విలీనం ఇలా..**

ప్రస్తుతం అంబుజా సిమెంట్స్‌కు సౌరాష్ట్ర కేంద్రంగా నడుస్తున్న సంఘీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఎస్ఐఎల్), ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పెన్నా సిమెంట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (పీసీఐఎల్)లు అనుబంధ సంస్థలుగా ఉన్నాయి. దీంతో వీటిని తమలో విలీనం చేసుకునేందుకు వేర్వేరు పథకాలను ప్రకటించనున్నామని అంబుజా వర్గాలు చెప్తున్నాయి. తాజాగా జరిగిన సమావేశంలో అంబుజా సిమెంట్ బోర్డు కూడా ఈ స్కీములకు ఆమోదం తెలిపింది. కాగా, సంఘీ పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో అంబుజాకు 58.08 శాతం వాటా ఉన్నది. దీని ప్రకారం అర్హులైన సంఘీ షేర్‌హోల్డర్లకు రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతీ 100 ఎస్ఐఎల్ ఈక్విటీ షేర్లకుగాను.. రూ.2 ముఖ విలువ కలిగిన 12 ఈక్విటీ షేర్లను అంబుజా జారీ చేయనున్నది. అలాగే పెన్నా ఈక్విటీ షేర్‌హోల్డర్లకు రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతీ ఫుల్లీ పెయిడ్-అప్ ఈక్విటీ షేర్‌కు రూ.321.50 చొప్పున అంబుజా చెల్లించనున్నది.

**గట్టి పోటీ...**

సంఘీ, పెన్నాల విలీనంతో ఆదిత్యా బిర్లా గ్రూప్‌నకు చెందిన అల్ట్రాటెక్ సిమెంట్‌కు మార్కెట్‌లో ఉత్పత్తి, అమ్మకాలు, కార్యకలాపాల దృష్ట్యా గట్టి పోటీని ఇవ్వడానికి వీలవుతుందని కూడా అదానీ గ్రూప్ యోచిస్తున్నది. కాగా, 2022 సెప్టెంబర్‌లో అదానీ గ్రూప్ దాదాపు రూ.51,000 కోట్లతో అంబుజా సిమెంట్స్‌ను కొన్న సంగతి విదితమే. ఇక ఏసీసీ లిమిటెడ్‌లో అంబుజా సిమెంట్స్‌కు 51 శాతం వాటా ఉన్నది. రూ.31,000 కోట్లతో మరో 26 శాతం అదనపు వాటానూ కొనేందుకు సిద్ధమయ్యారు.






## బంగారం ఆభరణాల వాడకం బాగానే పెరుగుతోంది ఇక్రా అంచనా

బంగారం అంటే మహిళలకు ఎంతో మక్కువ. ప్రతి ఒక్కరూ పండుగలు, కుటుంబ శుభకార్యాలకు బంగారం కొనుగోలు చేయాలని తలపోస్తారు. సాధ్యం కాకుంటే ఉన్న బంగారం ఆభరణాలే ధరిస్తారు. కానీ, కొనేండ్లుగా బంగారం ఆభరణాల వినియోగం క్రమంగా వృద్ధి చెందుతోంది. దీనికి తోడు దేశీయంగా బంగారం దిగుమతిపై సుంకాల తగ్గింపు.. అంతర్జాతీయ మార్కెట్లతోపాటు దేశీయంగా బంగారం ధరల్లో ఒడిదొడుకులు.. వినియోగదారుడి సెంటిమెంట్ బలోపేతం.. పెండ్లిండ్లూ పండుగల సీజన్ల నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో బంగారం ఆభరణాల వినియోగం 14-18 శాతం పెరుగుతుందని ప్రముఖ రేటింగ్ సంస్థ 'ఇక్రా' అంచనా వేసింది. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో బంగారం ఆభరణాల వినియోగం 18 శాతం వృద్ధి నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) ద్వితీయ త్రైమాసికంలో బంగారం కడ్డీలు, బంగారం నాణెల కొనుగోళ్లు పెరిగాయి. 2024 జూలైలో బంగారం దిగుమతిపై సుంకం 900 బేసిక్ పాయింట్లు తగ్గించడం, దరిమిలా కొంతకాలం బంగారం ధరల్లో సర్దుబాట్లు నమోదయ్యాయి. సాధారణంగా ప్రతి ఆర్థిక సంవత్సరంలో ద్వితీయ త్రైమాసికంలో బంగారం ఆభరణాల కొనుగోళ్లు బలహీనంగా ఉంటాయి. కానీ, సుంకాల తగ్గింపుతోపాటు నైరుతి రుతుపవనాల్లో వర్షాలు కురవడం, పవిత్ర దినాలు, పెండ్లిండ్ల సీజన్ నేపథ్యంలో బంగారం ఆభరణాలకు గిరాకీ పెరిగింది. సంఘటిత మార్కెట్లో సానుకూల వాతావరణం నెలకొంది. ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి నగరాల్లో స్టోర్ల ఏర్పాటుకు వివిధ జ్యువెల్లరీ సంస్థలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలోనూ పవిత్ర దినాలు ఎక్కువగా ఉండటం వల్ల బ్రాండెడ్ బంగారం ఆభరణాలకు గిరాకీ పెరుగుతున్నదని ఇక్రా తెలిపింది. జూలైలో దిగుమతి సుంకాలు తగ్గింపు, నవంబర్ నెలలో అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత స్వల్పకాలం బంగారం ధరల్లో సర్దుబాటు నెలకొంది. గత ఏడు త్రైమాసికాలుగా బంగారం ధరలు పెరుగుతూ వస్తున్నాయి. గ్లోబల్ ఆర్థిక రంగాల్లో ఒడిదొడుకులు, భౌగోళిక ఉద్రిక్తతలతో బంగారంపై ఇన్వెస్టర్ల పెట్టుబడులు పెరిగిపోతున్నాయి.

### స్టాక్ మార్కెట్లు క్రాష్ వెయ్యి

## పాయింట్లకుపైగా పతనమైన సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్లు క్రాష్ అయ్యాయి. సెన్సెక్స్ వెయ్యి పాయింట్లకుపైగా పతనం కాగా.. నిఫ్టీ 330 పాయింట్లకుపైగా దిగజారింది. రూపాయి పతనం, అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లపై నిర్ణయం ప్రకటించనున్న నేపథ్యంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. ఈ క్రమంలో స్టాక్ అమ్మకాల నేపథ్యంలో ఒక్కసారిగా కుదేలయ్యాయి. మంగళవారం సెన్సెక్స్ క్రితం సెషన్‌తో పోలిస్తే 81,511.81 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఇక మళ్లీ ఏ దశలోనూ కోలుకోలేదు. ఇంట్రాడేలో 81,613.64 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 80,612.20 పడిపోయింది. చివరకు 1,064.12 పాయింట్లు పతనమై.. 80,684.45 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 332.25 పాయింట్ల నష్టపోయి.. 24,336.00 వద్ద స్థిరపడింది. మార్కెట్‌లో దాదాపు 1,497 షేర్లు పురోగమించగా.. 2,360 షేర్లు పతనమయ్యాయి. మరో 85 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్‌టెల్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, హీరో మోటోకార్ప్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ టాప్ లూజర్‌గా నిలిచాయి. కేవలం సిప్లా మాత్రమే లాభపడింది. ఆటో, బ్యాంక్, ఎనర్జీ, మెటల్, ఆయిల్, గ్యాస్ షేర్లు శాతం చొప్పున పతనం కాగా.. అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. బీఎస్‌ఈలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 0.5 శాతం పడిపోయాయి.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com